Pubilshed from Ananthapuramu
PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 Vol.No : 03 | సంచిక : 83 Issue No :83 | శుక్రవారం Friday | నవంబర్ 21, 2025 21 November 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



భారత్ భద్రతకు

## రష్యా భరోసా

- ఫైటర్ జెట్‌కు సంబంధించిన పూర్తి టెక్నాలజీని బదిలీ చేసేందుకు సిద్ధంగా

2 పేజీలో..

న్యూఢిల్లీ : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వచ్చే నెల భారత పర్యటనకు రానున్న నేపథ్యంలో, భారత వాయుసేన భవిష్యత్తును మార్చేసే ఒక కీలక సైనిక ప్రతిపాదనను మాస్కో తెరపైకి తెచ్చింది. ఐదో తరం సుఖోయ్-57 (ఎస్‌యు-57) స్టెల్త్ ఫైటర్ జెట్‌కు సంబంధించిన పూర్తి టెక్నాలజీని బదిలీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. ఇప్పటివరకు ఏ దేశం కూడా ఇంతటి ఉన్నత స్థాయి రక్షణ సాంకేతికతను భారత్‌కు అందించడానికి ముందుకు రాలేదు.

రాదురా ఏ విజయం

# నీకోసం..నాకోసం..

## కష్టపడితే అది మన సొంతమవుతుంది

- విజన్ తో ముందుకెళితే అద్భుతాలుసృష్టించవచ్చు
- కస్తూర్బా పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన భువనేశ్వరి
- విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణం
- 2వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి





ప్రజాభూమి ప్రతినిధి,కుప్పం: క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయం మన సొంతమవుతుందని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలోనే ఉందన్నారు. పిల్లల పెంపకంలో తల్లి పాత్ర కీలకమైందని, చిన్నతనం నుంచే పిల్లలకు విలువలు నేర్పించాలని అన్నారు. 2వ రోజు కుప్పం నియోజక వర్గం పర్యటనలో భాగంగా పరమ సముద్రం గ్రామంలో నారా భువనేశ్వరి పర్యటించారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, గురుకుల పాఠశాలలను సందర్శించారు. %ఖ+దీఎ% నుంచి గురుకుల పాఠశాలకు విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణించారు. అనంతరం సామగుట్టపల్లిలో విలువల బడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు.

విజయానికి షార్ట్ కట్ లేదు : పిల్లల భవిష్యత్ బాగుండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మీపై ఉంది. ఆటపాటతో పాటు కెరీర్ పైనా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. కష్టపడకుండా విజయం రాదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు. ఎన్టీఆర్ , అబ్దుల్ కలామ్, ధీరూభాయ్ అంబానీ, చంద్రబాబు వంటి వారంతా ఎంతో కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. చంద్రబాబు చిన్నతనంలో 6 కిలోమీటర్లు నడిచి స్కూల్ కు వెళ్లేవారు.

2 పేజీలో..

పద్మావతి అమ్మవారి సేవలో

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



ప్రజాభూమిబ్యూరో - తిరుపతి/తిరుచానూరు : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల తిరుపతి తిరుమల పర్యటన సందర్భంగా గురువారం శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనం నిమిత్తం సాయంత్రం 4 గంటల 20 నిమిషాలకు తిరుచానూరు ఆలయం వద్దకు చేరుకున్నారు.

2 పేజీలో..



## 10వ సారి ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్

- హాజరైన ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు
- నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం
- సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాలకు ఉప ముఖ్యమంత్రి పదవులు

వివరాలు 2లో..

లేపాక్షిని అంతర్జాతీయ

## పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం



- లేపాక్షికి యునెస్కో శాశ్వత గుర్తింపునకు చర్యలు తీసుకుంటాం
- త్వరలో లేపాక్షి ఉత్సవాలు జరుపుతాం
- పుట్టపర్తి, లేపాక్షి, కదిరిలోని ప్రఖ్యాత ఆలయాలను టెంపుల్ సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తాం
- 16 నెలల కాలంలో పర్యాటక రంగంలో రూ.30 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాం
- మంత్రి కందుల దుర్గేశ్

ప్రజాభూమి ప్రతినిధి,లేపాక్షి : లేపాక్షిని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, యునెస్కో గుర్తింపును శాశ్వతం చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గురువారం శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలోని చారిత్రక లేపాక్షి క్షేత్రాన్ని మంత్రి కందుల దుర్గేష్ సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికంగా కొలువై ఉన్న శ్రీ వీరభద్ర స్వామి ఆలయాన్ని దర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మీడియాతో మాట్లాడారు.

- మిగతా 2లో..



సూళ్లూరుపేటలో నర్రికాలవపై

## బరితెగింపు..

- అధికారుల నిర్లక్ష్యంతో నర్రికాలవ విధ్వంసం
- అక్రమార్కుల దౌర్జన్యం - కాలువలో మురికి నీటి కలుపు
- 17 వేల ఎకరాల ఆయకట్టుకు ప్రమాదం
- గుడి ముందే మురికి కాలువ - భక్తుల ఆవేదన కొనసాగింపు..


ప్రజాభూమి ప్రతినిధి - సూళ్లూరుపేట టౌన్ :

వివరాలు లోపల పేజీలో

## నాదెండ్లకు నమస్కారములు

- ధాన్యం కొనుగోలు సమస్యతో రైతు ఇక్కట్లు
- సమాచారం అందిన వెంటనే మంత్రి ఎంట్రీ..
- కదిలిన యంత్రాంగం... ఒక్క రోజులో సమస్య పరిష్కారం
- ఆశ్చర్యం, ఆనందంలో రైతాంగం
- కృష్ణాజిల్లా భట్లపెనుమర్రు గ్రామం/ మొవ్వ

2 లో..



ప్రజాభూమి ప్రతినిధి, కృష్ణా : రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైతు సమస్యల పరిష్కారంపై తనదైన ముద్ర వేశారు. మంత్రి తీసుకున్న చొరవకు యావత్ గ్రామం మొత్తం ఆశ్చర్యంలో తలమునకలైందంటే అతిశయోక్తి కాదు. కృష్ణాజిల్లా, మొవ్వమండలం, భట్లపెనుమర్రు గ్రామంలో ఒక చిన్న రైతు తాను పండించిన ధాన్యం అమ్ముకునే ప్రక్రియలో అధికారుల సహాయస హకారాలు లభించక తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారు. కోతకోసిన ధాన్యాన్ని ఎలా అమ్ముకోవాలి? అనే ఆలోచనలతో అటూ, ఇటూ తిరిగారు.

పట్టు కోల్పోతున్న పూర్వపు పిపుల్స్ వార్

# "ప్రజా యుద్ధం"





- అరణ్యం నుండి జనారణ్యంలోనికి
- నిశ్శబ్దం లోంచి మహా ప్రచండం లోనికి
- మన్య ప్రాంతం నుంచి మైదానం లోకి
- తుడుచుకుపోతున్న మావోయిస్టు పార్టీ పూర్వాపరవాలు

2 లో

ఉభయ గోదావరి జిల్లాల ప్రజా భూమి ప్రత్యేక ప్రతినిధి పట్నాయక్

పూర్వపు విజయనగరం జిల్లా పార్వతీపురం అటవీ ప్రాంతంలోని గుమ్మళ్ళ లక్ష్మీపురం అనే గ్రామం చివారు లోయ లో ఆదిభట్ల కైలాసం అనే ఉపాధ్యాయుడు తో పాటు మరో నలుగురితో ప్రారంభమైన నక్సల్బరీ ఉద్యమం అంచలంచలాగా ఎదిగి ఆ ప్రాంతంలో ఉన్నా భూస్వాముల లో సింహ స్వప్నంగా మారింది. దీనితో ఆనాడు ఆ ప్రాంతానికి చెందిన కొంతమంది భూ స్వాములు ఇచ్చిన పిర్యాదు మేరకు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నా జలగం వెంగళ రావు వారి ఉద్యమం పై ఉక్కు పాదం మోపి సంపూర్ణం గా అణచవేసేందుకు కృషిచేసింది. అప్పట్లో వందలాదిమంది నక్సల్భరి లో చేరిన నమ్మకస్తులు జలగం వెంగళ రావు ముఖ్యమంత్రి గా ఉన్నా సమయంలో పిట్టలను కాల్చినట్టుగా కాల్చి ఉద్యమాన్ని అణచి వేశారు. కానీ ఆ ఉద్యమంలో ఒకటి రెండు మూడు అనే సంఖ్య తో కొంతమంది ఉద్యమకారులు మిగిలి తిరిగి ఆ ఉద్యమాన్ని అరణ్యము నుండి జనారణ్యం లోకివెళ్లి ఆ ఉద్యమాన్ని తీవ్రతరం చేశారు.

టీటీడీ కల్తీ నెయ్యి కేసులో

## కీలక పరిణామం..

వైవీ సుబ్బారెడ్డిని విచారించిన సిట్



అమరావతి : టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో వైఎస్సార్ సిపి పార్టీ నేత వైవి సుబ్బారెడ్డిని సిట్ బృందం గురువారం విచారించింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 10లోని ఆయన నివాసానికి సిట్ అధికారుల బృందం చేరుకుని టీటీడీ కల్తీ నెయ్యి కేసులో ఆయన ఇంట్లోనే విచారిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో వైవీ సుబ్బారెడ్డి పీఎ చిన్న అప్పన్నతో పాటు టీటీడీ మాజీ ఈవోతో పాటు పలువురు అధికారులను సిట్ విచారించింది. వారు చెప్పిన సమాచారం మేరకు సిట్ వైవీ సుబ్బారెడ్డిని విచారిస్తోంది. సిట్ అధికారులు పలువురి స్టేట్మెంట్స్ తో పాటు పలు డాక్యుమెంట్స్ తీసుకొచ్చారు. వాటిని ముందుంచి వైవీ సుబ్బారెడ్డిని విచారించారు.

## సంపాదకీయం

### రాజకీయమంటే హంగామా చేయడమా !



రాజకీయాలు పూర్తిగా కలుషితమయ్యాయి. నేరచరిత్ర ఉన్నవారు కూడా హంగామా చేస్తున్నారు. కోర్టులో కేసుకు హాజరు కావడం కోసం హంగామా చేయడం దారుణం కాక మరోటి కాదు. దానికోసం పోలీసులు హైరానా పడడం, భారీగా బందోబస్తు ఏర్పాటు చేయడం పరిపాటిగా మారింది. వీరికోసం ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీస్ సిబ్బంది సమయాన్ని, శక్తిని వృధా చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో సిబిఐ కోర్టుకు హాజరయ్యేందుకు వచ్చిన జగన్ యధావిధిగా తన మార్క్ హంగామాతో వచ్చారు. పదినిముషాల పాటు కోర్టులో హాజరు కావడానికి మందీబార్బలంతో రావడం, ఇతరులకు అసౌకర్యం కలిగించడం, ఆయన గారి కోసం పోలీసులు నానా హడావిడి చేయడం, రక్షణ కోసం అంటూ జనాన్ని రోడ్డుమీది నుంచి తరిమెయ్యడం లాంటివి చూశాం. గరువారం హైదరాబాద్‌లో జగన్ చేసిన హంగామా చూశాక ఇలాంటి నేతలను ఎన్నకుందుకు ప్రజలు సిగ్గుపడాలి. మన ఓట్లతో వీరు ఊరేగడమేంటని ఆలోచన చేయాలి. జగన్ ఎన్నికయ్యాక ఇప్పటి వరకు అసెంబ్లీకి రావడం లేదు. అలాగే ప్రతిపక్షనేత హోదా ఇస్తేనే వస్తానని మొండి కేశారు. ఇక విశాఖ వచ్చినా, గుంటూరుకు వెళ్లినా ఇదే రకంగా హంగామా చేశారు. ఆయన ర్యాలీగా వచ్చే తోవలో ప్రాణాలు పోగ్గొట్టుకుంటే మాకేంది అన్న రీతిలో జగన్ అహంకారంగా సాగుతున్నారు. ఇకపోతే గతంలో కెటిఆర్ కూడా ఒకటి రెండు సందర్భాల్లో ఇలాగే చేశారు. ఇ- కార్ రేసులో విచారణకు వచ్చినప్పుడు, మరో సందర్భంలో ఇలా చేశారు. భారీ కాన్వాయ్‌లతో రావడం, హంగామా చేయడం అవసరమా అన్నది ఆలోచన చేయాలి. కోర్టులు ఆంక్షలు విధిస్తే తప్ప వీరు ర్యాలీలు ఆపేలా లేరు. కనీసం కోర్టుకు విచారణకోసం వచ్చే సందర్భంలో అయినా కోర్టులే ఆంక్షలు విధిస్తే మంచిదని ప్రజలు కోరుకుంటున్నారు. అధికారంలో ఉండగా అడ్డదిడ్డంగా సంపాదించడం, ప్రజలను పురుగుల్లా చూడడం, ఓట్ల కోసం దండాలు పెట్టడం, పీఠమెక్కగానే హంగామాలు చేయడం భారత రాజకీయాల్లో పరిపాటిగా మారింది. ప్రజలే దీనిగురించి ఆలోచించాలి. ఇలాంటి వారిని రాజకీయాలకు దూరం పెట్టాలి. అధికారంలో ఉంటే తమంత గొప్పవారు లేరని భావించడం, అధికారం పోయాక, అధికారంలో ఉన్నవారిని విమర్శించడం ఇప్పుడు కొత్త తరం రాజకీయాలు చూస్తున్నాం. ప్రత్యర్థులను వేధించడమే అధికారం పరమావధి అన్నట్టుగా తెలుగునాట రాజకీయాలను మార్చిన ఘనత కేసీఆర్, జగన్‌రెడ్డిలకు దక్కింది. ఓటుకునోటు కేసులో పట్టుకుని జైలులో వేసిన రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి కావడాన్ని కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ కారణంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్,హరీష్ రావులు ఒంటికాలి మీద లేస్తున్నారు. అసభ్యంగా వాడు, వీడు అని సంబోధిస్తున్నారు. జగన్ కూడా అప్పడే ఎపిలో అంతా అయిపోయిం దన్న భావనలో మాటాడుతున్నారు. కూటమి ప్రభుత్వం దారుణంగా ఉందని రంకెలు వేస్తున్నారు. ఇలాంటి జగన్, కసీఆర్‌లనే ప్రజలు మట్టికరిపించారని మరచి మాట్లాడుతున్నారు. ఇకపోతే ఏం జరుగుతుందో తెలుసుకోకుండా అటు జగన్, ఇటు కెటిఆర్ అర్జంటుగా గద్దెమీద ఊర్చోవాలన్న తొందరలో ఏదిపడితే అది మాట్లాడేస్తున్నారు. సోషల్ మీడియాలో ఎవరు పడితే వాళ్లు, ఏదిపడితే అది వాగుతున్నారు. తమచేతిలో సోషల్ మీడియా ఉందన్న గర్వంతో ఇష్టానుసారం పోస్టులు పెడుతున్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత వీరిద్దరూ సోషల్ మీడియాపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. బలమైన సోషల్ మీడియా సైన్యాన్ని ఏర్పాటు చేసుకుంటే ఎన్నికల్లో గెలిచిపోవచ్చునని, అలా లేనందునే గత ఎన్నికల్లో ఓడిపోయా మని కేటీఆర్ గతంలో ఓ సందర్భంలో అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌కు బలమైన సోషల్ మీడియా సైన్యం ఉండి కూడా గత ఎన్నికల్లో ఓటమిని తప్పించుకోలేదు. తాను చేసిందంతా ప్రజల మంచికోసమే అన్న భ్రమలో బటన్ నొక్కుతూ పోయారు. ఇప్పడేమో ర్యాలీలు, హంగామాలతో మళ్లీ తన ప్రతాపం చాటుతున్నారు. ప్రజల్ని తక్కువ అంచనా వేయడం వల్లే తాము ఓడిపోయామని ఈ రెండు పార్టీల వాళ్లు ఇంకా గుర్తించడం లేదు. తాము అధికారంలో ఉంటే అంతా సవ్యంగా ఉందని, ఇతరులు అధికారంలో ఉంటే సర్వనాశనం అయిపోతోందని ఎపిలో జగన్, తెలంగాణలో కెటిఆర్ భావిస్తున్నారు. కెసిఆర్ ఉన్నప్పడే తెలంగాణ బాగుండేదని, ఇప్పడు ప్రమాదంలో పడిందని కెటిఆర్ నిరంతరంగా ప్రచారం చేయించు కుంటున్నారు. జగన్ అనుయాయులు కూడా ఇదే తరహాలో మీడియా సమావేశాలు పెట్టివాపోతున్నారు. మధ్యలో తెలంగాణ సెంటిమెంట్‌తో బిఆర్ఎస్ నేతలు మళ్లీ తమ రాజకీయ పాచికలు వేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తర్వాత కూడా కొంత కాలంపాటు ఇదే సెంటిమెంట్‌ను రగిలించి బీఆర్ఎస్ రాజకీయంగా లాభపడింది. అధికారం పోవడంతో ఈ ఇద్దరు నేతలు సొంత మీడియాలో అసత్య కథనాలు, అబద్దాలను ప్రచారం చేసుకుంటున్నారు. అయితే క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎవరేమిటో తెలుసు. అందుకే జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ బోల్తాపడింది. బిజెపి కూడా అతిగా ఊహించుకుని బొక్కబోర్లా పడింది. ఇవన్నీ ఒక ఎత్తయితే హంగామా రాజకీయాలను రాజకీయ పార్టీల నేతలు మానుకోవాలి. ప్రజలను పరామర్శించ డానికి హంగామా అవసరం లేదు. కోర్టుకు హాజరయినప్పడు కూడా మందీమార్బలంతో ర్యాలీలు అవసరం లేదు. ఈ విషయాలు అన్ని పార్టీలకు అవసరం. అధికారంలో ఉన్నా, లేకపోయిన పార్టీలు ఈ సూత్రాన్ని పాటించాలి. తమ బలప్రదర్శన కోసం ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దు. తమను ఆదరించి అక్కున చేర్చుకున్న వాళ్లే ఎన్నికల్లో ఎందుకు తిరస్కరించారో ఓడిన ప్రతి నాయకుడు తెలుసుకోవాలి. గుణపాఠం నేర్చుకోవాలి. ఓడిపోతే ఎదుటి పార్టీ వారిపై నెపం నెట్టి తప్పించుకోవడం రాజకీయ లక్షణం కాదని గుర్తించాలి. తెలంగాణలో తమకు తిరుగులేదని భావించిన బీఆర్ఎస్‌కు ఈ దుస్థితి ఎందుకు ఏర్పడిందో, ఎపిలో బటన్లు నొక్కినా ఎందుకు ప్రజలు తిరస్కరించారో గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకొంటేనే ఈ రెండు పార్టీలకు మనుగడ ఉంటుంది.అహంకార పూరిత పోకడలను సమాజం హర్షించదని ప్రతి రాజకీయ నేతా గుర్తించాలి.

# రాదురా ఏ విజయం నీకోసం..నాకోసం...

**మొదటి పేజీ తరువాయి**

నాకు తల్లిదండ్రులే స్పూర్తి. మా నాన్న ఎంతో కష్టపడి పైకి వచ్చారు. చిన్న వయసులో ఇంటింటికీ వెళ్లి పాలు అమ్మేవారు. ఆ తర్వాత స్కూల్ కి వెళ్లి చదువుకునే వారు. ఎంతోమంది తల్లిదండ్రులు స్థోమత లేకపోయినా వారి శక్తికి మించి పిల్లలను చదివిస్తున్నారు. వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని విద్యార్థులకు నారా భువనేశ్వరి సూచించారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి పెట్టాలని, క్రీడల్లో రాణించే విద్యార్థులకు సహాయం చేయటానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. కస్తూర్బా విద్యాలయానికి 20 కంప్యూటర్లు, నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందేలా ఏర్పాట్లు చేస్తామని నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు.

**పిల్లలను విలువలతో పెంచాలి :**

విలువల బడి వ్యవస్థాపకులు లెనిల్ గారిని నేను మనస్పూర్తిగా అభినందిస్తున్నాను. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక భాద్యత నేర్పించి బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ బడులను ఏర్పాటు చేయడం గొప్ప విషయం. నా చిన్నతనంలో స్కూల్లో మోరల్ సైన్స్ ఒక సబ్జెక్ట్ గా ఉండేది. ఇప్పుడు మళ్లీ పాఠశాలల్లో ఆ సబ్జెక్ట్ తీసుకొచ్చిన మంత్రి నారా లోకేష్ కు నా అభినందనలు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు క్లోజ్ అనే బోర్డులు పెట్టడం చాలా సంతోషదాయకం. నేటి సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయి. టెక్నాలజీని చెడు కోసం ఉపయోగిస్తున్నారు. పిల్లల పెంపకంలో తల్లుల పాత్ర కీలకమైంది. చిన్నతనంలోనే విలువలు, సంస్కారం నేర్పాలి. పిల్లల ఆసక్తి గమనించి అందులో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. నారా లోకేష్ ప్రజాసేవలో బిజీగా ఉండటంలో మా మనుమడు దేవాన్ష్ చదువు, క్రీడల విషయాలు బ్రాహ్మణినే స్వయంగా చూసుకుంటుంది. అప్పట్లో చంద్రబాబు గారు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో లోకేష్ పెంపకం బాధ్యత తానే తీసుకున్నానని నారా భువనేశ్వరి తెలిపారు.



# భారత్ భద్రతకు రష్యా భరోసా

**మొదటి పేజీ తరువాయి**

రష్యా ప్రభుత్వ రంగ రక్షణ సంస్థ రోస్‌టెక్ సీఈఓ సెర్గీ చెమెజోవ్ ఈ విషయాన్ని వెల్లడించారు. దుబాయ్ ఎయిర్ షో 2025 సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తొలుత రష్యాలో తయారైన సుఖోయ్-57 ఫైటర్లను భారత్‌కు సరఫరా చేసి, ఆ తర్వాత దశలవారీగా వాటి ఉత్పత్తిని పూర్తిగా భారత్‌కు తరలిస్తామని తెలిపారు. అంతేకాకుండా, సింగిల్ ఇంజిన్ స్టెల్త్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ అయిన సుఖోయ్-75 చెక్‌మేట్‌ను కూడా భారత్‌కు ఆఫర్ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.ఇంజిన్లు, సెన్సార్లు, ఏఈఎస్ఏ రాడార్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) టెక్నాలజీ, స్టెల్త్ మెటీరియల్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేస్తామని రష్యా స్పష్టం చేసింది. భారత్‌పై ఆంక్షలు ఉన్నప్పుడు కూడా ఆయుధాలు సరఫరా చేసి అండగా నిలిచామని, ఇరు దేశాల మధ్య దశాబ్దాలుగా బలమైన భాగస్వామ్యం ఉందని చెమెజోవ్ గుర్తుచేశారు. పాశ్చాత్య దేశాలు నిరాకరిస్తున్న కీలక టెక్నాలజీని రష్యా ఆఫర్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.డిసెంబర్‌లో జరగనున్న 23వ భారత్-రష్యా వార్షిక సదస్సు కోసం పుతిన్ భారత్‌కు రానున్నారు. ఈ పర్యటనలో రక్షణ రంగానికి సంబంధించి కీలక ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ పర్యటనకు సంబంధించిన సన్నాహక చర్చలు ప్రారంభమయ్యాయి.

# లేపాక్షిని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

**మొదటి పేజీ తరువాయి**

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అద్భుత కళా, శిల్ప సంపదతో అలరారుతోన్న లేపాక్షి క్షేత్రం యునెస్కో తాత్కాలిక వారసత్వ కట్టడాల జాబితాలో చోటు దక్కించుకుందన్నారు. ఇక్కడ దాదాపు 450 - 500 ఏళ్ల క్రింద నిర్మించిన శ్రీ వీరభద్ర స్వామి ఆలయం అద్భుత శిల్ప కళా నైపుణ్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఆలయం అణువణువులోనూ అద్భుత గాథ ఇమిడి ఉందన్నారు.పురాణ, ఇతిహాసాలను తెలియజెప్పే విధంగా నాటి శిల్పకళా నైపుణ్యంతో చెక్కిన శిల్ప సౌందర్యం అందరికీ అద్భుత అనుభూతిని కల్పిస్తుందన్నారు. ఇలాంటి ప్రాంతాలను కేవలం సందర్శించడమే కాదు అనుభూతిని ఆస్వాదించే స్థాయిలో పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఎన్నో అద్భుత కట్టడాలు ఉన్నాయన్నారు. వాటన్నింటిని అద్భుతంగా తీర్చిదిద్దుతామన్నారు. లేపాక్షి శ్రీ వీరభద్ర స్వామి ఆలయం, కదిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, పుట్టపర్తి సత్యసాయిబాబ నిలయంతో పాటు స్థానికంగా ఉండే ప్రకృతి సౌందర్య ప్రదేశాలనన్నింటిని కలిపి టెంపుల్ సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తామన్నారు. ఒకరోజు దర్శనానికి వచ్చే పర్యాటకుడు రెండు మూడు రోజులు ఉండేలా చేయాలన్నదే పర్యాటక శాఖ లక్ష్యమన్నారు. ఈ క్రమంలో పర్యాటకులకు వసతి కల్పనకు హోటల్స్, రిసార్ట్స్ ను పీపీపీ విధానంలో అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. పలు పర్యాటక ప్రాంతాల్లో ఎకో, టెంపుల్, హెలీ, అగ్రి,అడ్వెంచర్ తదితర విభిన్న టూరిజం ప్రక్రియలను అభివృద్ధి చేసి టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇన్వెస్టర్లకు ప్రోత్సాహకాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన సీఐఐ సమ్మిట్ లో రూ.17 వేల కోట్ల పర్యాటక పెట్టుబడులు సాధించామని, గడిచిన 15 నెలల కాలంలో రూ. 12 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని మొత్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పర్యాటక రంగంలోనే దాదాపు రూ.30 వేల కోట్ల పర్యాటక పెట్టుబడులు ఆకర్షించామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ప్రపంచంలోనే ఏపీని పర్యాటకుల ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామన్నారు.

భారతీయ శిల్పకళా వైభవానికి, విజయనగర సామ్రాజ్య నిర్మాణ నైపుణ్యానికి లేపాక్షి క్షేత్రం నిలువెత్తు నిదర్శనమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మీడియాతో ముఖాముఖిలో తెలిపారు. ప్రధానంగా ఆలయ ప్రాంగణంలోని అద్భుతమైన ఏకశిలా నంది విగ్రహం, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గాలిలో వేలాడే స్తంభం,ఆలయ పైకప్పుపై వేసిన అపురూపమైన కుడ్య చిత్రాలు మన పూర్వీకుల గొప్ప సాంకేతిక పరిజ్ఞానాన్ని, కళాత్మక వారసత్వాన్ని కళ్ళకు కట్టినట్టు చూపించాయని పేర్కొన్నారు. ఈ విలువైన చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించి పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వం పర్యాటక రంగానికి ఏటా రూ.7 కోట్ల రెవెన్యూ ఇచ్చే హరిత రిసార్ట్స్ స్థానంలో రుషికొండ లాంటి రాజప్రాసాదాన్ని కట్టి పర్యాటక శాఖ రాబడిని దెబ్బతీశారన్నారు. పైపెచ్చు తాము అదనంగా ఏటా కోటి రూపాయలు విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈ క్రమంలో పీపీపీ విధానంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసి ఆదాయాభివృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు. అదే క్రమంలో యువతకు ఉపాధి కల్పనకు చొరవ తీసుకుంటున్నామన్నారు. గడిచిన ఐదేళ్లలోని ప్రభుత్వం లేపాక్షి ఉత్సవాలను జరపలేదని తాము త్వరలోనే లేపాక్షి ఉత్సవాలను జరుపుతామన్నారు. ఇప్పటికే తాము పర్యాటకులను ఆకర్షించేలా ఫ్లెమింగో ఫెస్టివల్,అరకు బెలూన్ ఫెస్టివల్, బీచ్ ఉత్సవాలు, విజయవాడలో దసరా ఉత్సవాలు నిర్వహించామన్నారు. ప్రస్తుతం పుట్టపర్తిలో శ్రీ భగవాన్ సత్యసాయి బాబ శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పర్యాటక రంగానికి ఉజ్వలమైన భవిష్యత్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

# నాదెండ్లకు నమస్కారములు

ఈ క్రమంలో తన కష్టాన్ని ఒక వ్యక్తికి చెప్పుకున్నారు. సదరు వ్యక్తి రైతు కష్టాన్ని మంత్రి టీమ్ సభ్యులకు చేరవేశారు. ఈ విషయం గురువారం ఉదయం మంత్రి దృష్టికి వాట్సాప్ ద్వారా వెళ్లింది. వెంటనే ఉదయం 10:15నిమిషాలకు సదరు రైతుకు నేరుగా మంత్రి నుండి ఫోన్...దెబ్బకు రైతు ఖంగుతిన్నాడు. నాకు మంత్రి ఫోన్ చేయడం ఏంటి? అని ఆశ్చర్యానికి గురయ్యాడు. ఇంతకీ అసలు ఏం జరిగింది అంటే... జాతీయపతాక రూపశిల్పి శ్రీ పింగళి వెంకయ్యగారు జన్మించిన గ్రామం భట్లపెనుమర్రు గ్రామం. ఈ గ్రామానికి చెందిన చలసాని చంటిబాబు అనే చిన్న రైతు 14ఎకరాల్లో వరి పండించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటను మెషీన్లతో కోయించడం ప్రారంభించారు. బుధవారం సుమారు 7 ఎకరాల పంట కోయించి, ధాన్యాన్ని ఇంటికి తరలించుకున్నారు. ధాన్యాన్ని రైతు సేవా కేంద్రానికి చేరవేస్తానని, దానిని కొనుగోలు చేయాలని అడగ్గా...గ్రామ వ్యవసాయ సహాయక ఉద్యోగి ప్రస్తుతానికి గోనె సంచులు లేవని జవాబిచ్చారు. లారీలు కూడా రావడం లేదని సమయం పడుతుందని సూచించారు. రైతుకు ఏం చేయాలో దిక్కుతోచలేదు. గ్రామానికి చెందిన ఒక వ్యక్తితో తన సమస్యను పంచుకుని బాధపడ్డారు. ఈ విషయం ఏదో ఒక విధంగా మంత్రి టీమ్ దృష్టికి చేరింది. మంత్రికి ఈ రైతు సమస్య గురువారం ఉదయం వాట్సాప్ ద్వారా చేరింది. రైతు వివరాలన్నీ మంత్రి పరిశీలించి...సదరు రైతు చలసాని చంటిబాబుకి మంత్రి స్వయంగా ఫోన్ చేశారు. మీ సమస్య ఏంటి అండి? అని అడిగారు. రైతు తన గోడు మొత్తం వెళ్లబుచ్చారు. మీరు అధైర్యపడొద్దు..మీకు నేను ఉన్నానని మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రి మాట్లాడిన అరగంటలో జిల్లా యంత్రాంగం మొత్తం సదరు రైతు చలసాని చంటిబాబుకి వరుసగా ఫోన్లు చేసి సార్ మీ దగ్గరకు వస్తున్నాం...మీ ధాన్యం మొత్తం మేము కొంటాం అని చెప్పడం ప్రారంభించారు. మండల తహసీల్దార్ ఆగమేఘాల మీద గ్రామానికి చేరుకుని రైతు పంట, కావాల్సిన గోనె సంచుల వివరాలు మొత్తం తెలుసుకుని ధాన్యాన్ని సేకరించేందుకు అవసరమైన చర్యలన్నీ చేపట్టారు. మంత్రికి తన కష్టాన్ని చెప్పుకున్నానని....అధికారులే తన దగ్గరకు వచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని సాటి రైతులకు సదరు రైతు చంటిబాబు చెప్పడం....అధికారులు తన వద్దకు వచ్చి ఇస్తున్న మర్యాదను చూసి గ్రామంలోని రైతాంగం మొత్తం ఆశ్చర్యంలో తలమునకలయ్యారు. ఇదంట్రా బాబు.....గతంలో ఎన్నడూ లేని విధంగా అధికారులు ఇలా వణికిపోతున్నారంటూ ఒకరికొకరు చర్చించుకోవడం మొదలైంది. ఒక సామాన్య రైతు తన కష్టాన్ని మంత్రికి చెబితే...సమస్య ఇలా గంటల వ్యవధిలో పరిష్కారం అయిపోతుందనే విషయం తెలుసుకున్న గ్రామస్తులు మంత్రి చొరవను అభినందిస్తున్నారు. తమకు ఏ కష్టం వచ్చినా మంత్రి ఉన్నారనే ధైర్యంతో పంటలను ధైర్యంగా కోపిస్తున్నారు. తన కష్టం ఇట్టే పరిష్కారం అవ్వడంతో రైతు చలసాని చంటిబాబు ఆశ్చర్యంలో, ఆనందంలో తలమునకలవుతున్నారు.

**మంత్రిగారికి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేను....**

**- చలసాని.చంటిబాబు, రైతు**

"మంత్రి నాదెండ్ల మనోహర్ గారు నాకు ఫోన్ చేస్తారని కలలో కూడా ఊహించలేదు. నేను మంత్రిగారిని మాట్లాడుతున్నాను అనగానే నా ఆనందానికి అవధులు లేవు. నా కష్టం మొత్తం మంత్రిగారికి చెప్పిన తర్వాత...మంత్రిగారు ఇచ్చిన ధైర్యాన్ని మాటల్లో చెప్పలేను. ఏ కష్టం ఉన్నా నాకు నేరుగా ఫోన్ చేసి చెప్పండి...మీకు నేనున్నానంటూ ఒక మంత్రి నాలాంటి చిన్న రైతుకు భరోసా ఇవ్వడం గతంలో మా గ్రామంలో జరగలేదు. జిల్లా అధికారులు, మండల అధికారులు, గ్రామ అధికారులు మొత్తం నా దగ్గరకు వచ్చి నా ధాన్యం మొత్తం కొంటామని నాకు అండగా నిలిచారు. నిన్నటి వరకు నా ధాన్యం ఎలా అమ్ముకోవాలి అనే బాధతో, దిగులుతో ఉన్నాను. 24గంటలు తిరిగేలోపు నా ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందంటే నమ్మలేకపోతున్నాను. నా సమస్యపై స్పందించిన మంత్రి నాదెండ్ల మనోహర్ గారికి ఏమిచ్చినా రుణం తీరదు. మా కుటుంబం తరపున, మా గ్రామం తరపున మంత్రిగారికి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు"

**చలసాని.చంటిబాబు,**
భట్లపెనుమర్రు గ్రామం రైతు
పామర్రు నియోజకవర్గం కృష్ణ జిల్లా

## 10వ సారి ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్

**పాట్నా :** జనతాదల్ అధినేత నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు. పాట్నాలోని గాంధీ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా పలువురు జాతీయ నేతలు హాజరయ్యారు. నితీశ్ కుమార్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టారు.ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గాను, నితీశ్ కుమార్ నేతృత్వంలోని కూటమి ఏకంగా 202 సీట్లను కైవసం చేసుకుంది. ఇందులో బీజేపీ 89 స్థానాల్లో గెలుపొందగా, జేడీయూ 85 స్థానాల్లో విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఏర్పాటైన కొత్త మంత్రివర్గంలో బీజేపీ నుంచి 14 మందికి, జేడీయూ నుంచి 9 మందికి చోటు దక్కింది.నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు. 2000 సంవత్సరంలో తొలిసారి సీఎంగా ఏడు రోజులు మాత్రమే పనిచేసిన ఆయన, ఇప్పుడు పదోసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా నితీశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. "రాజకీయాల్లో ఎంతో అనుభవం, రాష్ట్రానికి మంచి పాలన అందించిన అద్భుతమైన రికార్డు నితీశ్‌కు ఉంది" అని ఆయన కొనియాడారు.

## పద్మావతి అమ్మవారి సేవలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ఈ సందర్భంగా రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అనిల్ కుమార్ సింగల్, అనంతపురం రేంజ్ డిఐజి షిమోషీ, జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్, సి వి ఎస్ ఓ కె.వి.మురళీకృష్ణ, జిల్లా ఎస్పి ఎల్.సుబ్బరాయుడు, టి టి డి బోర్డు మెంబర్ భాను ప్రకాష్, టిటిడి జెఈఓ వి.వీరబ్రహ్మం, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, అడిషనల్ ఎస్ పి రవి మనోహరాచారి, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ తదితరులు భారత రాష్ట్రపతి గారికి స్వాగతం పలికి పలికారు. ఆలయం వద్ద భారత రాష్ట్రపతికి కి ఆలయం వద్ద వేద పండితులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు ఆలయ మర్యాదలతో రాష్ట్రపతికి వేద ఆశీర్వచనాలు పలికి, తీర్థ ప్రసాదాలు అందించారు. దర్శనానంతరం రాష్ట్రపతి సా.5.25 గం.లకు తిరుమల బయల్దేరి వెళ్లారు.

# పట్టు కోల్పోతున్న పూర్వపు పిపుల్స్ వార్ (ప్రజా యుద్ధం)

అప్పట్లో ఆదిభట్ల కైలాస అనే ఉపాధ్యాయుడు ప్రారంభించిన ప్రజల యుద్ధం అంచలంచెలగా ఎదిగి ఆంధ్రప్రదేశ్ తో పాటు ఒరిస్సా బెంగాల్ బీహార్ మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ ఆఖరికి పంజాబ్ పరిసర ప్రాంతాలకు కూడా ఎగబ్రాకింది. అప్పట్లోనే కొండపల్లి సీతారామయ్య ఆ పార్టీ కి నాయకుడైన తర్వాత చారు మాజుందర్ తో చేతులు కలిపి సి ప్ ఐ (ఎం ఎల్) పీపుల్స్ వార్ గ్రూప్ గా నామకరణం చేసి నక్సలిజానికి మరింత ఆద్యం పోసి పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేశాడు. ఆ ఉద్యమం లో నాగభూషణం పట్నాయక్ ఒడిశా ప్రాంతం తో పాటుగా ఆంధ్రప్రదేశ్ లో కూడా ప్రజా పోరాటాన్ని చురుకైనా పాత్ర ని పోసిస్తూ బూర్జువా వ్యవస్థ పై తుపాకీ గురిపెట్టి పీడిత ప్రజలలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించారు. ఏ రాష్ట్రంలోన పీపుల్స్ వార్ పునాదులు ఏర్పడేందుకు కారణాలు బూతులైన జామిందారి వ్యవస్థ భూస్వాములు కలసి దౌర్జన్యం గా పేద ప్రజలు కార్మికులు కర్షకులు ఎన్నో కష్టాలు నష్టాల పాలు చేయడం వారి ఆడ బిడ్డలను మానాలు ప్రాణాలు తీస్తుండటం చూడలేక జామిందారీ భూస్వాముల బాధితులు ప్రతి రాష్ట్రంలోని మన్య ప్రాంతంలో ఉద్యమం చేసే వారికీ ఆకర్షితులై వారికి సహకరించడంలో ప్రధాన పాత్ర పోషించారు. వారిలోనే కొంతమంది బాధితులు వారి బాధలను తట్టుకోలేక ఉద్యమ బాట పట్టారు. ఈ కోవలోనే నక్షలైట్ల వ్యవస్థ పుట్టుకొచ్చి పేదల పట్ల జరుగుతున్న దౌర్జన్యాలను అరికట్టాలని వారి తరఫున ప్రజా ఉద్యమాలు నిర్వహించిన పాత్రలో అనేకమంది విద్యావేత్తలు వైద్య రంగానికి చెందిన విద్యార్థులు,ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రధాన పాత్ర పోషించి పాత్రధారులు సూత్రధారులై ఆయా రాష్ట్రాలలోని భూస్వాములు పాలిట సింహ స్వప్నంగా మారారు. ఈ నేపథ్యంలోనే ఆనాడు ప్రారంభించిన ఆదిభట్ల కైలాస్ అనే ఉపాధ్యాయుడు ప్రారంభించిన ప్రజల ఉద్యమం ఆయన మరణానంతరం కొండపల్లి సీతారామయ్య సారథ్యంలోని పీపుల్స్ వార్ గ్రూప్ నక్సలైజానికి నాంది పలికి అరణ్యము లో నివసిస్తున్న గిరిజన, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచారు. ఆయనకి వృద్ధాప్యం మీదపడి రోగాల బారిన పడి రహస్యం గా మైదాన ప్రాంతం అయిన కృష్ణాజిల్లా లోని తన కుమార్తె ఇంటిలో సేద తీర్చుకొనే సమయం కొండపల్లిని పోలీసులు అరెస్టు కొంత కాలం తర్వాత ఆయన మరణించడం జరిగింది. అనంతరం పీపుల్స్ వార్ గ్రూప్ కి సారథ్యం వహించిన రామకృష్ణ పీపుల్స్ వార్ పేరును మార్చి మావోయిస్టు పార్టీ గా నామకరణం చేశారు. అంతేకాక పేరుని మార్చిన రామకృష్ణ ఈ ఉద్యమాన్ని తన దైన శైలిలో రాజ్యాంగం తయారుచేసి మావోయిస్టు పార్టీ ని నడిపించడం ప్రారంభించారు. ఇక్కడే ఆ ఉద్యమం పప్పులో కాలేసినట్లు అయింది. పీపుల్స్ వార్ గ్రూప్ నక్సలైజనకి ఆ పేరు మార్చిన నప్పటి నుండి దరిద్రం దాపరించినట్లు గానే చెప్పాలి. పీపుల్స్ వార్ నక్సలిజాన్ని వదిలి జనారణ్యం లోనికి వచ్చి జనజీవన శైలిలో కలిసి ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటం చేసి పేదలకి కార్మికులు కర్షకులు తరఫున సేవ చేసి రాజ్యాంగబద్ధంగా ఉద్యమాలు చేపట్టాలని అప్పటి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రి అయిన మర్రి చెన్నారెడ్డి పిలుపు నిచ్చారు. ఆయన అనంతరం వచ్చిన అంజయ్య వైయస్ రాజశేఖర్ రెడ్డి లు కూడా ఈ అంశానికి ముఖ్య ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. దీనితో ప్రభుత్వం తో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ముందుగా అమలు చేయమని తమ డిమాండ్లను సానుకూలంగా ప్రభుత్వం స్పందిస్తే తాము ఉద్యమాన్ని విడిచి బయటకు వస్తామని 2004 లో పీపుల్స్ వార్ గ్రూప్ నాయకులు తమ అభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది.నక్సలైట్స్ సానుకూలం గా స్పందించి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం వారికి గ్రీన్ సిగ్నల్ కి ఊతం ఇచ్చిన అనంతరం తమ డిమాండ్ ప్రభుత్వం ఒప్పుకోవడం తో అరణ్యం లోంచి పీపుల్స్ వార్ గ్రూప్ నక్సలైట్లు 2005 వ సంవత్సరంలో జన అరణ్యం లోనికి కాలు మోపారు. ఇదే తనువుగా భావించిన ప్రభుత్వం పీపుల్స్ వారి గ్రూపుకు చెందిన ముఖ్య నాయకులను అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదుకు రప్పించి ప్రభుత్వం తో చర్చలు జరిపి తమ డిమాండ్లను నెరవేర్చుకునేందుకు కృషి చేశారు. అయితే ఆ ఒప్పందం ఎంతోకాలం నిలవలేక పోయింది. ప్రభుత్వ ఆనాడు నక్సలైట్లను తమ తుపాకులను ప్రభుత్వానికి స్వాధీనం చేసి తమ ఉద్యమాన్ని ప్రజా స్వామ్యబద్ధంగా నిర్వహించుకోవచ్చని ప్రభుత్వ పెద్దల ద్వారా తమ స్వరాన్నివారికి వినిపించింది. అయితే తమ తుపాకులను వీడేది లేదని పీపుల్స్ వార్ గ్రూప్ చెందిన నాయకులు వ్యతిరేకించడం తో వారి మధ్య కుదుర్చుకున్న ఒప్పందం ముక్కలైపోయింది. తిరిగి వారు అరణ్య ప్రవేశం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అరణ్య ప్రాంతాలలో తలదాచుకుంటూ ప్రజా ఉద్యమాలపై తమ మద్దతు తెలుపుతూ వారు అటు అరణ్యంలో ఇటు జనారణ్యం లో ఉద్యమాన్ని మరిన్ని తీవ్రతరం చేసి దేశంలో ఇతర రాష్ట్రాలకు విస్తరింప చేసారు. కొత్త వారికీ ద్వారాలు తెరిచినా మావోయిస్టు లు దెబ్బ మీద దెబ్బ తింటూ పెద్ద పెద్ద నాయకులను కోల్పోతూ వచ్చింది. మావోయిస్టులాల్లో స్వార్థం, కులం, ప్రాంతం అనే బేధాలు ఏర్పడి ఐక్యత గా ఉన్నట్లు కనిపించిన వారిలో వారే తమ నాయకుల సమాచారాన్ని పోలీస్ కి అందించడం ద్వారా ఆ పార్టీ మనుగడ ప్రశ్నర్థకం గా మారి పోయింది. అంతే కాకుండా వారి లో పూర్తి గా స్వార్థం పెరిగిపోవడమే కాకుండా అయిన దానికి కానిదానికి కొంతమంది ని కాల్చి చంపడం మరికొంత మంది ని హిట్ లిస్ట్ లో పెట్టి బెదిరింపులు గురి చేయడం డబ్బుని గుంజడం వంటి చర్యలు గిరిజనులలోను సమీపంలో ఉన్న నాయకులలోను అసహనం కి గురి అయ్యింది. భూస్వాములు బడా వ్యాపారస్తులు క్వారీల యజమానులు ఫ్యాక్టరీల యాజమాన్యం నక్సల్స్ బెదిరింపులకు లోనై డబ్బు మందులు మందు గుండు సామాన్లు తుపాకులు వంటివి రహస్యంగా అందించడంతో ఆ పార్టీ దేశంలోని సుమారు ఆరేడు రాష్ట్రాలకు పాకింది. కొంతమంది స్వార్థపర నాయకులు వచ్చిన సొమ్ముని కొన్ని రహస్యప్రాంతంలో భూమి లో దాచడం లొంగిపోయిన తర్వాత వాటిని దోచుకుపోవడం జరిగింది. అంతకు పూర్వం ఉన్నా నాగభూషణం పట్నాయక్,చారు మజుంధర్, కామ్రేడ్ వినోబావే,వంటి మహా మేధావులు సిద్ధాంతాలను వారి రాజ్యాంగాన్ని ప్రాణ త్యాగాలు పక్కనపెట్టి వారి సిద్ధాంతాలకు తిలోధ్గకాలు ఇచ్చి వారికి వారే శత్రువులు అయ్యారు. సిపిఐ( ఎం.ఎల్) పీపుల్స్ వార్ గ్రూపుని వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం తో చర్చల ఒప్పందానికి ముందుకు వచ్చిన మిగిలిన పెద్దలు గా భావించిన నాయకులు అప్పుడే ఆ పార్టీ పేరుని మార్చింది. దీనితో ఆ పార్టీ వివరాలను వారికి సంబంధించిన ప్రతి ఒక్కరినివి ప్రభుత్వం పగడ్బందీగా పోలీస్ ద్వారా వివరాలు సేకరించి కొంతమందిని మట్టు పెట్టడం కొంతమంది జైలుకు పంపించడం జరిగింది. ఈ క్రమంలోనే సిపిఐ (ఎం.ఎల్) పీపుల్స్ వార్ అనే పార్టీ మావోయిస్టు పార్టీగా పేరు మార్చబడి అరణ్యంలోకి ప్రవేశించింది.అనంతరం జరిగిన పరిణామాలతో ఆ పార్టీ వివిధ రాష్ట్రములాల్లో మావోయిస్టు పార్టీ తన ఉనికిని కాపాడుకోలేని పరిస్థితిలోకి వచ్చింది. ఆ పార్టీలో కుల వర్గ వైశ్యామ్యాలు చోటు చేసుకున్నాయి. దీనితో కొంతమంది అనారోగ్యం తోనూ మరి కొంతమంది పార్టీ లో జరుగుతున్న వర్గ బేధాలు తారా స్థాయి కి చేరుకున్నాయి అనే అందుకే లొంగుబాట్లు , లొంగినవారు ఇచ్చే సమాచారం తో ముఖ్య నాయకులు ఎన్కొంటర్లు కావడం జరుగుతూనే వచ్చాయి. ఈ నేపథ్యంలోనే పలువురు ముఖ్య నేతలను పోలీస్ బలగాలు మట్టుపెట్టాయి. దీనితో ఆంధ్ర తెలంగాణ చత్తీస్గడ్ తదితర రాష్ట్రాలలో నూటికి 90 శాతం మావోయిస్టుల ఉనికి ని కోల్పోయింది. కొత్త క్యాడర్ను ఏర్పాటు చేసే నిమిత్తం అరణ్యం నుండి జనారణ్యంలోనికి మావోయిస్టు కువట్లును పంపి యువతను ఆకర్షించే ప్రయత్నంలో భాగంగానే కాకినాడ ఏలూరు సామర్లకోట విజయవాడ తదితర ప్రాంతాలలో పోలీసులు తనిఖీలలో పట్టుబడ్డ 50 మందితో పాటు మరికొందరు ముఖ్య నాయకులు కూడా వారి అధీనంలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు తెలిసింది. మావోయిస్టు పార్టీ నేడు దీనస్థితిలోకి చేరుకుంది ఎవరు తీసుకున్న గోతిలో వారే పడ్డారని పలువురు గిరిజనం వ్యాఖ్యానిస్తున్నారు. ఏదేమైనాప్పటికీ పూర్వపు తూర్పు మన్యం విశాఖపట్నం మన్యం పార్వతీపురం మన్యం చత్తీస్గడ్ రాష్ట్రంలోని మన్య ప్రాంతాలలో మావోయిస్టు పార్టీ 90 శాతం తుడుచుకుపెట్టుకుపోయిందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# ప్రజా విశ్వాసానికి సంరక్షకులుగా కలిసి పనిచేద్దాం

**ఈఘనసంగా 5 వ ఆడిట్ దివస్ వేడుకలు ప్రారంభం**
**ఈనవంబర్ 20 నుండి 28 వరకు వేడుకల నిర్వహణ**
**ఈరాజ్యాంగ స్ఫూర్తి మార్గదర్శకంగా కాగ్**

**విశ్వసనీయతను కొనసాగిద్దాం**
**ఈమారుతున్న కాలంతోపాటు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి**
**ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏ అండ్ ఈ) ఎస్. శాంతి ప్రియ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఆధునిక సాంకేతికతతో వినూత్న ఆడిట్ పద్ధతులను అవలంబిస్తూ భవిష్యత్ కు బాటలు వేసేలా మానవవనరులను తీర్చిదిద్దుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏ అండ్ ఈ) ఎస్. శాంతి ప్రియ తెలిపారు. గురువారం స్థానిక స్టాలిన్ బిల్డింగ్ 8 వ అంతస్తులోని మల్టీపర్పస్ హాల్ లో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏ అండ్ ఈ) ఎస్. శాంతి ప్రియ చేతుల మీదుగా 5 వ ఆడిట్ దివస్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏ అండ్ ఈ) ఎస్. శాంతి ప్రియ మాట్లాడుతూ అధునాతన సాంకేతికతలైన ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి సేవలను పరిపాలనలో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా విశ్వాసానికి సంరక్షకులుగా ప్రజా వనరులను సక్రమంగా వినియోగిస్తూ పనిచేయాలన్నారు. సమాజంలో సమున్నత మార్పులకు నాయకత్వం వహించడం, విలువలు పునరుద్ధాటించడం, విశ్వాసం, ఆవిష్కరణ, సుస్థిరత, జవాబు దారీతనం లక్ష్యంగా పనిచేయాలన్నారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలు ప్రారంభించిన తర్వాత పరిపాలన, పారదర్శకత, జవాబుదారీతనంలో కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్) పాత్రను, చేస్తున్న కృషిని వివరించారు. కాగ్ ఆధ్వర్యంలోని ఇండియన్ ఆడిట్ అకౌంట్స్ డిపార్ట్ మెంట్ ప్రధానమైన ఆడిట్ బాధ్యతతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన అకౌంట్స్ మరియు ఎన్ టైటిల్ మెంట్స్ విధులను సమర్థవంగా నిర్వహిస్తోందన్నారు. ఆడిట్ వ్యవస్థ స్వతంత్రతను, విశ్వసనీయతను, అత్యున్నత ప్రమాణాలను కాపాడటంలో అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషిని అభినందించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి మార్గదర్శకంగా సమిష్టి లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. రాజ్యాంగ పరమైన విశ్వాసాన్ని నిలబెట్టడంలో అధికారులు, ఉద్యోగుల సమిష్టి కృషి అవసరమని సూచించారు. పనిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ, నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ, వినూత్న ఆడిట్ పద్ధతులను అవలంబిస్తూ ముందుకు వెళ్లాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అధునాతన సాంకేతికతను ఉపయోగించుకుంటూ కాగ్ నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా సాధించాలని ఉద్యోగులకు ఉద్బోధించారు. క్షుణ్ణమైన ఆడిటింగ్ ద్వారా ప్రజా ధనం సమర్థవంతంగా వినియోగించబడుతుందన్న విషయాన్ని ప్రజలకు, శాసనసభకు, కార్యనిర్వాహక వర్గాలకు వివరించాల్సిన అవసరాన్ని తెలిపారు. రాజ్యాంగ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు ప్రతి ఉద్యోగి గర్వపడాలన్నారు. డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (ఏఎంజీ-3) సుష్మా మాట్లాడుతూ భారత కంప్ట్రోలర్ మరియు ఆడిట్ జనరల్ నాయకత్వంలో నిర్వహిస్తున్న ఈ వేడుకలు వ్యవస్థ నిర్మాణంలో గణనీయమైన పాత్ర పోషించనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) ఆర్.శ్యామ్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (అడ్మిన్) వి. లలిత్ కుమార్, సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ కుశాల్, నాబార్డ్ జీఎం మహేష్ సింగ్, ఆర్బీఐ డీజీఎం అనంతీ, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్స్ విజయవాడ డైరెక్టర్ రమేష్ శ్రీకొండా, కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖాధిపతులు, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక 29వ వార్డులో గురువారం శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) , మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తో కలిసి విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులు, ముఖ్యంగా రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే గారు దగ్గరుండి పరిశీలించారు. రోడ్డు పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, ప్రమాణాలకు అనుగుణంగా మరియు దీర్ఘకాలం మన్నే విధంగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్పర్యటన సందర్భంగా స్థానికులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న కొన్ని సమస్యల ఎమ్మెల్యే రాజగోపాల్ దృష్టికి తీసుకొని వచ్చారు.డ్రైనేజీ వ్యవస్థ: కొన్ని ప్రాంతాలలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, మురుగునీరు నిలిచిపోవడం వల్ల దోమలు, అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉండడం.

తాగునీరు: కొన్ని ప్రాంతాలలో తాగునీటి సరఫరా సరిగా లేకపోవడం లేదా సమయానికి రావడం లేదని తెలిపారు.వీధి దీపాలు: పలు వీధుల్లో వీధి దీపాలు లేకపోవడం లేదా సక్రమంగా పనిచేయకపోవడం వలన రాత్రి వేళల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ఖాళీ స్థలాలు: కొన్ని ఖాళీ స్థలాలలో చెత్తాచెదారం పేరుకుపోవడం, వాటిని స్థల యజమానులు పట్టించుకోవడం లేదని, దాని వల్ల చెత్త పేరుకుపోయి పాములు బెడద ఉందని, అట్టి యజమానులకు నోటీసులు పంపించి సరిగ్గా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమస్యలను విన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రజలు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.

సమస్యలపై పెద్ద ప్రాతిపదికన చర్యలు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర తో కలిసి డ్రైన్లు మరియు ఖాళీ స్థలాలను కూడా ప్రత్యేకంగా పరిశీలించారు. పర్యటనలో గుర్తించిన అన్ని సమస్యలపైనా, ముఖ్యంగా డ్రైనేజీ మరియు ఖాళీ స్థలాల నిర్వహణపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని, ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని ఆ ప్రాంత ప్రజలకు తెలియజేశారు._ఈ కార్యక్రమంలో 29 వ వార్డు కౌన్సిలర్ కంచేటి గీతా రాణి , ఇ ద్రి నరసింహారావు,, వార్డు నాయకులు కొల్లి మార్షల్ స్టాలిన్, కరణం నరసింహారావు, మల్లెల కొండయ్య, పునుగుపాటి పుల్లారావు, కొత్తపల్లి కోటేశ్వరరావు, నెల్లూరి శ్రీనివాసరావు, నెల్లూరి వెంకటేశ్వరరావు, యడ్లపల్లి రాంబాబు, పితాని శ్రీనాథ్,బండి నరసింహారావు, కాసరగడ్డ నరేష్, కాటగాని నరసింహారావు, గాలం శ్రీను, గింజుపల్లి రాము, గుంజ లక్ష్మణ్ మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# రైతుబజారుల నిర్వహణలో పారదర్శకతను పాటించాలి..



**రైతు బజార్లలో అవకతవకల ఆనవాళ్లు కనిపిస్తే కఠిన చర్యలు..**
**రైతుబజార్లలో ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని పూర్తిగా నిషేందించాలి..**
**రైతుబజార్లలో ప్రత్యేక జూట్ క్లాత్ సంచుల స్టాలు ఏర్పాటు చేయండి..**
**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

రైతుబజారుల నిర్వహణలో పారదర్శకతను పాటిస్తూ ఎలాం టి అవకతవకలకు తావులేకుండా వినియోగదారులకు సేవలందించాలని రైతు బజార్లలో ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని పూర్తిగా నిషేందించేలా చర్యలు తీసుకోవాలని జూట్ క్లాత్ సంచుల అమ్మకాలకు ప్రత్యేక స్టాల్స్ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు.రైతు బజార్ల నిర్వహణ పరిశీలనలో భాగంగా గురువారం జల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పటమట హైస్కూల్ రోడ్డులో గల రైతు బజార్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కూరగాయల విక్రయ స్టాళ్లను ధరల పట్టికలను అమ్మకాలు నిర్వహిస్తున్న రైతుల గుర్తింపు కార్డులను కలెక్టర్ నిశితంగా పరిశీలించి వినియోగదారులతో మాట్లాడి రైతు బజారు నిర్వహణపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలను నిర్దేశ రేట్ల ప్రకారం అందించాలన్నారు. కూరగాయల రేట్లకు సంబంధించిన బోర్డులు వినియోగదారులకు కనిపించేలా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మకం దారులు వినియోగదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి రైతుబజార్ల ప్రతిష్టను పెంచాలన్నారు. రైతులకు కేటాయించిన స్టాల్స్లో వారే విక్రయాలు నిర్వహించాలని, ఇతర వ్యక్తులు అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు గుర్తిస్తే ఎస్టేట్ అధికారులపై చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమన్నారు. స్టాల్ను ఏ కేటగిరీ కింద కేటాయించారు? ఎవరికి కేటాయించారు? తదితర వివరాలతో కూడిన బోర్డును ప్రతి స్టాల్లో ప్రదర్శించాల్సిందేనన్నారు. విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించవద్దని, రైతు బజార్ల నిర్వహణ విషయంలో పారదర్శకత లోపించినా ఎస్టేట్ అధికారులను భాద్యులను చేస్తామన్నారు. ప్లాస్టిక్ బ్యాగుల విచ్చలవిడి వినియోగంతో పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు కలుగుతుందని, ప్లాస్టిక్ వినియోగం దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం ద్వారా ప్లాస్టిక్ వాడకం 80 శాతం వరకు తగ్గిందన్నారు. దీనిని పూర్తిగా నివారించి ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. రైతు బజార్లు లోపల, బయట ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని పూర్తిగా నిషేందించాలన్నారు. వినియోగదారులు సౌకర్యార్థం నార గుడ్డ సంచులు అమ్మకాలు నిర్వహించేందుకు రైతుబజార్లలో ప్రత్యేక స్టా ల్స్ను ఏర్పాటు చేయాలని ఎస్టేట్ అధికారికి సూచించారు. నగరంలో విస్తృత తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ సంచుల విక్రయం, వాడకదారులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి. రాజబాబు, రైతు బజార్ ఎస్టేట్ అధికారి ఎం. రమేష్బాబు, నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ కె. సంజయ్, జోనల్ కమీషనర్ షమ్మి, హెల్త్ ఆఫీసర్ డా. గోపాలా నాయక్, సిఇ సత్య కుమారి, ఎసిపి మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# రైతు హాయ్ అంటే చాలు.. ధాన్యం కొనుగోలు చకచకా

**రైతన్నలు ధాన్యం విక్రయించుకొనేందుకు వాట్సాప్ సేవలు**
**73373-59375 నెంబర్ తో ఇక సేవలు**
**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ, రైతుల సమయం వృథా కాకుండా వాట్సాప్ ద్వారా సేవలు అందిస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. 73373-59375 నెంబర్ ను ఇందుకు కేటాయించామన్నారు. ధాన్యం అమ్మదలచిన రైతులు నెంబర్ కు హాయ్ అని సందేశం పంపగానే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా ప్రత్యేక వాయిస్ తో సేవల వినియోగంపై మార్గదర్శకం చేస్తుందని తెలిపారు.ఇందుకు సంబంధించిన వివరాలను నాదెండ్ల మనోహర్ తెలియచేశారు. రైతు మొదట తన ఆధార్ నెంబర్ నమోదు చేసిన తరువాత... రైతు పేరును ధృవీకరించాల్సి ఉంటుంది. అనంతరం ధాన్యం అమ్మదలచిన కొనుగోలు కేంద్రం పేరును ఎంచు కోవాల్సి ఉంటుంది. తరువాత ధాన్యం అమ్మదలిచిన తారీఖుకు సంబం ధించి మూడు ఆప్షన్లు ఇస్తారు. దానిలో ఏదో ఒక తేదీని నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. అనంతరం సమయాన్ని కూడా నిర్ణయించుకోవాలి. ఆ పైన ఎలాంటి రకం ధాన్యం అమ్మదలిచారో ప్రత్యేక ఆప్షన్ ఉంటుంది. అనం తరం వచ్చే సందేశంలో ఎంత మేర ధాన్యం బస్తాల రూపంలో అమ్మదలిచారు అన్నది అక్కడ నమోదు చేయాల్సి ఉంటుంది. అనంతరం ఓ ప్రత్యేక సందేశం ద్వారా రైతులకు తన ధాన్యం అమ్మకం స్లాట్ బుక్ అయినట్లు షెడ్యూల్ చేయబడిన కూపన్ కోడ్ వస్తుంది. దీంతో రైతు సులభంగా తన ధాన్యం అమ్మకం తేదీ, సమయాన్ని బట్టి తాను ఎంచుకున్న కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి సులభంగా ధాన్యాన్ని ఎలాంటి బాదరబందీ లేకుండా అమ్ముకోవచ్చు. ప్రతి ఆప్షన్ కేవలం ఒక క్లిక్ తో రైతు సులభంగా స్లాట్ బుక్ చేసుకునే విధంగా వాట్సప్ ఆప్షన్లు అందరికీ అర్ధమయ్యే రీతిలో ఇవ్వడం విశేషం. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గంటలకు గంటలు రైతులు వేచి ఉండటం... ధాన్యాన్ని ఎప్పుడు కొంటారా అని కొనుగోలు కేంద్రాల వద్ద బతిమిలాడుకోవడం వంటి విషయాలకు చెక్ పెడుతూ కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్ ఈ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుంటూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానం తరహాలో ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్ చేస్తోంది మా కూటమి ప్రభుత్వం. ఇది రైతులకు మేలు చేసే ప్రభుత్వం. వారి ఇబ్బందులను గ్రహించి సాంకేతికత వినియోగించి ధాన్యం కొనుగోలు సరళతరం చేశామన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్ కింద ఈ సేవలు రైతులకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు.

# దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలి

**వైయస్ఆర్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలుమండల పరిధిలో ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మండలంలోని ముచ్చింతాల గ్రామ పరిధిలోని రోడ్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భం గా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా నిత్యం ప్రయాణికుల రద్దీతో ఉండే రోడ్డు అధ్వానంగా, గుంతల మయంగా మారాయని అన్నారు. పెనుగంచిప్రోలు - ముండ్ల పాడు రోడ్డు, పెనుగంచిప్రోలు - జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు - తాళ్లూరు, పెనుగంచిప్రోలు - గుమ్మడిదుర్రు, పెనుగంచిప్రోలు - వేమవరం, పెనుగంచిప్రోలు - సుబ్బాయిగూడెం, శనగపాడు రోడ్లన్ని పూర్తిగా కోతలకు గురై రోడ్లపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయని తెలిపారు. దానితో రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెనుగంచిప్రోలు మండల పరిషత్ సమావేశంలో రోడ్లను రిపేరు చేయాలని యంపిటిసి సభ్యులు తీర్మానం చేశారన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ( తాతయ్య ) కి చిత్తశుద్ధి ఉంటే సత్వరం నిధులను మంజూరు చేయించి మొంథా తుఫాన్ కారణంగా ధ్వంసం అయిన రోడ్ల మరమ్మత్తు పనులను పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ సంఘం అధ్యక్షులు మార్కపూడి గాంధీ, జడ్పిటిసి సభ్యులు వూట్ల నాగమణి-నాగేశ్వరరావు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కీసర లోకేష్, నియోజకవర్గ కార్మిక విభాగ అధ్యక్షులు మెండెం రామారావు, మండల ఉపాధ్యక్షులు జక్కులూరి దేవదాస్, గోనెల శివ జక్కులూరి తిరుమలరావు బెల్లంకొండ స్వామి కొలకాని జయరాజు, బెల్లంకొండ శ్రీరాములు, ఆళ్ల బాలు, బెల్లంకొండ శ్రీను, గద్దె కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి గ్రంథాలయం లో పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**ఏలేశ్వరం లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం ఏలేశ్వరం నగర పంచాయతీ వైస్ చైర్మన్ శిడగం త్రివేణి**



ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణం లోని శాఖ గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం గురువారం గ్రంథాలయ పాలకుడు కవికొండల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పంచాయతీ వైస్ చైర్పర్సన్ శిడగం త్రివేణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శిడగం త్రివేణి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతి విద్యార్థి గ్రంథాలయంలో పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంపొందించు కోవాలన్నారు. అనంతరం ఈ జాతీయ వారోత్సవాల్లో నిర్వహించిన వ్యాచ రచన తదితర పోటీలను విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రగాఢ ప్రయాగమూర్తి వాసా పుల్లయ్య మజ్జి నాగేశ్వరరావు శిడగం సత్యనారాయణ నరేష్,పి. కళ్యాణ్ ఎం.రజిని ఎ.శ్యామల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డ్యూటీలో ఉన్న ఉద్యోగులకు రక్షణ కల్పించాలంటూ ఆర్టీసీ కార్మికుల నిరసన

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి



డ్యూటీలో ఉన్న ఉద్యోగులకు రక్షణ కల్పించాలని అలానే డిపోలో పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఆర్టిసి కార్మికులు డిపో కమిటీ ఆధ్వర్యంలోగేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ సోమవారం జగ్గయ్యపేట నుండి కోదాడ వెళ్లే ఇంటర్ స్టేట్ సర్వీసు డ్యూటీ చేస్తున్న కండక్టర్ ఎస్.కె. ఖాదర్ సాహెబ్ బస్సులో స్త్రీ శక్తి పథకం చెల్లదని మహిళలు కూడా టిక్కెట్లు తీసుకోవాలని చెప్పగా ఒక వ్యక్తి బస్సులోకి ఎక్కి కండక్టర్ తో గొడవ పడి కండక్టర్ పైన దాడి చేసి కొట్ట డని. దీనిపై డిపో మేనేజర్ దృష్టికి తీసుకు వెళ్లిన సరిగా స్పందించ లేదని, డ్యూటీలో ఉన్న ఉద్యోగులకు రక్షణ కల్పించాలని మరియు డిపోలో ఉన్న అనేక పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ గురువారం ఉదయం జగ్గయ్యపేట డిపో కమిటీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ అధికారులకు, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ కి మరియు మాజీ మంత్రి నెట్టం. రఘురామ్ కి మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పసుపులేటి.శ్రీనివాస్, డిపో అధ్యక్షులు కల్యాణం.కృష్ణారావు, జిల్లా నాయకులు ఎస్.కె.హిమామ్, డిపో కార్యదర్శి ఏ ఆనంద్, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జె. సాంబశివరావు, ఎస్.కె. జిలాని మరియు అధిక ఉద్యోగులు హాజరయ్యారు.

# అభిమాని గోపీచంద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సామినేని ఉదయభాను దంపతులు



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

సామినేని కుటుంబ అభిమాని గోపీచంద్ జన్మదిన సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, ఆయన సతీమణి విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలాభాను లు గోపీచంద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జగ్గయ్యపేట మండలం, గండ్రాయి గ్రామానికి చెందిన సామినేని కుటుంబ వీరాభి మాని దేవరగట్ల గోపీచంద్ జన్మదినం సందర్భంగా గురువారం పట్టణంలోని సామినేని ఉదయభాను నివాసంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను వారి సతీమణి విమలభాను లు గోపీచంద్ కు స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, ప్రముఖ న్యాయవాది సామినేని రాము, జనసేన నేత సతీష్ తదితర ప్రముఖులు జనసేన నేతలు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమ గోదావరి 4

శుక్రవారం 21, నవంబర్ 2025


## జెసిబి డ్రైవర్ రమేష్ భౌతిక కాయం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ నందు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో జేసీబీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తూ బుధవారం నాడు అశోక్ నగర్ స్మృతి వనం వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై మరణించిన చందక రమేష్ భౌతికకాయాన్ని ఏలూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు సందర్శించి, ఆయనకు నివాళులర్పించి వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని హామీ ఇచ్చిన ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి). ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బెల్లపుకొండ కిషోర్, కార్పొరేటర్ కల్వకొల్లు సాంబ, ఫ్లాష్ వాలంటీర్ ఈపిజర్ల మాణిరాజు, మరియు వివిధ హోదాల్లో ఉన్న ప్రభుత్వ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## కొవ్వలి పశువైద్యశాలను సందర్శించిన ఏలూరు జిల్లా జెడి. బి ,ప్రసాదరావు



ప్రజా భూమి ప్రతినిధి–దెందులూరు

పాడి రైతుల అభివృద్ధి సంక్షేమానికి పశుసంవర్ధక శాఖ ద్వారా అందిస్తున్న సేవలు పథకాలను రైతులకు, పాడి రైతులకు తెలియపరిచి గ్రామ గ్రామాన పశువైద్య శాఖ వైద్య శిబిరాలను నిర్వహించాలని ఏలూరు జిల్లా పశుసంవర్ధక శాఖ సమీక్ష సంచాలకులు జెడి. బి ప్రసాద్ రావు అన్నారు. గురువారం దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలోని మండల పరిషత్ శాఖ అధికారి కార్యాలయాన్ని ఏలూరు జిల్లా పశు సంవర్ధక శాఖ జెడి వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ నిర్వహించారు. కొవ్వలి పశువైద్యశాల కార్యాలయంలోని రికార్డులను, పరిసరాలను జెడి పరిశీలించారు. ఈ సందర్భంగా దెందులూరు పశువైద్య శాఖ అధికారి డాక్టర్ హరికృష్ణకు జేడి పలు సూచనలు చేశారు.

## వీఆర్ఏ ఏసుబాబుకు తహసిల్దార్ సుమతి నివాళులు



ప్రజాభూమి ప్రతినిధి– దెందులూరు

దెందులూరు మండలం శ్రీరామవరం గ్రామ రెవెన్యూ సేవకుడు (వీఆర్ఏ) చోడవరపు ఏసుబాబు అనారోగ్య కారణములచేత బుధవారం మృతి చెందారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ వారి ఆదేశానుసారం గురువారం వీఆర్ఏ పార్థివ దేహాన్ని తాసిల్దార్ సుమతి సందర్శించి వీఆర్ఏ మట్టి ఖర్చుల నిమిత్తం 25,000 / రూపాయలు ప్రభుత్వం వారి తరుపున ఆర్థిక సహాయం ఆయన కుటుంబానికి అందించారు. వీరి వెంట మోతుకూరి నాని, మరియు ఇతర కార్యకర్తలు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆదిత్య , గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ రెవెన్యూ సేవకులు పాల్గొన్నారు.

## శనివారపు పేట బాలుర వసతి గృహంలో బాలల వారోత్సవం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు




బాలల వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం నాడు బాలల సంక్షేమ సంరక్షణ, వీధి బాలల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏలూరు శనివరపు పేట ప్రభుత్వ బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ హాజరయారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహంలో చదువుకుంటున్న 51 మంది విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో మార్చ్ ఫాస్ట్ చేశారని, భవిష్యత్తులో విద్యార్థులు మరింత కష్టపడి జీవితంలో ఎదుగుదల కొరకు ప్రయత్నం చేయాలని, భవిష్యత్తులో ఎదుగుదలకు అది ఎంతో ఉపయోగపడుతుందని, బాహ్య ప్రపంచంలో మంచి నడవడికతో ఉండేలాగా క్రమశిక్షణ కలిగి ఉంటారని మీరంతా ఎన్నో కష్టాలు పడ్డారని కొంతమందికి అమ్మానాన్నలు లేరని అటువంటివారు ఎవరు కూడా అధైర్య పడకుండా ధైర్యంగా కష్టపడి చదువుకుంటే జీవితంలో మంచి స్థితికి వస్తారని నేటి బాలలే రేపటి పౌరులని ఎన్ని కష్టాలు పడిన ధైర్యంగా ఉండి సమాజంలో మంచివారుగా ఎదగాలని అన్ని రంగాలలో ముందంజ వెయ్యాలని పెద్దయిన తర్వాత ఎదుటివారికి ఆదర్శంగా ఉండాలని,ఈ వారోత్సవాలను పురస్కరించుకుని బాలుర వసతి గృహంలో నిర్వహించిన క్రీడల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విద్యార్థులకు కావలసిన సదుపాయాల కల్పనలో తన వంతు సహాయం అందిస్తానని, జనవరిలో నిర్వహించే రిపబ్లిక్ పర్యటనకు వసతి గృహంలో బాలురులు నిర్వహించనటువంటి మార్చి పాస్ట్‌ను ఏర్పాటు చేయుటకు ఇప్పటి నుండి విద్యార్థులు మరింత కష్టపడి నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర రావు బాలుర వసతి గృహం సూపర్నెంట్ పి శ్రీవల్లి డాక్టర్ కిషోర్,అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణ,డి. పి.ఓ జ్యోతి,జే జే కమిటీ మెంబర్ పద్మా,విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆశ్రమ హాస్పిటల్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పేషెంట్‌కు రక్తదానం

### పోలీస్ కంట్రోల్ రూమ్ కానిస్టేబుల్ చైతన్య ఇప్పటివరకు 16 సార్లు రక్తదానం



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

మానవత్వం మూర్తీభవించిన ఉదంతంగా ఏలూరు జిల్లా పోలీస్ శాఖలో కానిస్టేబుల్ చేసిన రక్తదానం ప్రశంసలు అందుకుంది. ఆపదలో ఉన్న ఒక క్యాన్సర్ రోగికి రక్తం అవసరమవగా, ఏలూరు పోలీస్ కంట్రోల్ రూమ్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ చైతన్య (పి.సి. 2040) వెంటనే స్పందించి రక్తదానం చేశారు.ఏలూరు ఆశ్రమ్ హాస్పిటల్‌లో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న యు. లక్ష్మి అనే పేషెంట్‌కు అత్యవసరంగా (ఏ+విఇ) బ్లడ్ గ్రూప్ రక్తం అవసరం ఉందని ప్రకటన వెలువడింది.లూరు పోలీస్ కంట్రోల్ రూమ్‌లో పనిచేస్తున్న, 2009 బ్యాచ్‌కు చెందిన పి.సి. 2040 చైతన్య ఆ ప్రకటనను చూడగానే వెంటనే ఆశ్రమ్ హాస్పిటల్‌కు చేరుకున్నారు. వెంటనే రక్తదానం చేసి, యు. లక్ష్మి గారికి అవసరమైన రక్తాన్ని అందించారు.పోలీస్ కానిస్టేబుల్ చైతన్య ఇప్పటివరకు ఆపదలో ఉన్న వ్యక్తులకు రక్తదానం చేయడం ఇది 16వ సారి కావడం విశేషం.సమయానికి స్పందించి, తన మానవతా దృక్పథాన్ని చాటుకున్న పి.సి. చైతన్యను పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు.డ్యూటీ తో పాటు సామాజిక సేవ లోనూ చైతన్య చూపిన నిబద్ధత ఇతరులకు ఆదర్శప్రాయమని వారు కొనియాడారు.

## పశ్చిమగోదావరి జిల్లా జాప్ నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాభూమి ప్రతినిధి–భీమవరం

జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) పశ్చిమగోదావరి జిల్లా కమిటీ ని సభ్యులందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ కె.నరసింహారావు ఎన్నికయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా జాప్ గౌరవాధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ ముత్యాల పవన్ కుమార్ ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా అట్లూరి సంజయ్ కుమార్, వి వి ఎల్ నాగరాజు, డి సాయిరామరాజు, జనరల్ సెక్రటరీగా ఆర్ అయ్యప రాజు, జాయింట్ సెక్రటరీలుగా కే రాము, ఎన్ శ్రీనివాసరావు, కోశాధికారిగా ఎం సాయి సుస్మిత, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పి వి ఎల్ ఎం పవన్ కుమార్, పిఎస్ మహీధర్, లు మరో ముగ్గురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎన్నికైన కార్యవర్గమంతా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంఘపటిష్టతకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, క్షేత్రస్థాయిలో విలేకరులు పడే ఇబ్బందులు తొలగించడానికి కృషి చేస్తామని, తెలిపారు. అనంతరం సభ్యుల హర్షాతి రేఖాల మధ్య కేకు కట్ చేసి ఒకరికి ఒకరు అభినందనలు తెలియజేశారు. తమ ఎన్నికకు ఆమోదం తెలిపిన, సహకరించిన జాప్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ కి, రాష్ట్ర అధ్యక్షులు రవితేజ కి కృతజ్ఞతలు తెలియజేశారు.




## గ్రామాల్లో పశువుల పెంపకంపై దృష్టి సారించాలి

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు

మారుతున్న కాలంలో సాంకేతికత, యంత్రాలు మాత్రమే కాకుండా , గ్రామాల్లో పశుగణాభివృద్ధి కూడా మరింత అధికంగా జరగాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని, అందుకు తగిన విధంగా రైతులను, పశువుల పెంపకం దారులను ప్రోత్సహిస్తూ కూటమి ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.

ఇటీవల జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పెదపాడు మండలంలోని పలువురు రైతులు పశువుల పెంపకం దారులు తమకు ఆర్థిక సహాయం ప్రభుత్వం నుంచి అందించేలా చూడాలంటూ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి వినతిపత్రం అందించగా వారికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహకారం అందించేలా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ కేంద్ర ప్రభుత్వం నుంచి తొలివిడతగా పెదపాడు మండలంలోని 105 మంది రైతులకు పశువుల పెంపకం దారులకు "ప్రధాన మంత్రి కిసాన్ క్రెడిట్ కార్డ్" ద్వారా ఎటువంటి హామీ లేకుండా అతి తక్కువ వడ్డీకి సగటున రెండు లక్షల రూపాయల రుణాలను మంజూరు చేయించారు.

ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గం అత్యధిక శాతం గ్రామీణ వాతావరణం కలిగిన నియోజకవర్గం అని, అందువల్ల అధిక సంఖ్యలో రైతులు పశువుల పెంపకం దారులు ఎక్కువగా జీవిస్తూ ఉంటారని, అటువంటి వారికి కూటమి ప్రభుత్వం తరఫున అన్ని విధాల తాను అండగా నిలుస్తూ పాలన కొనసాగిస్తున్నామని, మారుతున్న కాలంలో టెక్నాలజీ, వాటి పరికరాలు ఎంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న సరే ప్రజల నిత్య జీవన విధానాల్లో పాడి పశువులు, పంటలు ప్రాధాన్యత ఎంతో ఎక్కువ అని, ఈరోజుల్లో ప్రజల పాడి అవసరాలను తీర్చడానికి పశుగణాభివృద్ధి మరింతగా పెరగాల్సిన ఆవశ్యకత ఉందని అందుకు రైతులకు పసు పెంపకం దారులకు పూర్తిస్థాయిలో కూటమి ప్రభుత్వం ప్రోత్సహించి అండగా నిలుస్తుందని తెలిపారు.. అదేవిధంగా పశు సంవర్ధక శాఖ అధికారులు సిబ్బంది కూడా రైతులకు ఎప్పటికప్పుడు ప్రభుత్వాలు అందించే కార్యక్రమాలను వివరిస్తూ అదే విధంగా పశువులకు సంబంధించిన వైద్య విధానాలను పాడి అభివృద్ధి చేయాల్సిన అంశాలపై గ్రామాల్లో రైతులకు పసుపు పెంపకం దారులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక చొరవ చూపాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు ఉప్పల పాటి రాంప్రసాద్, విజయరాయి సొసైటీ చైర్మన్ బొప్పన సుధా, క్లస్టర్ ఇంచార్జ్ గుత్తా అనిల్, పెదపాడు మండల టిడిపి అధ్యక్షులు మరడాని రవి, నియోజకవర్గ బీసీ నాయకులు వైవిఆర్, రాజు, వర్షం వద్దక శాఖ వైద్యులు డాక్టర్ వాణి డాక్టర్ రామ్మోహన్ సహా పలువురు కూటమి నాయకులు, రైతులు, పశు పెంపకం దారులు పాల్గొన్నారు.



## పెదపాడు మండలంలో ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు



58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ముగింపు వేడుకలు పెదపాడు శాఖా గ్రంధాలయం నందు ముందుగా విద్యార్థిని, విద్యార్థులచే "డిజిటల్ గ్రంథాలయాల వినియోగంపై ఓరియంటేషన్" "స్వీయ పఠనం" కార్యక్రమం నిర్వహించారు. ఈ ముగింపు సభ బహుమతుల ప్రధాన ఉత్సవమునకు ముఖ్య అతిథులుగా పెదపాడు జడ్ . పి.హెచ్ స్కూల్ హెచ్.మ్ పి. వెంకటేశ్వరరావు, జూనియర్ కాలేజీ ఎకనామిక్స్ లెక్చరర్ బి.ప్రమీల, పెదపాడు మండల మానవతా కన్వీనర్ కె.ఎస్. రామకృష్ణ,మానవతా అధ్యక్షులు వి.ప్రసాద్ ఎం.పీ.పీ స్కూల్ హెచ్.మ్ పి. అంజనాదేవి, శ్రీకృష్ణ గురుకులం పాఠశాల హెచ్.మ్ ఆర్ బెంజిమెన్, సెంట్ అగస్టీన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పి.ఈ.టి బి.మోహన్ కుమార్,వివిధ స్కూల్స్ ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొనినారు.ఈ కార్యక్రమమునకు అధ్యక్షులుగా జూనియర్ కాలేజీ లైబ్రేరియన్ పి. పుల్లయ్య నాయుడు, ఆహ్వానితులు వ్యాఖ్యాతగా జడ్.పి. హెచ్ స్కూల్ సోషల్ మాస్టారు బి. నాగరాజు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొనిన అతిథులు మాట్లాడుతూ విద్యార్థులందరూ గ్రంథాలయమునకు వచ్చి మీ పాఠ్యపుస్తకములతో పాటు గ్రంథాలయంలోని వివిధ పుస్తకములు చదువుట వలన విజ్ఞానం పెంపొందించుకొనవలసినదిగాను, క్రమం తప్పకుండా గ్రంథాలయమునకు వచ్చుట అలవాటు చేసుకోవాల్సిందిగా కోరినారు. గ్రంథాలయం లో ఉన్న పుస్తకాలు చదువుకొని మేమంతా ఉద్యోగాలు సంపాదించుకున్నమని గ్రంథాలయాల వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తెలియజేసినారు. అనంతరం ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు 58వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా 4 వ తరగతి నుండి ఇంటర్ వరకు నిర్వహించినటువంటి పోటీలు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం ,క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఈ కార్యక్రమమునకు హాజరు అయినా అతిథులచే బహుమతి ప్రధానం చేయబడినవి.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పాఠకులు ,సిబ్బంది పాల్గొనినారు. పాల్గొనిన వారికి స్వీట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.వందన సమర్పణ గ్రంథాలయాధికారి దుగ్గిపోగు జాన్ బాబు నిర్వహించడంతో గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు ఘనంగా జరిగింది.

## కూటమి ప్రభుత్వం ఆర్టీసీ అభివృద్ధికి పనిచేస్తుంది

### ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి నేటితో సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మీడియా సమావేశాన్ని నిర్వహించిన ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు



ఆంధ్ర రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఏపీఎస్ ఆర్టీసీ అభివృద్ధికి పనిచేస్తుందని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు స్పష్టం చేశారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్గా నేటితో సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం ఏలూరు జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నాకు ఈ బాధ్యతలు అప్పగించిన సీఎం చంద్రబాబు నాయుడుకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి మంత్రులు నారా లోకేష్ కి నాదెండ్ల మనోహర్ కి ఎమ్మెల్సీ హరిప్రసాద్ కి హృదయపూర్వక ధన్యవాదాలు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం సైతం విజయవంతంగా నడుస్తుంది రాష్ట్రవ్యాప్తంగా రోజుకు సుమారు 7, 8 లక్షల మంది మహిళా సోదరి సోదరీమణులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. విజయవాడ నుండి వైజాగ్ వెళ్లే బస్సులు, వైజాగ్ నుండి విజయవాడ వెళ్లే బస్సులు హైవే మీద నుండి వెళ్లిపోవడంతో చాలామంది ప్రయాణికులు అర్ధరాత్రి ఆశ్రం బైపాస్ వద్ద దిగాల్సి వస్తుంది. ఆ సమయంలో ఎటువంటి రవాణా సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. మొన్న జరిగిన ఆర్టీసీ బోర్డు మీటింగ్లో ఈ సమస్యల్ని చర్చించడం జరిగింది. ప్రతి బస్సు ఏలూరు వచ్చి వెళ్లే విధంగా ఆర్టీసీ చైర్మన్, ఆర్టీసీ ఎండీ వద్ద సర్క్యులర్ ఇవ్వడం జరిగింది.ఇకనుండి ప్రతి బస్సు కూడా తప్పనిసరిగా ఏలూరు కొత్త బస్టాండ్‌కి వచ్చి తీరుతుందన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ రవాణా అనేది చాలా బలమైన వ్యవస్థ. ఇటువంటి ఆర్టీసీకి నేను విజయవాడ జోనల్ చైర్మన్ గా ఉండడం మా పార్టీ ఇచ్చిన అవకాశం గా భావిస్తున్నాం. ఆర్టీసీలో ఇంకా ముందు రోజుల్లో మరెన్నో సౌకర్యాలు కల్పిస్తామని, నూతన ఎలక్ట్రానిక్ బస్సు సైతం రాబోతున్నాయి అని అన్నారు. మీడియా సమావేశంలో నగర అధ్యక్షులు వీరంకి అంజిత్ కుమార్ (పండు), నాయకులు రెడ్డి గౌరీ శంకర్, ఏలూ రు మార్కెట్ యార్డు డైరెక్టర్ జంగం కృపా నందం, మీడియా ఇంచార్జీ జనసేన రవి, పాల్గొన్నారు.

# ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

శుక్రవారం 21, నవంబర్ 2025


## కొత్తపేట గ్రామంలో కోటి సంతకాల సేకరణ

### రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి–కొత్తపేట

కొత్తపేట – డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట మండలం కొత్తపేట గ్రామంలో గురువారం జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ అదేవిధంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, చిర్ల అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి పారుదల సలహా మండలి



### సమావేశంలో పాల్గొన్న రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్.

ప్రజాభూమి ప్రతినిధి–రాజోలు

డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం నందు జరిగిన నీటి పారుదల సలహా మండలి సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యులు దేవ వరప్రసాద్

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



ప్రజాభూమి ప్రతినిధి–యు.కొత్తపల్లి

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఉప్పాడ, కొత్తపల్లి గ్రంథాలయాల్లో నిర్వహించిన వారోత్సవాలు గురువారం ఘనంగా ముగు సాయి ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు వేణుగోపాల్, పైడి రాజు పాల్గొని మాట్లాడుతూ సమాజంలో గ్రంథాలయాలు పాత్ర చాలా ఉందని తెలిపారు. రాజధాని అమరావతిలో డిజిటల్ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తున్నారని తెలియజేశారు. కొత్త విషయాలు నేర్చుకోవాలంటే ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవాలని అన్నారు. మన జీవిత చివర కాల వరకు పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శాస్త్రి, అన్నపూర్ణ, వివిఎస్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ మనోజ్ పలు ఉపాధ్యాయులు వివిధ విద్యార్థులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ పీపీపీ విధానం పై అసత్య ప్రచారాలు

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి

ప్రజా భూమిప్రతినిధి–కొత్తపేట



కొత్తపేట – రాష్ట్రంలో మెడికల్ కళాశాలల నిర్మాణంపై జరుగుతున్న రాజకీయ విమర్శలపై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి మాట్లాడుతూ, వైసీపీ నేతలు గ్రామాల్లో పలు అవాస్తవ ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా పి.పి.పి పద్ధతిలో మెడికల్ కళాశాలలను త్వరగా అందుబాటులోకి తెచ్చే యత్నాలను తప్పుగా అర్థం చేసుకుని, పేదలకు సీట్లు తగ్గిపోతాయి అనే భయాలు వ్యాప్తి చేస్తున్నారని ఆరోపించాయి. ఈ సందర్భంగా ఆయన ఆంధ్ర ప్రదేశ్ పునర్నిర్మాణం దిశగా కూటమి ప్రభుత్వం బహుముఖ విధానాల్లో ముందుకు సాగుతోందని, వచ్చే ఏడాదికే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రజలకు అందుబాటులోకి రానుందని తెలిపారు. అదే విధంగా పరిశ్రమల రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం పదుల సంఖ్యలో మీటింగ్‌లను నిర్వహించగా, వందల మంది పెట్టుబడిదారులు ఆసక్తి చూపి వేల కోట్ల రూపాయల విలువ గల ఒప్పందాలు కుదుర్చుకున్నాయని, పెట్టుబడులు పెరగడంతో లక్షల ఉద్యోగాల సృష్టికి మార్గం సుగమమవుతుందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీకి ఇది నిలువెత్తు నిదర్శనమనీ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్రమంగా మెరుగుపడుతుండటంతో, అభివృద్ధి సూచీల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలో అగ్రస్థానాలను దక్కించుకుంటుందనే అభిప్రాయం వ్యక్తమైందని, రోడ్లు, ఫ్లైఓవర్లు, ఇతర మౌలిక వసతుల పనులు వేగవంతం అవుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తయ్యి, అమరావతి అభివృద్ధి పునఃప్రారంభం, రియల్ ఎస్టేట్ పునరుజ్జీవనం వంటి అంశాలు రాష్ట్ర పురోగతి పయనాన్ని మరింత వేగవంతం చేస్తున్నాయని తెలిపారు. రవాణా సంస్కరణలు వేగంగా తీసుకోవడంతో వ్యాపారాలు పునరుద్ధరించుకునే అవకాశం పెరిగిందని వివరించారు. విద్య, వైద్య రంగాలు కూడా అభివృద్ధిలో తమ ప్రాధాన్యతను చాటుకుంటున్నాయని తెలిపారు. యువత ఆశలు, కొత్త అవకాశాల దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుంటే, వైసీపీ మాత్రం రాజకీయ విమర్శలకే పరిమితం అవుతోందని విమర్శించారు.

# సమ సమాజ నిర్మాణానికి, పురోభివృద్ధికి జ్ఞానమే మూలం

- గ్రంథ పఠనం ద్వారా జ్ఞాన సముపార్జన సాధ్యం.
- మంత్రి సుభాష్ తండ్రి సత్యం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

సమ సమాజ నిర్మాణానికి, పురోభివృద్ధికి జ్ఞానమే మూలమని, గ్రంథాలయాల వినియోగం ద్వారా పుస్తక పఠనం అలవర్చుకొని విజ్ఞానవంతులు కావాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. స్థానిక రత్నం పేట హైస్కూల్ ఆవరణలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ గ్రంథాలయ అధికారి జి వి వి ఎన్ త్రినాథ్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రంథాలయ సందర్శన చేయడం, పుస్తక పఠనం ద్వారా మెరుగైన అభివృద్ధి సాధిస్తారని అన్నారు. గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, వాటిని సక్రమంగా వినియోగించు కోవడం ద్వారా సృజనాత్మకత, ఆలోచన ధోరణి పెరుగుతోం దన్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న గ్రంథాలయ భవనాన్ని వచ్చే ఏడాదిలోగా పూర్తిచేసి వినియోగంలో తెచ్చేందుకు, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు సహకరిస్తానన్నారు. అలాగే రత్నంపేట హైస్కూల్ హెచ్ఎం పద్మావతి విద్యార్థుల కోసం డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని కోరగా మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లి డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ ప్రస్తుతం సెల్ ఫోన్లకు బానిసల య్యారని, వాటిని విడిచిపెట్టి పుస్తక పఠనంపై దృష్టి సారించాలన్నారు. ఏ ఎం సి చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్ మాట్లాడుతూ గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు చదువుకునే విద్యార్థులకు ఉపయుక్తమైన సమాచారం దొరుకుతుందన్నారు. డిజిటల్ లైబ్రరీలు, ఈ– లైబ్రరీలు విజ్ఞానానికి బాగా ఉపయోగపడతాయి అన్నారు. రత్నంపేట హై స్కూల్ హెచ్ఎం ఎన్ ఎస్ పద్మావతి, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాట్లాడుతూ ప్రజా గ్రంథాలయ ఉద్యమ రూపశిల్పి అయ్యంగి వెంకట రమణయ్య అప్పట్లోనే గ్రంథాలయాల ఆవశ్యకతను గుర్తించి స్థాపించారన్నారు. అనంతరం ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించిన 58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం, వకృత్వం పోటీలను నిర్వహించి పోటీల్లో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా సర్టిఫికెట్లు, మెమెంటోలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, వార్డు కౌన్సిలర్ తోట అమ్మాజీ, కంచుమర్తి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కార న్యాయ స్థానం చైర్పర్సన్, కన్స్యూమర్ గ్రీనెస్ ఫోరమ్

ప్రజా భూమి ప్రతినిధి–పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఎదురయ్యే లోపాలను పరిష్కరించాలని ఉద్దేశంతో పిఠాపురం పట్టణంలో ఉన్న విద్యుత్ స్టేషన్లో వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక విశాఖపట్నం సిజిఆర్ఎఫ్ చైర్మన్, విశ్రాంతి జిల్లా న్యాయమూర్తి డాక్టర్ బి.సత్యనారాయణ సమక్షంలో సమస్యలు పరిష్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కార న్యాయ స్థానం తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్పర్సన్, కన్స్యూమర్ గ్రీనెస్ ఫోరమ్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక వినియోగదారులు తమ సమస్యలను ముందుగా మీ ప్రాంత పరిధిలోని విద్యుత్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్ స్థాయి గల సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. సంస్థ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి అవలంబించిన సందర్భాలలో వినియోగదారులు సమస్యలను న్యాయస్థానం దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని తెలియజేశారు. విద్యుత్ మీటర్ల లోపాలు, కొత్త విద్యుత్ సర్వీసులు, మీటర్లు కాలిపోవుట, అదనపు లోడు మంజూరు, లోపల సరి చేయుట విద్యుత్ వినియోగదారుల బిల్లులలో లోపాలు సరి చేయుట వంటి ఫిర్యాదులపై వెంటనే విద్యుత్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక,స్వతంత్ర సభ్యులు ఎస్.సుబ్బారావు, ఎన్.మురళీకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్, జె.ఇ, ఏఇ సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ హరీష్ బాలయోగి



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

ఢిల్లీ పార్లమెంట్ సి బ్లాక్ లో జరిగిన కార్మిక, జౌళి మరియు నైపుణ్యాభివృద్ధి సంస్థ పార్లమెంటరీ కమిటీ సమావేశంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలతో పాటుగా ట్రేడ్ యూనియన్ లు లేవనెత్తిన అంశాల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రిత్వ శాఖను కోరినట్లు ఎంపీ హరీష్ తెలిపారు.

## వ్యవసాయంపై రైతులకు మెలకువలు



ప్రజాభూమి ప్రతినిధి–యు.కొత్తపల్లి

వ్యవసాయంపై రైతులకు మెలుకులు నేర్చుకునేందుకు 14 వారాలు రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి జోగిరాజు తెలిపారు గురువారం గొర్స గ్రామంలో పొలంబడి క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు మంచి వ్యవసాయ మెలుకువలు, సమగ్ర సంరక్షణలో చీడ పీడలను నియంత్రించే పద్ధతి లు, మంచి విత్తన ఉత్పత్తి సేకరణ వంటి సూచనలను 14 వారాలపాటు నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్ విజయకుమార్, వ్యవసాయ సహాయ సంచాలకులు పి స్వాతి, వ్యవసాయ సిబ్బంది పి భాస్కర్, గంధం సీతయ్య కాపు, ఐ, సుబ్రహ్మణ్యం, అంజు గీత శ్రీ, రామకృష్ణ వేణి పాల్గొన్నారు.

## శీల జిల్లా ప్రజా పరిషత్ పి.డి మూర్తి జాతీయ స్థాయికి ఎంపిక

### పలువురు అభినందనలు.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

శీల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి.డి. తురంగి నాగ వెంకట రమణ మూర్తి రాష్ట్రస్థాయిలో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ లో తన ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈమేరకు ఈవిషయాన్ని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎన్ ఎల్ ఎన్ మూర్తి తెలియజేశారు. ఈనెల 19 వ తేది బుధవారం విజయవాడ నందు చెన్నపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ రాష్ట్ర స్థాయి ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికల్లో కాజులూరు మండలం శీల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు వ్యాయామ దర్శకుడుగా పనిచేయుచున్న తురంగి నాగ వెంకట రమణ మూర్తి పాల్గొని విశిష్ట ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎపికయ్యారు . ఎంపికైన పి.డి టి.ఎన్.వి.ఆర్ మూర్తి గోవాలో జరగబోయే జాతీయస్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ప్రాతినిధ్యం వహిస్తారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ ఎల్ ఎన్ మూర్తిపేర్కొన్నారు. ఈసంర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన తురంగిని , పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోపాటు ఉపాధ్యాయ బృందం,ఎస్.ఎమ్. సి .చైర్మన్ ఎమ్ దుర్గా శ్రీ, గ్రామ పెద్దలు తదితరులు అభినందించారు.

## అమలాపురం జడ్పీ హైస్కూల్‌కు 150 సంవత్సరాలు. పూర్వ విద్యార్థుల వారోత్సవాలు



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

జడ్ పి హెచ్ స్కూల్ 150 సంవత్సరాల పూర్వ విద్యార్థుల వారోత్సవాలు 22 వ తేదీన జరుగుతాయని ఏం ఎల్ సి కుడుపూడి సూర్య నారాయణ రావు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో పాత్రికేయుల సమావేశం గురువారం జరిగింది. అలాగే మధ్యాహ్నం పూర్వ విద్యార్థుల సమ్మేళనం, చాగంటి కోటేశ్వరరావు, చే ప్రవచనాలు,భారత నాట్యం కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా మంత్రి, ఎమ్మెల్యే లు తదితరులు హాజరైవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మట్టపర్తి నాగేంద్ర, కుడుపూడి త్రినాద్, బచ్చు ప్రభాకర రావు,షకీలా,ముంగర ప్రసాద్,గుత్తుల సుబ్ర హ్మణ్యం, గొవ్వాల నాగరాజు,కుడుపూడి వెంకట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రబీ సీజన్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

## కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

రానున్న రబీ సీజన్లో సాగునీటి పర్యవేక్షణకు, సాగునీరు సమయానికి సరఫరా చేయడానికి గత అనుభవాలను గత రబీ సీజన్లో నీటి ఎద్దడి సమస్యలను ఎదుర్కొన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి సమర్ధవంతమైన సాగునీటిపంపిణీ విధానాలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ బోర్డు సభ్యులకు విన్నవించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు కోనసీమ జిల్లాలో 2025– 26 రబీ సాగునీటి సీజన్లో సరఫరాకు సంబంధించి ఇరిగేషన్ సలహా బోర్డు సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు నీటి సంఘాల సభ్యుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రబీ సీజన్లో జిల్లా వ్యాప్తంగా తూర్పు మధ్య పశ్చిమ డెల్టాలకు సంబంధించి 8,96,507 ఎకరాలలో సాగుకు గాను 93.22 టీఎంసీల నీటి లభ్యత అవసరమన్నారు. ఈ స్థాయిలో నీటి సరఫరాకి సంబంధించి కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. గోదావరి నదిలో ప్రవాహం ద్వారా 9 టీఎంసీలు సీలేరు నుండి 44 టీఎంసీలు పోలవరం ప్రాజెక్టు నీటి నిలవ నుండి 20 టిఎంసిలు సీలేరు బైపాస్ అనుమతితో 20 టీఎంసీలు, వెరసి 93 టీఎంసీలు సేకరించినట్లు తెలిపారు. ఫసలీ 1435 అభివృద్ధి, సాగునీటి సరఫరా విధానాలు, నీటి పంపిణీ సమయం మరియు ప్రాధాన్యతలను సభ్యుల అనుమతితో సమీక్షించారు. శ్రీ వరి మాదిరిగా డైరెక్ట్ షోయింగ్ పద్ధతులను అవలంబించడం ద్వారా సాగునీటిని ఆదా చేయవ చ్చునని ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో కాలువలు క్లోజర్ సమయంలో చేపట్టాల్సిన పనుల కార్యాచరణను సిద్ధం చేసి సకాలంలో చేపట్టాలని ఆదేశించారు రబీ సీజన్లో నీటి ఎద్దడి సమస్యలు ఉత్పన్నమయ్యే చిట్టచివరీ ఆయకట్టుకు ప్రాధాన్యత నివ్వాలని ఆదేశించారు. వారాబంది విధానాన్ని కాలువ చివరి ఆయకట్టు నుండి పై స్థాయి వరకు అమలు చేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు సూచించిన విధంగా కాలువలో జంగిల్ క్లియరెన్స్ పూడికతీత పనులకు మరియు షట్టర్ గేట్లు మరమ్మత్తు పనులకు ప్రాముఖ్య తనివ్వాలన్నారు 53 కోట్ల తో ప్రతిపాదించిన 400 పనులలో 400 పనులను సకాలంలో చేపట్టి పూర్తి చేయాలన్నారు. లస్కర్లు నియమాకం జల వనరుల శాఖ ఇంజనీర్లతో సాగునీటి పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తూ ఎక్కడ నీటి ఎద్దడి సమస్యలు ఉత్పన్నం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. 2026 ఏప్రిల్ 15 తేదీ వరకు రబీ సీజన్ కు సాగునీటి సరఫరా ఉంటుందని జూన్ 1 నుండి ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుందన్నారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ గోదావరి సీలేరు డెడ్ స్టోరేజ్ వాటర్ స్థాయిలను మరల పునః పరిశీలించాలని కోరారు లేని పక్షంలో సాగు నీటి ఎద్దడి సమస్యలు పునరావృతం అవుతా యని సూచించారు. రైతాంగానికి ఎరువుల కొరత లేకుండా సీజన్లో అందజేయాలన్నారు ఎమ్మెల్సీ పేరావత్తుల రాజశేఖరం ప్రసంగిస్తూ క్లోజర్ పనులు నిర్దేశిత కాల వ్యవధిలో చేపడుతూ ఆ యొక్క పనుల ఉపయోగాలు చిట్ట చివరి రైతు వరకు చేరేలా కృషి చేయాలన్నారు. హడావిడిగా పనులు చేయటం వల్ల ఆశించిన ప్రయోజనాలు దక్కవని సూచించారు. ప్రభుత్వ విప్పు దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ కోనసీమ జిల్లా ఆటు పోట్లు సంబం ధించిన ప్రాంతమని పంటలు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత బోర్డు సభ్యు లందరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ప్రసంగిస్తూ జలవనుల శాఖ ఉన్న వనరులను సమర్థవం తంగా వినియోగం లోనికి తెస్తే రైతాంగానికి మేలు చేకూరుతుందన్నారు. ఖరీఫ్ పంటలు మునిగిపోకుండా రబీ సీజన్ పంటలు ఎండిపోకుండా ఉండేందుకు డెల్టా ఆధునీకరణ పనులు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సూచించారు. తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు సునీల్ కుమార్ ప్రసంగిస్తూ శిథి లావస్థకు చేరిన 9 లాకులను ఆధునికరించాలని లస్కర్లు సిబ్బంది క్వార్టర్లలో కనీస వసతులు కల్పించాలన్నారు. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ప్రసంగిస్తూ లస్కర్ల వేతనాలు పెంచడంతోపాటు నెల నెల అందించాలని కోరారు సెంట్రల్ డెల్టా అధ్యక్షుడు గుబ్బల శ్రీనివాస్ మాట్లాడుతూ క్రాస్ బండ్లు వేసేందుకు నిధులు కేటా యించాలని వారా బందీ విధానం పక్కాగా నిర్వహించాలని కోరారు అలాగే గోదావరి బ్యారేజీ నుంచి రైతులకు తగిన మోతాదులో సాగునీటి అందుబాటు కు చర్యలు తీసుకోవాలని కోరారు ప్రత్యేకంగా తక్కువ నీటి ప్రాంతాలలో నీటి సరఫరా పెంచేందుకు ఆధునిక నీరు పంపిణీ పద్ధతులు, క్రాస్ బండ్ల ద్వారా నీరు అందించడం మొదలైన చర్యలను ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ విధానాలు రబీ 2025–26 పంట సీజన్ కోసం సాగునీటి సరఫరా నియంత్రణకు అనుగుణం ఉండాలని బోర్డు సభ్యులు తీర్మానించారు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రసంగిస్తూ రబీ సీజన్లో సాగునీటి నిల్వలు, నీటి వసతులను సమగ్రంగా పర్యవేక్షిస్తూ సాగునీటి పంపిణీ ఆయకట్టు అంతటికీ సమగ్రంగా అందించాలన్నారు. గోదావరి బ్యారేజీ నుంచి సరైన నీటి విడుదలతో రబీ పంటల నీటి అవసరాలు నెరవేర్చాలన్నారు. అదేవిధంగా మురుగ కాలువలలో క్రాస్ బండ్లు వేసి తగిన మోతాదులో నీటిని సరఫరా చేయడం మరియు, ఆధునిక ఇరిగేషన్ పద్ధతులను ఉపయోగించి నీటి సద్వినియోగంచేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి డిఆర్ఓ కే. మాధవి జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు జలవనుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ కే గోపినాథ్, నీటి వినియోగ దారుల సంఘాల ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

## టీడీపీ యువ నేత సందా రాఘవ జన్మదిన వేడుకలు !
### అనాధ ఆశ్రమం లో అన్నదానం

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం టీడీపీ యువ నేత సందా రాఘవ పుట్టినరోజు సందర్భంగా గురువారం రాఘవ అభిమానులు పలువురు సేవా కార్యక్రమాలు చేపట్టారు. కొత్త పేట ఉషోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎదురు ఉచిత నేత్ర వైద్య శిబిరం రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. పేదలకు అన్నదానం కార్యక్రమం కూడా చేపట్టారు. గొట్లూరు అనాధ ఆశ్రమంలో కదిరి గేటు ఆనంద్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గోగుల ఆనంద్, నవీన్, రాజు,భాషహాజీ వలి, రాజు, జగదీష్, శివ,యస్వంత్, కార్తీక్,తదితరులు సందా రాఘవ అభిమానులు పలువురు పాల్గొని అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఆశ్రమం ఫౌండర్ ఎల్. పి. చంద్ర దాతలకు కృతజ్ఞతలుతెలిపారు. సందా రాఘవకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు కే. బసవన్నపల్లి విద్యార్థులు
### -అభినందించిన హెచ్ఎం పిడిలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండల పరిధిలోని కే. బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి అండర్-14 సాఫ్ట్ బాల్, బేస్ బాల్ పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేహెచ్ రవీంద్రారెడ్డి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సురేష్ కుమార్, వైఎన్ అరుణ తెలిపారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనంతపురం ఆర్.డి.టి. క్రీడా మైదానంలో జరిగిన జిల్లా స్థాయి ఎంపికలో పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. మ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన 9వ తరగతి విద్యార్థి ఏ.ప్రవీణ్ ఈనెల 21 నుండి 23 వరకు పులివెందులలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు చెప్పారు. అదేవిధంగా అండర్ -14 బేస్ బాల్ పోటీలకు ఎనిమిదవ తరగతి విద్యార్థిని బి.పవిత్ర త్వరలో మదనపల్లెలో నందు జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ ప్రదర్శించడానికి గ్రామ ప్రజలు, పూర్వ విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు అందించినటువంటి సహాయ సహకారాలను కొనియాడారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇరువురు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులతో పాటు ఫిజికల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు అభినందించారు.

## కేరళలో రాష్ట్ర ఉన్నత విద్యా పరిశీలనకు ఎన్.ఎస్.పి.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




కేరళ రాష్ట్రంలో ఉన్నత విద్యారంగంలో అభివృద్ధి, సంస్కరణల తీరుతెన్నులు అధ్యయనం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆరుగురు సభ్యులతో కూడిన బృందాన్ని నియమించింది. ఈ బృందంలో హిందూపురం ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. యం. ప్రగతి కూడా పాల్గొంటున్నారు. ఈ బృందం శుక్రవారం నుండి ఈ నెల 27వ తేదీ వరకు కేరళ రాష్ట్రంలో పర్యటించనుంది. ఈ బృందం కేరళ రాష్ట్రంలోని కళాశాల విద్య డైరెక్టరేట్, ఉన్నత విద్యా మండలి, అధునాతన నైపుణ్యాల సముపార్జన కార్యక్రమం (ఎ.ఎస్.ఎ.పి.) స్కిల్ పార్క్, ప్రవేశ పరీక్షల కమిషనరేట్ (సి.ఇ.ఇ.), రాష్ట్రీయ ఉచ్చతర శిక్షా అభియాన్ - రూసా వంటి రాష్ట్ర ఉన్నత విద్యా విభాగాలతో పాటు, నాక్, ఎన్.ఐ.ఆర్.ఎఫ్. ల ద్వారా ఉత్తమ ర్యాంకింగ్ పొందిన కొన్ని కళాశాలలను పరిశీలించి, ఆయా విభాగాల అధికారులతోను, కళాశాలల మేనేజ్ మెంట్, విద్యావేత్తలతో సంభాషించి, అక్కడి సంస్కరణలను అధ్యయనం చేస్తారు. ఆరు మంది సభ్యులున్న ఈ బృందంలో రాయలసీమ నుంచి కేవలం ఇద్దరు మాత్రమే పాల్గొంటున్నారు. డా. ప్రగతి తో పాటు, పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కూడా పాల్గొంటున్నారు.

## వైకాపా కార్యకర్తలను పరామర్శించిన దీపిక

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండలం చలివెందుల గ్రామపంచాయతీ రాచపల్లిలో వివిధ అనారోగ్యాలతో బాధపడుతున్న వైకాపా కార్యకర్తలను గురువారం ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి పరామర్శించారు. గ్రామానికి చెందిన వైయస్సార్సీపీ కార్యకర్త వెంకటకృష్ణ రెడ్డి కాలేయ వ్యాధితో ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులతో అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వైయస్ఆర్సీపీ కార్యకర్త ఎం.రామకృష్ణా రెడ్డి చక్కెర వ్యాధితో బాధ పడుతుండడంతో ఇటీవలే కాలికి శస్త్ర చికిత్స జరగడంతో ఆయన ఇంటికి వెళ్లి దీపిక పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. దీనికి తోడు వైయస్సార్సీపి వార్డు మెంబర్ కురుబ నాగి రెడ్డి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నడంతో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాము, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అమానుల్లా, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, వైస్ ఎంపీపీ రఘునాథ్ రెడ్డి స్థానిక నాయకులు వేణుగోపాల్ రెడ్డి ,ఈడిగ నరేష్ గౌడ్, రవీంద్ర రెడ్డి బాబుల్లి, జంగాలపల్లి రవి, అమర్నాథ్ రెడ్డి, హరికృష్ణ రెడ్డి, నరసారెడ్డి, ఎం సూర్యనారాయణ రెడ్డి, పోతిరెడ్డి, రామంజి, అజయ్, జై రంగప్ప, రామకృష్ణప్ప, నవీన్, చంద్రశేఖర్ బి, దాదా పీర్, సద్దాం, వెంకటరామిరెడ్డి, పడమట రామకృష్ణ, గాయత్రి రామాంజనేయరెడ్డి, తూమకుంట తిమ్మరాయప్ప తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుత్తిలో బిజెపిలో పలువురు చేరిక

ప్రజాభూమి ప్రతినిధి గుంతకల్లు (గుత్తి):



గుంతకల్లు నియోజకవర్గం,గుత్తిలో భారతీయ జనతా పార్టీ (బిజెపి)లో పలువురు చేరారు. ఆ పార్టీ గుత్తి పట్టణ, మండల శాఖ పట్టణ అధ్యక్షుడు బీసీ వెంకప్ప, మండల అధ్యక్షులు పి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పార్టీలో నూతన సభ్యుల చేరిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్, గుత్తి మండల ఇంచార్జి పీ.వీ.ప్రతాప రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి పూర్వం నుండి ఒక చరిత్ర కలిగిన పార్టీ అన్నారు. అలాగే క్రమశిక్షణ కలిగిన పార్టీ అని కూడా పేర్కొన్నారు. ఈ పార్టీలో సభ్యత్వం కలిగి ఉన్న సభ్యుడు ఎంతో క్రమశిక్షణతో మెలుగుతారన్నారు. ఈ పార్టీలో కొనసాగిన సామాన్య కార్యకర్తలు కష్టపడి పనిచేసి ఉన్నత పదవులను అలంకరించిన వారు ఎందరో ఉన్నారన్నారు.అలాంటి విలువలు కలిగిన ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో బిజెపి పార్టీ దేశంలో రోజురోజుకూ బలపడుతోందన్నారు. ఆయన అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.అందుకే ప్రపంచం యావత్తు చూపు భారత్ పైనే నిలిచిందన్నారు. పార్టీలో నూతనంగా చేరిన వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తాము చేరామన్నారు. అలాగే గుత్తి మండలంలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. నూతనంగా చేరిన వారిలో యాగంటి రాజశేఖర్ రెడ్డి, మహేష్ ( గుత్తి టౌన్), వై. రంగారెడ్డి, ఆది నారాయణ(బేతాపల్లి, అజయ్(మాముదూరు), పవన్ కుమార్(తురకపల్లి), మీ పెద్ద రంగయ్య(లచ్చానపల్లి), వేణుగోపాల్(చెట్నేపల్లి), తిరుపాలు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.వీరికి బిజెపి లీగల్ సెల్ కన్వీనర్, గుత్తి మండల ఇంచార్జి పి.వి. ప్రతాప్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తెగదొడ్డి తిమ్మారెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ సి.వెంకటేష్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.వి. రంగరాజు, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బావిగడ్డ ఓబులయ్య, మాజీ జిల్లా చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు మనోహర్, మాజీ పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ, సీనియర్ నాయకులు లక్ష్మయ్య, మహిళా నాయకురాలు కందుల హేమలత, మాజీ యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు బండి జనార్ధన్, సీనియర్ నాయకుడు కరీం, కిసాన్ మోర్చా మాజీ మండలాధ్యక్షుడు రంగస్వామి రెడ్డి, ఆదినారాయణ, చిన్న ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి నూర్ హసన్ బాష, ప్రేమ్ కుమార్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి
### -విద్యాశాఖ అధికారులకు విన్నవించిన ఎంటిఎఫ్ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు గురువారం మండల విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ, హిందూపురం పురపాలక సంఘంలో ఉపాధ్యాయుల సమస్యలు, పాఠశాల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించాలన్నారు. హిందూపురం పురపాలక సంఘంలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేధిస్తోందని పేర్కొన్నారు. మోడల్ ప్రైమరీ స్కూల్ గా ఉన్నతీకరించబడిన ఉర్దూ, తెలుగు ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతను ప్రభుత్వం నిర్ణయించినట్లు అవసరమైన సంఖ్యలో విద్యా వాలంటీర్లను ముంజూరు చేయాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని ఎనిమిది ఉన్నత పాఠశాలలో నెలకొన్న సబ్జెక్ట్ టీచర్ల కొరతను, వ్యాయామ ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి తోడు 2025 సంవత్సరంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన వారందరికీ ఇంక్రిమెంట్లను మంజూరు చేయాలన్నారు. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారులు గంగప్ప, ప్రసన్న లక్ష్మలకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంటీఎఫ్ హిందూపురం శాఖ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు జనార్ధన్, బాలకృష్ణ, పట్టణ కార్యవర్గ సభ్యులు మురళి కృష్ణ, జగదీశ్ లు పాల్గొన్నారు.

## పుట్టపర్తి శత జయంతి ఉత్సవాల్లో భాగస్వామిని కావడం పూర్వ జన్మ సుకృతం :- మంత్రి కందుల దుర్గేష్

### పుట్టపర్తికి విచ్చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఘన స్వాగతం పలికిన మంత్రి కందుల దుర్గేష్, సహచర మంత్రులు

పుట్టపర్తి ప్రజా భూమి ప్రతినిధి





పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయి బాబ శత జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించే క్రతువులో మంత్రి కందుల దుర్గేష్ భాగస్వామి అయ్యారు. ఏపీ ప్రభుత్వం సత్యసాయి శత జయంతి ఉత్సవాల పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన కమిటీలో మంత్రి కందుల దుర్గేష్ సభ్యుడు కావడంతో పరిశీలన బాధ్యతలు చేపట్టి భక్తులకు అందుతున్న ఏర్పాట్లను సహచర మంత్రులతో కలిసి స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా 23వ తేదీ వరకు పుట్టపర్తిలోనే ఉండి భక్తులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించనున్నారు. మానవాళిలో అధ్యాత్మికత, శాంతి, సమాజసేవను పెంపొందించేందుకు శ్రీ సత్యసాయి చేసిన ప్రయత్నాలను భావితరాలకు అందించే కార్యక్రమంలో పాలు పంచుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ కు శాంతి భవన్ లో సహచర మంత్రులు ఎస్. సవిత, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్ లు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,పరిటాల సునీత, స్థానిక ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం మంత్రులంతా కలిసి సత్యసాయి బాబ శత జయంతి ఉత్సవాలకు పుట్టపర్తికి విచ్చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం పలికారు. అనంతరం దగ్గరుండి వేడుకల ప్రత్యేకతను వివరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ మంత్రి కందుల దుర్గేష్ ను ఆప్యాయంగా పలకరించి సంభాషించుకున్నారు. అదే విధంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంత్రి దుర్గేష్ ను కోరి వినతి పత్రం అందించారు. దారిలో వెళుతుండగా పెదపల్లి గ్రామంలో అయ్యప్ప భక్తులు మంత్రి దుర్గేష్ ను కలిసి ఘనంగా సత్కరించారు.

## 50 మంది రక్తదానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



టిప్పు సుల్తాన్ జయంతోత్సవాల సందర్భంగా తలసీమియా చిన్నారుల కోసం గురువారం 50 మంది యువకులు రక్తదానం చేశారు. స్వాతంత్ర్యం కోసం అశువులు బాసిన వీరుల్లో ఒక్కడైన టిప్పు సుల్తాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని షహీద్ టిప్పు సుల్తాన్ అభిమానులు గుడ్డం ఆటోస్టాండు, రిలయన్స్, ఆర్టీసీ కాలనీ, శాంతినగర్, త్యాగరాజనగర్ పరిసర ప్రాంత యువకులు కులమతాలకు అతీతంగా రక్తదానం చేశారు. రిలయన్స్ పెట్రోల్ బంక్ సర్కిల్ లో టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు కె .యం.ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మహావీరుడు టిప్పు సుల్తాన్ మత సామరస్యం, పరమత సహనం, సోదరభావం, దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశ సుస్థిరత కోసం పాటు పడ్డారని పేర్కొన్నారు. అలాంటి గొప్ప వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని కుల మతాలకతీతంగా దేశ అభివృద్ధి కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో రక్తం అందక తలసీమియా చిన్నారులు, ప్రసవాలకు వచ్చిన మహిళలు, శస్త్ర చికిత్సలకు, రక్తహీనతకు అత్యవసర సమయాల్లో రక్తం అందక లక్షలాది మంది మరణిస్తున్నారని, ఇస్లాం సందేశం ఒక మానవుడిని కాపాడితే సమస్త మానవాళి ని కాపాడినట్లేనని తెలిపారు. దేశంలో బాధితుల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత మనయువకుల మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా ముక్తియార్ అహ్మద్ బాఖ్వీ, జామియా మసీదు ముతవల్లీ అస్లాం, డిప్యూటీ ముతవల్లీ ఫారూఖ్, డాక్టర్ చరణ్, అన్సార్, అబ్దుల్, బాసిత్, ఎరుకల హక్కుల సంఘం వెంకట రమణ, విశ్రాంత సబ్ ఇన్స్పెక్టర్ ఇక్బాల్, అజ్మతుల్లా, ఉబేదుల్లా హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప, శివమాల స్వాములకు అన్న వితరణ కార్యక్రమం

ప్రజా భూమి, ధర్మవరం





ధర్మవరం పట్టణంలోని అయ్యప్ప మాలధారణ భక్తాదులకు అన్న వితరణ (బిక్ష) కార్యక్రమం నిర్వహిస్తున్నామని బిజెపి జిల్లా కార్యదర్శి డోలా రాజారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పుట్టపర్తి రోడ్ ఉన్న షిరిడి సాయిబాబా దేవాలయము నందు అన్నదాన విత్తరణ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన గురు స్వామి విజయకుమార్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. బిజెపి జిల్లా కార్యదర్శి డోల రాజారెడ్డి రెండు సంవత్సరాలగా అన్నదాన కార్యక్రమాన్ని చేయడం నిజంగా అభినందించదగ్గ విషయం అని తెలిపారు. అయ్యప్ప స్వాములకు, శివమాల దారులకు అన్న వితరణ కార్యక్రమం చేయడం దైవ సేవతో సమానం అని పేర్కొన్నారు. డోల రాజారెడ్డి మాట్లాడుతూ.. అయ్యప్ప, శివమాల స్వాములకు ప్రతిరోజు మధ్యాహ్నం 1 గంట నుండి 2 గంటల వరకు ఈ అన్న వితరణ కార్యక్రమం ఉంటుందని మాలాధారణ వేసిన భక్తాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొదటిరోజు అన్న వితరణ కార్యక్రమానికి దాదాపు 600 మందికి పైగా అయ్యప్ప భక్తుడు పాల్గొన్నారు. అనంతరం ఈఆలయ కమిటీ సభ్యులు డోలా రాజారెడ్డిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సూర్య ప్రకాష్, వీరనారాయణ, నారాయణరెడ్డి, రామలింగయ్య, నాయుడు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాలభైరవుని చెంత భక్తి శ్రద్ధలతో కూష్మాండ దీపోత్సవం

### అమావాస్య గడియల్లో భక్తులచే అభిషేకం, దీపోత్సవం - రెండు రోజుల పాటు పూజలు, భక్తులకు అన్నదానం



ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని శ్రీ స్వయంభు కాలభైరవ స్వామి ఆలయంలో కూష్మాండ దీపోత్సవం వైభవంగా సాగింది. పట్టణంలోని లక్ష్మీ చక్రవర్తి థియేటర్ ఎదురుగా ఉన్నకాలభైరవస్వామి ఆలయంలో అమావాస్య పూజలు రెండు రోజుల పాటు నిర్వహించారు. ధర్మవరం నుంచే కాకుండా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమావాస్య గడియల్లో ఆలయంలో పూజారి ధనుంజయ్ ఆచారి దోష నివారణ పూజలు చేశారు. స్వామివారికి భక్తులచే అభిషేకాలు నిర్వహించారు. ప్రదోష కాలం, అమావాస్య గడియల్లో కూష్మాండ దీపోత్సవాన్ని ప్రారంభించారు. పలు ప్రాంతాల నుంచిభక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి.. దీపోత్సవంలో పాల్గొన్నారు. భైరవుని ఎదుట గుమ్మడికాయపై దీపాలు వెలిగించారు. పూజల అనంతరం హిందూపురంకి చెందిన లోకనాథ్, లావణ్య దంపతులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామి ఎదుట ఉంచి పూజించిన బూడిద గుమ్మడికాయలు ఇంటికి, కొబ్బరి కాయలు ఇంటి లోపల కడితే నర దిష్టి, ఇతర దిష్టి దోషాలు తొలగి.. అంతా మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. అనంతరం కంకణదారణ కార్యక్రమం కూడా జరిగింది. గురువారం ఆలయ పూర్వపు పూజారి శ్రీరాములు ఆచారి శివైక్యం చెందిన రోజు కావడంతో కుంటిమద్ది వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు.

# వీఆర్ఏలకు పే స్కేలు, ప్రమోషన్లు ఇవ్వాలంటూ చిట్వేల్లో ధర్నా

### -తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్,




ప్రజాభూమి ఒంటిమిట్ట:
అన్నమయ్య జిల్లా చిట్వేల్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో వీఆర్ఏలు, గ్రామ సేవకులు తమ సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జరిగిన ఈ ధర్నాకు వీఆర్ఏ జిల్లా గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్. చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు రాష్ట్రంలో దాదాపు 20 వేల మంది వీఆర్ఏలు కేవలం గౌరవ వేతనంతో ప్రభుత్వానికి సేవలు అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో వేతనాలు పెంచుతామని చెప్పి పెంచకపోవడం, పోరాటం చేసి సాధించిన డీఏ 300 రూపాయలు రికవరీ చేయడం దారుణమని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలలైనా వేతనాలు పెంచకపోగా, అదనపు పనులతో వీఆర్ఏలను వేధిస్తున్నారని ఆరోపించారు. పదివేల 500 రూపాయల గౌరవ వేతనంలోనే పెట్రోల్, భోజన ఖర్చులు భరించాల్సి వస్తుందన్నారు తెలంగాణలో అమలు చేస్తున్నట్లుగా పే స్కేలు అమలు చేయాలని, వాచ్మెన్లు, డ్రైవర్లు, అటెండర్లు, జూనియర్ అసిస్టెంట్లు, వీఆర్వో పోస్టులకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏల ప్రమోషన్ కోటాను 20 శాతం నుంచి 70 శాతానికి పెంచాలని కోరారు. మదనపల్లిలో ప్రమోషన్లు ఇవ్వగా, రాజంపేట డివిజన్లో హామీ ఇచ్చినా అమలు చేయలేదని గుర్తు చేశారు. నామినేలుగా పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు వీఆర్ఏ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొరముట్ల సుధాకర్ మాట్లాడుతూ, పార్ట్టైమ్ ఉద్యోగులైన వీఆర్ఏలపై పూర్తి కాలం పనిభారం మోపడం అన్యాయమని, అదనపు పనులకు అదనపు వేతనం ఇవ్వాలని కోరారు. ద్రవ్యోల్బణం దృష్ట్యా వేతనాలు పెంచడంతో పాటు అర్హులకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# పులివెందుల ప్రజలు పిల్లులో,పులులో మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తా చూపిస్తాం

- ఊసరవెల్లులు నిన్ను చూసి సిగ్గు పడుతున్నాయి
- ఆదినారాయణ రెడ్డి అవినాష్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయి నీకు లేదు
- దందాలకు,కమిషన్లకు కక్కుర్తి పడే నీవు వైఎస్ కుటుంబం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది
- ఆదినారాయణ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి : వైకాపా నాయకులు



ప్రజాభూమి,పులివెందుల
ఆదినారాయణ రెడ్డి నీవు పులివెందుల పేర్లు తలుచుకుంటేనే వణుకు పుట్టేలా చేస్తామని, పులివెందుల ప్రజలు పిల్లులో, పులులో వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో చూపిస్తామని, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, సింహాద్రిపురం మండలం ప్రధాన కార్యదర్శి రుషికేశవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకం నీల వర్ధన్ రెడ్డి, హేమాద్రి రెడ్డి, శేఖర్ రెడ్డి లు అన్నారు. గురువారం జగన్ క్యాంపు కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదినారా యణ రెడ్డి అవినాష్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయి నీకు లేదని, పులివెందుల ప్రజలు పిల్లులో, పులులో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో నీకే తెలుస్తుంది అని వారన్నారు.రాష్ట్రం లో ఎన్ని రాజకీయ పార్టీలు ఉంటే అన్ని పార్టీల కండువాలు మార్చిన ఊసరవెల్లివి నువ్వు అవినాష్ రెడ్డి గురించి మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు. నీకు రాజకీయ బిక్ష పెట్టింది వైయస్ కుటుంబమే అని వారు గుర్తు చేశారు. గుండ్లకుంట శివారెడ్డికి భయపడి సొంత ఊరులోకి పోలేని పరిస్థితులలో పులివెందుల ప్రజలను నీకు తోడుగా పంపించినది వైయస్ కుటుంబం కాదా, అది నీకు గుర్తు లేదా అన్నారు. నువ్వు ఎక్కడో ఉద్యోగం చేసుకునే వ్యక్తిని నీకు ఎమ్మెల్యే టికెట్ ఇప్పించినది వైఎస్ కుటుంబం కాదా అన్నారు. అలాంటి వైఎస్ కుటుం బాన్ని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు.నువ్వు సూది నారాయణవా లేక సుత్తి నారాయణవా అనేది నీ ఇంట్లో వాళ్ళనే అడుగు, భూపేష్ కు ఇచ్చే విలువ కూటమి ప్రభుత్వం నీకు ఇవ్వడం లేదనే ఫ్రస్టేషన్ లో పిచ్చి పట్టి కారు కూతలు కూస్తున్నావు అని వారన్నారు.వై.యస్. భారతి గురించి పదేపదే విషపు కూతలుకూస్తే చరిత్ర హీనుడిగా అయిపో తావు అని వారు అన్నారు. ఆదినారాయణ రెడ్డి తస్మాత్ జాగ్రత్త ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకొని మాట్లాడాలి అన్నారు.ఆర్టీపీపీ, ఫ్లయాష్, అదానీ, సెయిల్ కంపెనీలలో మోటార్లు, జనరేటర్ దొంగతనాలు, తాళ్ళ ప్రొద్దటూరు లో పోలీస్ స్టేషన్ కు కేటాయించిన కోట్లవిలువ చేసే స్థలాన్ని కబ్జా చేయడం పలు సిమెంట్ ఫ్యాక్టరీ లలో, కాంట్రాక్టర్ ల దగ్గర నువ్వు, నీ అనుచరులు దందాలకు, కమిషన్ ల కోసం కక్కుర్తి పడి దాడులు చేసే నీకు అవినాష్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత ఉందా అని వారు ప్రశ్నించారు.పులివెందుల ప్రజల గురించి పులివెందుల ప్రాంతం గురించి పదే పదే హేళనగా మాట్లాడే నువ్వు మొన్న ర్యాలీ కి వచ్చిన జనాన్ని చూసి భయం తో పులివెందుల వాళ్ళు మంచి వాళ్ళు గొప్పవాళ్ళు అంటూ యూ టర్న్ రాజకీయా లు చేస్తున్నావ్ అన్నారు.వైయస్ కుటుంబం పులివెందుల ప్రజలు వేరు వేరు కాదు, నీకు దమ్ము లేకనే పులివెందుల ప్రజలను బూత్ ల్లోకి రాకుండా ప్రజల ఓట్లు దొంగలించి జెడ్పీ గెలిచామని సంబరా ల కంటే రాష్ట్ర స్థాయిలో ఇలాంటి గెలుపు ఎందుక ని అవమానాలు ఎదుర్కొంటున్నారన్నారు.వచ్చే ఎన్నికల్లో పులివెందుల ప్రజలు మీకు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ చూసి పులివెందుల లో అడుగు పెట్టడమే కాదు పులివెందుల పేరు ఎత్తాలన్న భయపడే విధంగా గుణపాఠం కచ్చితంగా చెప్తాము అన్నారు. ఇప్పటికైనా ఆదినారాయణ రెడ్డి నీవు నోరు అదు పులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిబిఆర్ నుండి కుడి, ఎడమ కాలువలకు దిగువ వరకు నీళ్లు వదలాలి

### పంటలు ఎండగాలి పోయాక నీళ్లు వదులుతారా

### వెంటనే కాలవలకు నీళ్లు వదలాలి -వైకాపా నాయకులు



ప్రజాభూమి,పులివెందుల
సిబిఆర్ నుండి రైతులకు కుడి, ఎడమ కాలువలకు నీళ్లు వదలాలని, వర్షాలు లేక పంటలు ఎండగాలి పోతున్నాయని, ఇప్పటికే ఉద్దిపంట పూర్తిగా దెబ్బ తినిందని వైకాపానాయకులు మాజీ చైర్మన్ రసూల్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి , నీలకంఠేశ్వర్ రెడ్డి, గంగిరెడ్డి, యల్లారెడ్డి, రఘురాం రెడ్డి లు అన్నారు. ఈ సందర్భంగా వారు గురువారం విలేకరులతో మాట్లాడుతూ సిబిఆర్ నుండి కుడి ఎడమ కాలువలకు వెంటనే ప్రభుత్వం నీళ్లు వదలాలని వారు డిమాండ్ చేశారు. అతివృ ష్టి అనావృష్టి వలన పంటలు పండినప్పటికీ గిట్టు బాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పుడున్న పంటలకు నీళ్లు తక్కువై పంటలు వాడు దశలో ఉన్నాయనిసిబిఆర్ నుండి కుడి ఎడమ కాలవలకు నీళ్లు వదలాలన్నారు. రెండు సంవత్సరాల నుండి పంటలు పడక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు అన్నారు. వెంటనే పి బి సి అధికారులు వెంటనే స్పందించి కాలవలకు నీళ్లు విడుదల చేయాలన్నారు.

## అతివేగంతో అదుపుతప్పి లారీ బోల్తా

### - డ్రైవర్ కు స్వల్ప గాయాలు




ప్రజా భూమి తొండూరు:
తొండూరు మండలం మల్లేల గ్రామం సమీపంలో గురువారం సాయంత్రం సిమెంట్ టాంకర్ లారీ బోల్తా పడిన ఘటన చోటు చేసుకున్నది. యర్రగుంట్ల నుంచి బెంగళూరుకు సిమెంట్ తీసుకెళ్తున్న లారీ, మలుపు వద్ద అధిక వేగంతో రావడం వల్ల నియంత్రణ కోల్పోయింది. దీంతో లారీ రోడ్డుపక్కకు ఒరిగి బోల్తా పడింది. ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. తోటి వాహన డ్రైవర్లు సహాయం చేసి అతడిని తక్షణమే పులివెందుల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. లారీ బోల్తా కారణంగా కొంతసేపు రాకపోకలకు అంతరాయం కలిగింది. అయితే పోలీసులు, గ్రామస్థుల సహకారంతో ట్రాఫిక్ సజావుగా కొనసాగేలా చర్యలు తీసుకున్నారు. గ్రామస్థులు మాట్లాడుతూ, రహదారి మలుపుల వద్ద లారీలు అతివేగంగా దూసుకెళ్లడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలు నెమ్మదిగా నడిచేలా చర్యలు తీసుకోవాలని, వేగనియంత్రణ కోసం అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సెల్ ఫోన్ వాడకం వద్దు.. చదువుకోవడం ముద్దు-సెల్ ఫోన్ వాడకంతో ఎన్నో అనర్థాలు

### -అర్బన్ సీఐ సీతారాం రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల
విద్యార్థులు సెల్ ఫోన్ వాడకంపై దృష్టి సారించకుండా చదువు కోవడంపై దృష్టి సాధించాలని అర్బన్ సీఐ సీతారామిరెడ్డి విద్యా ర్థులకు సూచించారు. గురువారం స్థానిక జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు సెల్ ఫోన్ వాడకం, సైబర్ నేరాలు, గుడ్ బ్యాడ్ టచ్, ఇన్ స్టా గ్రామ్ లపై కలిగే నష్టాలపై సీఐ సీతారామిరెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఇటీవల కాలం లో సైబర్ నేరాలు ఎక్కువయ్యాయన్నారు. అపరి చితులు మొబైల్ ఫోన్లకు లింకులు పంపుతారని ఆ లింకులు ఓపెన్ చేస్తే ఖాతాలోని డబ్బును మాయం చేస్తారన్నారు.అలాగే తెలియని వ్యక్తులకు దూరం గా ఉండాలన్నారు. పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడితే అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తా మని వివరించారు. ముఖ్యంగా సెల్ ఫోన్ ఎన్నో అనర్థాలకు దారితీస్తుందన్నారు. కావున సెల్ ఫోన్ పక్కన పెట్టి చదువుపై దృష్టి సారించాలని ఆయన విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమం లో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి



ప్రజాభూమి పోరుమామిళ్ల :
కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్. క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు పాఠశాలకు చెందిన ఎ. వెంకటేష్ ప్రథమ స్థానంలో , సాయి నరసింహ ద్వితీయ స్థానం లో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో భాగంగా నిర్వహించిన అండర్ - 17 విభాగంలో డిస్కస్ త్రో లలో ప్రథమ,ద్వితీయ స్థానంలో నిలిచారు. రాష్ట్ర స్థాయి క్రీడలకు తమ విద్యార్థి ఎంపిక అవ్వడం గర్వకారణం అని పాఠశాల కరెస్పాండెంట్ డా.ఆర్ .వి.రామకృష్ణ తెలిపారు. అదే విధంగా విద్యార్థులు తరగతి గదిలో మాత్రమే కాకుండా క్రీడా రంగంలో కూడా తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు యాజమాన్యం ఎల్లప్పుడూ ఆకాంక్షిస్తూ ఉంటుందని ఆయన తెలిపారు.పాఠశాల ప్రిన్సిపల్ కళ్యాణి స్కూల్ ఇంచార్జ్ కె. కేశవరాయుడు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడలలో కూడా మరింత ఉత్సాహంతోతమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రేరేపించారు.

## జీవితంపై విరక్తి కలిగి ఉరి వేసుకొని మహిళ మృతి



ప్రజాభూమి,పులివెందుల
జీవితంపై విరక్తి కలిగి షేక్ పర్వీన్ (37) అనే మహిళ ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన పులివెందులలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు పులివెందులకు చెందిన పర్వీన్ కు టిప్పు సుల్తాన్ అనే వ్యక్తితో నాలుగు సంవత్సరాల క్రితం వివాహమైంది.వీరు హైదరా బాదులో కాపురం ఉంటున్నారు.పర్వీన్ సాఫ్ట్వేర్ ఇంజనీరుగా విధులు నిర్వహించేది. పర్వీన్ ఆరో గ్య సమస్యలతో బాధపడుతూ ఉండేది. అయితే పర్వీన్ తన భర్త టిప్పు సుల్తాన్ తో మనస్పర్ధలతో రెండు రోజుల క్రితం జేఎన్టీయూలో విధులు నిర్వహి స్తూ, కళాశాల క్వార్టర్స్ లో ఉన్న తన సోదరి తాజ్ ఇంటికి వచ్చింది. ఒకపక్క ఆరోగ్య సమస్యలు మరోపక్క భర్తతో మనస్పర్ధలు ఉండడంతో జీవితం పై విరక్తి కలిగి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందింది. విధులు ముగించుకొని ఇంటికి వచ్చిన తన సోదరి ఎంత సేపటికి తలుపు తీయకపోవడంతో చుట్టుపక్కల ఉన్న వాళ్ల సహాయంతో తలుపులు బద్దలు కొట్టి చూడగా పర్వీన్ అప్పటికే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న సీఐ సీతారామిరెడ్డి ఎస్ఐ సుబహాన్ లు సంఘట నా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై తాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణాపై అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు



ప్రజా భూమి ఒంటిమిట్ట:
రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణాల కోసం పెన్నా పరివాహ ప్రాంతాల ప్రజలకు మాత్రమే ఉచిత ఇసుక రవాణా అనుమతి ఇచ్చిన నేపథ్యంలో, ఉచితం ముసుగులో అక్రమాలు పెరగుతున్నాయి. సిద్ధవటం మండలంలోని మాచుపల్లి, కడపాయపల్లె గ్రామాల పెన్నా నది నుంచి ప్రతిరోజూ ట్రాక్టర్ల ద్వారా కడపకు ఇసుకను అక్రమంగా తరలించి, ఒక్కో ట్రాక్టర్ను 5 వేల రూపాయలకు విక్రయిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. రైతుల పొలాల వద్ద ఇసుక గోతులు తవ్వడం వల్ల పంటలు దెబ్బతింటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒంటిమిట్ట సీఐ నరసింహ రాజు స్పందిస్తూ, గృహ అవసరాలకు మాత్రమే ఇసుక వినియోగించుకోవాలని, కడపకు అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. బండికొన రహదారిపై ప్రత్యేక తనిఖీలు చేపట్టి అక్రమ రవాణా జరిగితే ట్రాక్టర్లను స్వాధీనం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన ఒంటిమిట్ట సీఐ నరసింహారాజు



ప్రజా భూమి ఒంటిమిట్ట:
అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణంలో గురువారం జరిగిన మర్యాదపూర్వక భేటీలో ఒంటిమిట్ట మండల నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరసింహారాజు గారు, తెదేపా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు మరియు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజుని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.సీఐ నరసింహారాజు చమర్తి జగన్ మోహన్ రాజును ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మండల పరిధిలో శాంతి భద్రతల పరిస్థితులు, నేర నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కారం గురించి ఇద్దరు చర్చించారు. ప్రజల భద్రత, చట్టవ్యవస్థ కాపాడడంలో పోలీసులు తీసుకుంటున్న చర్యలను సీఐ వివరించగా, అవసరమైన సహకారం అందిస్తామని ఇంచార్జ్ హామీ ఇచ్చినట్లు తెలిసింది.

## నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని అధికారులు



ప్రజాభూమి,పులివెందుల
మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని రాఘవేంద్ర స్వామి గుడి సమీపంలోని కాలనీలో నీరు సక్రమంగా సరఫరా కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. గత 20 రోజులుగా నీరు సక్రమంగా సరఫరా కాలేదని, నీ రు ఎప్పుడు విడుదల చేస్తారో తెలియడం లేదన్నారు. నీటి కోసం పనులు మానుకోవాల్సి వస్తోందన్నారు. మూడు నాలుగు రోజులకు ఒక సారి అర్ధరాత్రి వేలల్లో నీరు సరఫరా చేసినా సక్రమంగా నీరు అందడం లేదన్నారు. నీటి కోసం రాత్రులు మేలుకోవాల్సి వస్తుందని, అయినా నీరు అందడం లేదన్నారు. ఈ విషయాన్ని మా వార్డు కౌన్సిలర్ కు, నీటిని సరఫరా చేసే సిబ్బందికి తెలిపినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మా కాలనీకి నీరు సక్రమంగా అందేలా చూడాలన్నారు.

## వ్యాసరచన పోటీల్లో ఉషాకిరణ్ హైస్కూల్ ప్రతిభ - కరస్పాండెంట్ బిఎస్. రమణా రెడ్డి హర్షం



ప్రజాభూమి, వేంపల్లె
భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చూపారు. దీంతో కరెస్పాండెంట్ బిఎస్.రమణా రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మండల స్థాయిలో మహమ్మద్ ఇంతియాజ్, వెంకట ఉష, వెంకట లోహిత, పాఠశాల స్థాయిలో గీతిక, హర్షిత, కౌశిక, దివిజ, నీరజ్ కుమార్ రెడ్డి లు ప్రతిభ కనబరిచారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జ్ఞాపిక, ప్రశంస పత్రాలు అందజేశారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రానించినప్పుడే భవిష్యత్ కి పునాది వేసినట్లేనని కరస్పాండెంట్ అభిప్రాయపడ్డారు.

## వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు- ముగిసిన గ్రంధాలయ వారోత్సవాలు



ప్రజాభూమి, వేంపల్లె
జాతీయ 58వ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేసినట్లు వేంపల్లె శాఖ గ్రంధాలయ అధికారిణి వనజ కుమారి వెల్లడించారు. గురువారం ఆ వారోత్సవాలు ముగింపు సందర్భంగా స్థానిక పంచాయతీ ఈఓ నాగభూషణం రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు స్థానిక గ్రంధాలయాన్ని సద్వినియోగ పరుచుకోవాలని, జ్ఞానాన్ని పెంపోదించుకోవాలని కోరారు. గ్రంధాలయ ద్వారా విజ్ఞానం పెంచుకునేందుకు చక్కటి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సులోచన, చంద్రకళావతి, చంద్ర నాయక్, విశ్రాంత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు



ప్రజాభూమి,పులివెందుల టౌన్
పట్టణంలోని గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పులివెందుల శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల (అహోబిలాపురం)లో విద్యార్థిని, విద్యార్థులు కు నిర్వహించిన వ్యాసరచన పోటీల లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పులివెందుల మండల విద్యా శాఖ అధికారీ -1 చంద్ర శేఖర్ రావు , మండల విద్యా శాఖ అధికారీ -2 రామా నాయుడు లు హాజరై విద్యార్థులు కు గ్రంథాలయాల విశిష్టత గురించి , గ్రంథాలయం యొక్క ఉపయోగాలు గురించి చక్కగా వివరించారు. అనంతరం వ్యాసరచన పోటీలు లో గెలుపొందిన విద్యార్థులు కు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కృష్ణ కిషోర్ రెడ్డి, ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాసుల రెడ్డి, ఉపాధ్యాయులు ప్రసాద్, లక్ష్మి రెడ్డి, అశోక్ , అన్వర్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా పోస్టర్స్ ఆవిష్కరణ

- వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ జాబ్ మేళా పోస్టర్స్ ఆవిష్కరణ
- నవంబర్ 25 వ తేదీన వెంకటగిరిలోని విస్వోదయ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల జాబ్ మేళా

ప్రజాభూమి ప్రతినిధి – వెంకటగిరి:
వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ చేతుల మీదుగా గురువారం జాబ్ మేళా పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆధ్వర్యంలో నవంబర్ 25 వ తేదీన మంగళవారం ఉదయం 8 గంటల నుంచి వెంకటగిరిలోని విస్వోదయ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ హాజరవడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గంలోని యువతి యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువత కోసం, శ్రీ సిటీ, మేనకూరు సెజ్, ఈఎంసి క్లస్టర్, తిరుపతి, చెన్నైలోని 14 బహుళ జాతీయ కంపెనీలలో 720 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడున్నన్నారు. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. జిల్లాలోని ఐదవ తరగతి పైన పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ మెగాజాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఆర్ లోకనాథం మాట్లాడుతూ ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను మరిన్ని వివరాలకు 7013509543,9491458910, 9988853335 (కాల్ సెంటర్) మొబైల్ నెంబర్లను సంప్రదించగలరన్నారు. రిజిస్ట్రేషన్ కోసం చివరి తేదీ నవంబర్ 24 కావున ఆ సమయంలో స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా కలదన్నారు. జాబ్ మేళాకు( ఇంటర్వ్యూలకు) హాజరయ్యా యువతి యువకులు పైన ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింకులో ఆధార్ ఓటిపి తో ట్రైనీ రిజిస్ట్రేషన్ చేసుకొని మరియు మీ ప్రొఫైల్ లాగిన్ అయ్యి అన్ని కంపెనీలకు అప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరవ్వ వలెనన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై.మాల్యాద్రి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్, విశ్వోదయ డిగ్రీ కళాశాల, ఈ గురవయ్య ,స్కిల్ హబ్ కోఆర్డినేటర్, వెంకటగిరి ఐ హరికృష్ణ, ఈ ఎస్ సి కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.




## కల్పవృక్ష వాహనంపై మురళీకృష్ణ అలంకారంలో సిరులతల్లి



ప్రజాభూమిబ్యూరో – తిరుపతి(తిరుచానూరు)
తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన గురువారం ఉదయం కల్పవృక్ష వాహనంపై శ్రీ మురళీకృష్ణ అలంకారంలో శ్రీ పద్మావతి అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల గోష్టితో అమ్మవారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ, చిరుజల్లుల మధ్య వాహనసేవ కోలాహలంగా జరిగింది. కల్పవృక్ష వాహనం – ఐహిక ఫల ప్రాప్తి పాలకడలిని అమృతం కోసం మథించిన వేళ లక్ష్మీదేవికి తోబుట్టువైంది కల్పవృక్షం. ఆకలిదప్పుల్ని తొలగించి, పూర్వ జన్మస్మరణను ప్రసాదించే ఈ ఉదార దేవతావృక్షం అన్ని కోరికలనూ తీరుస్తుంది. ఖడ్గాన్ని, యోగదండాన్ని ధరించే గోపకిశోరుడిలా గోసంపదను పరిరక్షించే మంగళదేవత అలమేలుమంగ మంగమ్మ పాదాలు కల్పతరువు చిగురును తలపిస్తున్నాయని అన్నమయ్య కీర్తించాడు. కోర్కెలను ఈడేర్చే కల్పవృక్షంపై విహరిస్తున్న అలమేలుమంగ ఆశ్రితభక్తులకు లేముల్ని తొలగించే పరిపూర్ణశక్తి. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి.వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి.మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, అర్చకులు బాబుస్వామి, అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భక్తులను తప్పుదోవ పట్టించే సంస్థలకు విరాళాలు ఇవ్వవద్దు - భక్తులకు టీటీడీ చైర్మన్ విజ్ఞప్తి



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల
భక్తులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్న సంస్థలకు ఎట్టి పరిస్థితుల్లోనూ విరాళం ఇవ్వవద్దని శ్రీవారి భక్తులకు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు విజ్ఞప్తి చేశారు.గ్లోబల్ హిందు హెరిటేజ్ ఫౌండేషన్ సేవ్ టెంపుల్. ఆర్గ్ అనే పేర్లతో వ్యవహరిస్తున్న కొందరు వ్యక్తులు తిరుమల, తిరుపతి, తిరుచానూరు ప్రాంతాలను పుణ్యక్షేత్రాలుగా ప్రకటించేందుకు నవంబర్ 29న ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తూ మోసపూరిత చర్యలతో విరాళాలు సేకరించేందుకు భక్తులను తప్పుదారి పట్టిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ విధమైన అనుమానాస్పద సంస్థలకు విరాళాలు ఇవ్వకుండా, వారి వలలో పడకుండా భక్తులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తిరుమల పవిత్రతను కాపాడేందుకు, భక్తుల విశ్వాసం నిలబెట్టేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.



## పెన్షనర్ల సమస్య తక్షణమే పరిష్కరించాలి ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తి

**– కేంద్ర ఆర్థిక శాఖా మంత్రికి లేఖ రాసిన తిరుపతి ఎంపి గురుమూర్తి**



ప్రజాభూమిబ్యూరో – తిరుపతి
రిటైర్ అయిన రైల్వే, కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు పెన్షన్ రివిజన్ అనేది అత్యంత కీలకమైన అంశమని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తిరుపతి సిఆర్ఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తిరుపతి ఎంపీ గురుమూర్తికి మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా పెన్షనర్లను బాధిస్తున్న ముఖ్య సమస్యల గూర్చి ఆయనకి వివరిస్తూ, ముఖ్యంగా 2026 సంవత్సరానికి ముందు పదవీ విరమణ చేసిన వారిని టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ లో చేర్చకపోవడంతో వస్తున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా చేయాలని ఎంపీని కోరారు. ఇక ఈ అంశంపై వెంటనే స్పందించిన తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కి లేఖ రాశారు. ఎంపీ లేఖలో పేర్కొన్న ముఖ్యాంశాలు పరిశీలిస్తే దేశ సేవ కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన సుమారు 69 లక్షల మంది పెన్షనర్లు ఇప్పుడు పెన్షన్ రివిజన్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెరుగుతున్న జీవన వ్యయం, వైద్య ఖర్చుల దృష్ట్యా, పెన్షన్ రివిజన్ లేకపోవడం వీరికి తీవ్ర ఆర్థిక భారంగా మారిందని, వీరి నిజమైన హక్కైన పెన్షన్ రివిజన్‌ను 8వ వేతన సంఘం టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ లో చేర్చడం అత్యవసరమని ఎంపీ తన లేఖలో కేంద్ర మంత్రిని కోరారు. వృద్ధాప్యంలో సీనియర్ సిటిజన్లకు గౌరవం, భద్రత, ఆర్థిక స్థిరత్వం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు. పెన్షనర్లకు న్యాయం జరిగేలా ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించి, అవసరమైన చర్యలు వేగంగా తీసుకోవాలని ఎంపీ గురుమూర్తి కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

## ఆధ్యాత్మిక మహా పాదయాత్రకు ఆహ్వానం



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు
తిరుపతి జిల్లా తిరుచానూరులో కార్తీక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ప్రతి సంవత్సరం జరుగే పవిత్ర గజవాహన సేవకు తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించడం ఒక ఏళ్లతరబడి వస్తున్న సాంప్రదాయం. ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ శుక్రవారం అమ్మవారి గజవాహన సేవకు తుడా మాజీ చైర్మన్, టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సారె సమర్పణ చేయనున్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల భక్తులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వైస్ఎంపీపీలు, జడ్పీటీసీలు, మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ఆధ్యాత్మిక వేడుకను ఘనవంతం చేయాలని ఆహ్వానిస్తున్నారు. ఆధ్యాత్మిక మహా పాదయాత్ర కార్యక్రమము ఉదయం 6:00 గం" తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం ఉదయం7:00 గం" గాంధీ పురం, ఉదయం 8:00 గం" అవిలాల,ఉదయం 8:30 గం. లింగేశ్వర నగర్, ఉదయం 9:00 గం" శ్రీనివాస పురం, ఉదయం9:30 గం.పద్మావతీపురం, ఉదయం 10:30 గం.యోగి మల్లవరం, ఉదయం 11:00 గం" తిరుచానూరు, ఉదయం 11:30 గం" అమ్మవారి ఆలయం, మధ్యాహ్నం 12:00 గం" అమ్మవారికి సారె సమర్పణ భక్తులంతాదైవానుగ్రహం కోసంఅమ్మ వారి ఆశీస్సులు పొందేందుకు ఈ మహా పాదయాత్రలో పాల్గొని ఆధ్యాత్మికవిశిష్టతను పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు...

## ప్రకృతి వ్యవసాయంపై మహిళలకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమం











ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం
రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ నిధులతో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి, మహిళా అధ్యయన విభాగం ఆధ్వర్యంలో సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయంపై రామచంద్రాపురం మండలం లోని కుప్పంబాదూరు గ్రామం లో మంగళవారం నుంచి గురువారం వరకు 3 రోజులుగా మహిళలకు నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించి, మహిళలు వ్యాపారవేత్తలుగా మారేలా ప్రోత్సహించి, తద్వారా ఆర్థిక సాధికారత సాధించేలా చేయడమే ఈ కార్యక్రమ యొక్క ముఖ్య ఉద్దేశమనిఈకార్యక్రమ నిర్వాహకురాలు మరియు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్,డా.నీరజ అన్నారు. మూడు రోజుల కార్యక్రమంలో ,మహిళలకు, ప్రకృతి వ్యవసాయం యొక్క ఆవశ్యకత, సాగు పద్ధతులు వివరించి, జీవామృతం, బీజామృతం, పంచగవ్య తో పాటుగా, వివిధ రకాల కషాయాల తయారీ విధానాలను ప్రత్యక్షంగా చేసి చూపించడం జరిగింది. అనంతరం, తీగ, దుంప మరియు ఆకు కూరల విత్తనాలను పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోడల్ మండల టీం లీడర్ విమల, క్లస్టర్ మెంటార్ మిథున్ రెడ్డి, మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ శ్రీమతి రాగమ్మ, నాచురల్ ఫార్మింగ్ హెల్త్ న్యూట్రిషన్ మేఘన, యూనిట్ ఇంచార్జి లాలెమ్మ, ఐ సి ఆర్ పి సుబ్రహ్మణ్యం రెడ్డి, రామయ్య, మోడల్ మేకర్ మోహన్ రెడ్డి, తదితరులు రిసోర్స్ పర్సన్లు గా విచేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 30 మంది మహిళలు, ప్రాజెక్ట్ అసిస్టెంట్ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు

## తిరుచానూరులో ఉచిత కంటి శుక్ల శస్త్ర చికిత్స శిబిరం




ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్
ప్రపంచ ప్రసిద్ధి చెందిన శంకర నేత్రాలయ మొబైల్ ఐ సర్జికల్ యూనిట్లో కంటి శస్త్ర శిక్ష చేయబడుతుందని చికిత్స పొందిన వారికి ఎటువంటి ఖర్చు లేకుండా ఐవాల్ లెన్స్ నల్ల కళ్ళద్దాలు మరియు మందులతో సహా శస్త్ర చికిత్స చేయబడుతుందన్నారు. శంకర్ నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై మరియు మంజుల మంగపూడి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి శుక్ల సస్త్ర చికిత్స శిబిరం తిరుపతి రూరల్ మండలం తిరుచానూరులోని ఎన్నారై ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు నవంబర్ 20 నుండి 26 తారీకు వరకు ఏడు రోజులు ఉచితంగా కంటి పరీక్షలునిర్వహించబడతాయని, 24 నుండి 28 వరకు కంటి శుక్లాం పొర గల వారికి మాత్రమే ఉచితంగా ఆపరేషన్ చేయబడతా యి అని తెలియజేశారు.బిపి షుగర్ ఇతర వ్యాధులకు మందులు వాడుతున్న వారు శిబిరానికి వచ్చేటప్పుడు తీసుకొని రావాలని తెలిపారు. కంటి శాస్త్ర చికిత్స జరిగిన రెండు గంటల తర్వాత ఇంటికి వెళ్ళవచ్చు లేకుండా ఆధ్యాత్మిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి శాస్త్ర చికిత్సలో నిర్వహించబడతాయి. ఆధార్ కార్డు తప్పనిసరిగా గంట తీసుకుని రావాలని డాక్టర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందకం ఆస్పత్రి డాక్టర్ నవీన, ఎన్ ఆర్ ఐ అధినేత తేజస్విని , రిటైర్డ్ ఎఎస్పీ నరసింహా రెడ్డి, రిటైర్డ్ డిఎస్పీ శ్రీనివాసులు,మల్లం చంద్రమౌళి రెడ్డి శంకర నేత్రాలయం నిర్వాహకులు రంజిత్, ఆల్బర్ట్ తదితరులు పాల్గొన్నారు



## సత్యవేడు నియోజకవర్గ సమగ్ర అభివృద్దే లక్ష్యం

**–ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం**

**–సత్యవేడు మండలం జడేరిలో రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ**



ప్రజాభూమి ప్రతినిధి –సత్యవేడు:
సత్యవేడు నియోజకవర్గ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సత్యవేడు మండలం జడేరి కి చేరుకొని నూతనంగా నిర్మిస్తున్న రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారుల వెంటబడి అభివృద్ధి పనులు చేయిస్తానని, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని ఆయన వివరించారు. ఎన్టీఆర్ గృహ కల్ప పథకం ద్వారా లబ్ధిదారులకు పక్కా ఇల్లు నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు. నిన్న అనగా మంగళవారం నుండి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.7 వేలు నగదు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని, రైతులు చెక్ చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో స్వామి వారి గ్రామోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి – కోట
తిరుపతి జిల్లా కోట మండలం కోట పట్టణంలో వేలసి ఉన్న శ్రీశ్రీ సోమేశ్వర స్వామి ఆలయం వద్ద నుండి అయ్యప్ప స్వామి వారి భక్త బృందం ఆధ్వర్యంలో స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు. స్వామి వారినీ ప్రత్యేక అలంకరణ తో కోట పట్టణ బజారు వీధిలో స్వామివారి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామి వారు ప్రత్యేక పుష్ప అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. కేరళా వారి పంచ వాయిద్యాలు, మంగళ వాయిద్యాలు, పిల్లల కోలాటాలు భక్తులను ఎంతగానో అల్లరించాయి. అయ్యప్ప స్వామి భక్తులు స్వామికి "స్వామియే శరణం అయ్యప్ప" అని నినాదాలు చేస్తూ స్వామి వారి భక్తులు పాల్గొన్నారు. ఈ గ్రామోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మాలదారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...



## తమిళనాడు రైతుల విజ్ఞాన యాత్ర



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్
తమిళ నాడు రాష్ట్రం, వేలూరు జిల్లాకు చెందిన 20 మంది రైతులు 'ఆత్మ' సౌజన్యంతో నాలుగు రోజుల విజ్ఞాన యాత్రకు రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. నాల్గవ రోజు గురువారం తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామానికి చెందిన రాస్ కృషి విజ్ఞాన కేంద్ర దత్తత రైతు అయ్యప్ప నాయుడు తన పొలంలో ఆచరిస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలించారు. ఈ యాత్రలో భాగంగా అయ్యప్ప నాయుడు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న చెరకు, మల్బరీ, పట్టు పురుగుల పెంపకం, ఆ రైతు తయారు చేస్తున్న ఘన మరియు ద్రవ జీవామృతం, పంచగవ్య, దశపర్ణి కషాయం, అగ్ని అస్త్రం లాంటి వివిధ కషయాలు వారికి వివరించడం జరిగింది.ఈ విజ్ఞాన యాత్రలో పాల్గొన్న రాస్ కృషి విజ్ఞాన కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డా.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో రైతులు నెమ్మదిగా ప్రకృతి వ్యవసాయ పద్దతులపై మొగ్గు చూపి రసాయన రహిత వ్యవసాయ ఉత్పత్తులు పండించాలని సూచించారు. అలగే నేల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రకృతి వ్యవసాయ పద్ధతులలోనే వీలవుతుందని కనుక రైతులు కంపోస్ట్ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువులు మొదలగునవి వాడి నేల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని, అలాగే పంటలపై వివిధ రకాల కషాయాలు వాడడం ద్వారా పురుగు మరియు తెగుళ్లను అదుపు చేయవచ్చని, తద్వారా నాణ్యమైన ఆహార ఉత్పత్తులను పండించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాస్ కృషి విజ్ఞాన కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్, డా. ఎస్.శ్రీనివాసులు, దత్తత రైతు అయ్యప్ప నాయుడు, వేలూరు ఆత్మ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.





## కాటూరులో ఆధార్ సేవల కోసం భారీ రద్దీ



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ
బి.ఎన్. కండ్రిగ మండలంలోని కాటూరు సచివాలయం పరిధిలో గురువారం ఆధార్ సేవల కోసం తీవ్ర రద్దీ నెలకొంది. సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ సురేష్ ఆధ్వర్యంలో ఆధార్ అప్డేట్ ప్రక్రియ కొనసాగుతోంది. తండ్రి పేరు మార్పు, చిరునామా సరిచేయడం, బయోమెట్రిక్ అప్డేట్ వంటి సేవల కోసం ప్రజలు అధిక సంఖ్యలో చేరుతున్నారు. ప్రత్యేకంగా ఆధార్ లేకుండా ఉన్న కొత్త దరఖాస్తుదారులు పెద్ద ఎత్తున రావడంతో లైన్లు గంటల తరబడి కొనసాగుతున్నాయి. స్థానికులతో పాటు సమీప గ్రామాల ప్రజలు కూడా కాటూరు సచివాలయానికే తరలివస్తున్నారు. సచివాలయం సిబ్బంది పరిమితంగా ఉండటంతో సేవల వేగం తగ్గిపోగా..ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్డేట్ ప్రక్రియలో అవసరమైన డాక్యుమెంట్లపై స్పష్టత లేక కొందరు పలుమార్లు తిరిగి రావాల్సి వస్తోంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆధార్ సర్వీసుల పై ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. డిజిటల్ అసిస్టెంట్ సురేష్ మాట్లాడుతూ.. కాటూరు సచివాలయ పరిధిలో ఉన్న గ్రామ ప్రజలు అలాగే ఎస్టీ కాలనీవాసులు నూతన ఆధార్ కార్డులు పొందడానికి ఇది సరైన సమయం అని ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు...



# శంకర్ నేత్రాలయ ఉచిత కంటి శుక్ల సస్త్ర చికిత్స

- నవంబర్ 20 నుండి 26 తారీకు వరకు ఏడు రోజులు ఉచితంగా కంటి పరీక్షలు
- కళ్ళద్దాలు, మందులతో సహా ఉచితం

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు




శంకర్ నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై మరియు మంజుల మంగపూడి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి శుక్ల సస్త్ర చికిత్స శిబిరం తిరుచానూరులోని ఎన్.ఆర్.ఐ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు నవంబర్



20 నుండి 26 తారీకు వరకు ఏడు రోజులు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించబడతాయని 24 నుండి 28 వరకు కంటి శుక్లాం పొర గల వారికి మాత్రమే ఉచితంగా ఆపరేషన్ చేయబడతాయి అని తెలియజేశారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన శంకర నేత్రాలయ మొబైల్ ఐ సర్జికల్ యూనిట్లో కంటి శస్త్ర శిక్ష చేయబడుతుందని చికిత్స పొందిన వారికి ఎటువంటి ఖర్చు లేకుండా ఐవాల్ లెన్స్ నల్ల కళ్ళద్దాలు మరియు మందులతో సహా శస్త్ర చికిత్స అందిస్తున్నారు. బిపి షుగర్ ఇతర వ్యాధులకు మందులు వాడుతున్న వారు శిబిరానికి వచ్చేటప్పుడు తీసుకొని రావాలని తెలిపారు. కంటి శాస్త్ర చికిత్స జరిగిన రెండు గంటల తర్వాత ఇంటికి వెళ్ళవచ్చు లేకుండా ఆధ్యాత్మిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి శాస్త్ర చికిత్సలో నిర్వహించబడతాయి. ఆధార్ కార్డు తప్పనిసరిగా గంట తీసుకుని రావాలని డాక్టర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందకం ఆస్పత్రి డాక్టర్ నవీన, శ్రీఎన్.ఆర్.ఐ అధినేత తేజస్విని, రిటైర్డ్ ఎ.ఎస్పీ నరసింహా రెడ్డి, రిటైర్డ్ డిఎస్పీ శ్రీనివాసులు, మల్లం.చంద్రమౌళి రెడ్డి శంకర నేత్రాలయం నిర్వాహకులు రంజిత్, ఆల్బర్ట్ తదితరులు పాల్గొన్నారు...

## తిరుపతి రైల్వే స్టేషన్లో విస్తృత తనిఖీలు



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి టౌన్






మావోయిస్టుల "షహీద్ సప్తా" కారణంగా..ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని శ్రీరాజగోపాల్ రెడ్డి, అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ రైల్వే పోలీస్ మరియు రైల్వే భద్రత దళం సంయుక్తంగా కలిసి తిరుపతి రైల్వే స్టేషన్లో డాగ్ స్క్వాడ్ సహాయంతో తిరుపతి రైల్వే స్టేషన్ లో విస్తృత తనిఖీలు చేయడం జరిగింది. ఈ ఆపరేషన్లో భాగంగా..ప్రయాణీకులలో బలమైన భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఎం.సందీప్ కుమార్, ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్, అశీర్వాదం, ఇన్స్పెక్టర్ ఆఫ్ రైల్వే పోలీస్ వారి సిబ్బందితో ప్లాట్‌ఫారమ్‌ల పై మార్చ్ ఫాస్ట్ ను నిర్వహించారు. ఈ బృందం హ్యాండ్–హెల్డ్ మెటల్ డిటెక్టర్లు ఉపయోగించి ప్రయాణీకులు మరియు వారి లగేజీలను తనిఖీలు చేశారు. డాగ్ వాయు ప్రత్యేకంగా ప్రేలేడు పదార్థాలు, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను గుర్తించుటలో శిక్షణ కలిగి ఉంది. దీని సహాయంతో పార్సల్ ఆఫీస్, ప్లాట్ ఫారం మరియు రైళ్లలో భద్రత తనిఖీలను నిర్వహించారు. ప్రయాణికులు వారి సామాగ్రి అపహరణ కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ప్రయాణ సమయంలో ఏదైనా సహాయం కోసం ప్రయాణీకులకు రైల్వే హెల్ప్‌లైన్ నంబర్ 139 గురించి కూడా సమాచారం అందించారు...

## యానాదులకు పక్కగృహాలు ఆన్లైన్లో నమోదు కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా కోట మండలం తిన్నెలపూడి పంచాయతీలోని స్వర్ణముఖి నది ఒడ్డున ఉన్న సాయి నగర్ కాలనీ నందు చల్లా యానాదుల నివసిస్తున్నా పూరి గుడిసెలు నందు ప్రతి ఒక్కరికి తిన్నెలపూడి పంచాయతీ మాజీ సర్పంచ్ పురిని శ్రీనివాసులు మరియు గ్రామ కమిటీ అధ్యక్షుడు కట్టా జనార్దన్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందితో కలిసి ప్రతి ఒక్కరికి పక్కా గృహాల కొరకు ఫోటోలు తీసి ఆన్లైన్లో నమోదు చేయడం జరిగింది. కార్యక్రమంలో పురిని.శ్రీనివాసులు, కట్టా.జ నార్దన్, దాసరి.చంద్రారెడ్డి, పాల్గొన్నారు...

## శ్రీఅభయ ఆంజనేయ స్వామి సన్నిధిలో హర్షాంజలి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా కోట మండలం శ్యామసుం దరపురం కాలనీలో కట్ట చివర ఉన్న శ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆ కాలనీకి చెందిన వెంగళతూరు.విజయ్ కుమార్ మౌనిక దంపతుల కుమార్తె హర్షాంజలి మొదటి పుట్టిన రోజు సందర్భంగా అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం



ఆలయ సన్నిధిలో శ్రీఅయ్యప్ప స్వామి మెట్లు పూజను ఘనంగా నిర్వహించి భజన కార్యక్రమం చేశా రు. ఈ అయ్యప్ప స్వామి భజన కార్యక్రమంలో అయ్యప్ప మాలధా రణలో ఉన్న భక్తులు భారీ సం ఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో వెంగళతూరు.విజయ్ కుమార్ మౌనిక దంపతులు వారి కుమార్తె హర్షాంజలి పుట్టిన రోజు సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు వెంగళతూరు.శరవణ, బాలు మాట్లాడుతూ..తల్లిదండ్రులు తమ బిడ్డల జన్మదిన వేడుకలను ఆర్భాటంగా కేకులను కట్ చేసి పార్టీలు చేసుకుని వృధా చేయటంకంటే దైవ సన్నిధిలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేయడం మంచి సంస్కృతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి భక్తులు, శ్రీఅయ్యప్ప స్వామి భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## మహిళా ఆర్థిక అభివృద్ధితోనే కుటుంబ అభివృద్ధి

నారాయణవనం
ప్రజాభూమి ప్రతినిధి




మహిళా ఆర్థిక అభివృద్ధితోనే కుటుంబ అభివృద్ధి చెందుతుందని డైరీ ఏపిఎం బి సుదర్శన్ రాజు అన్నారు. మండలంలోని సముదాయం గ్రామం లోని రైతు భరోసా కేంద్రంలో మన డబ్బులు మన లెక్కలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డైరీ ఏపిఎం మాట్లాడుతూ ఈనారి యాప్ ప్రతి మహిళ డౌన్లోడ్ చేసుకుని లెక్కలు చూసుకునే విధంగా నేర్చుకోవాలని తెలిపారు. ప్రతి డ్వాక్రా మహిళ చైతన్యవంతులై వారి సంఘాన్ని ఒక బ్యాంకుల తయారు చేసుకోవాలని కోరారు. అనంతరం మనవహారం చేపట్టి అక్కడ నుండి వినాయక స్వామి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఏపిఎం ధనుంజయ రెడ్డి, సీసీ అరుణ్ కుమార్ రెడ్డి, వివో అధ్యక్షులు ఎం రేఖ, వివోఏ వి లక్ష్మి, ఈనారీలు ఏ జోష్నా, పీ రమ్య, కే రాజేశ్వరి, భారతి మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రుయా ఆస్పత్రిలో రేడియో థెరపీ యంత్రాన్ని ఏర్పాటు చేయాలి - సిపిఎం

### -సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



రాయలసీమకే తలమానికంగా ఉన్న తిరుపతి ఎస్ వి ఆర్ ఆర్ రుయా హాస్పిటల్ నందు క్యాన్సర్ నిర్ధారణ, నివారణ యంత్రం రేడియో థెరపీ ఏర్పాటు వెంటనే చేయాలని సిపిఎం జిల్లా కమిటీ ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేస్తుంది. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల పాలకుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో రుయా హాస్పిటల్ క్యాన్సర్ రోగుల దుస్థితిని బట్టి అర్థం చేసుకోవచ్చు. 2024 సంవత్సరంలో 140 మంది రోగులు చికిత్స పొందుతే 2025 సంవత్సరానికి 500 మంది పది నెలలకే నమోదయ్యారు. వీరికి రోగ నిర్ధారణ నివారణ కార్యక్రమాలు వైద్యం అందించాలంటే రేడియో థెరపీ యంత్రం ఆవశ్యకత ఉంది. ఈ యంత్రం లేని కారణంగా రోగులు సిమ్స్, టాటా క్యాన్సర్ ఆసుపత్రిని ఆశ్రయిస్తే మూడు నెలల సమయం పడుతుందని తెలుపుతున్నారు. మూడు నెలలు వేచి ఉంటే రోగం ముదిరిపోయి ప్రాణాపాయ స్థితికి వస్తుందని రోగులు ఇబ్బంది పడుతున్నారు. చేసేది లేక లక్షలు వెచ్చించి ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రాముఖ్యత కలిగిన ఈ సమస్యను పరిష్కరించడానికి 20 కోట్లు రూపాయలు వెచ్చించే పరిస్థితిలో ప్రభుత్వం లేదంటే పాలకులు పేదల ఆరోగ్యం పట్ల, డబ్బు పెట్టలేని పేదల పట్ల ఎలా వ్యవహరిస్తున్నారో సులభంగా అర్థమవుతుంది. రాయలసీమ వాసినని పదేపదే తెలిపే ముఖ్యమంత్రి ఈ సమస్యను పట్టించుకోక పోవడం సరైనది కాదు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు స్పందించాలని సిపిఎం కోరుతుంది. ప్రజారోగ్య రక్షణకు అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు కలిసి రావాలని సిపిఎం పిలుపునిస్తుంది.

## శిల్పారామంలో అలరించిన భక్తి సంగీత విందు

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు



తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా దానసాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరిస్తున్నాయి. ఈ క్రమంలో గురువారం బ్రహ్మోత్సవాల నాలుగో రోజు తిరుపతి శిల్పారామం వేదికగా జరిగిన భక్తి సంగీతం కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మహబూబ్ నగర్‌కు చెందిన చంద్రశేఖర్ రావు బృందం అందించిన భక్తి గానసుధలు సాయంత్రం నిండు నూరేళ్ల సంబరంలా సాగి ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. భక్తి రసభరిత కీర్తనలతో హార్మోనియం–తబలా స్వరాలతో సమిష్టి గానం ప్రతీ ఒక్కరిని ఆధ్యాత్మిక లోకంలో తేలియాడేలా చేసింది. ప్రేక్షకులు విశేషంగా స్పందిస్తూ పలుమార్లు కరతాళ ధ్వనులతో కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమానికి టిటిడి అధికారులు హాజరై కళాకారులను ప్రోత్సహించారు. పరిపాలనా అధికారి సుధాకర్, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ వెంకటేశ్వర రెడ్డి, ఫీల్డ్ సూపర్వైజర్ పప్పి పాల్గొని దాససాహిత్య ప్రాజెక్ట్ కార్యక్రమాలను అభినందించారు. కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తి సంగీతం వంటి కార్యక్రమాలు భక్తుల్లో భక్తి భావనను సాంస్కృతిక అనుభూతిని పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు. శిల్పారామం ప్రాంగణంలో జరిగిన ఈ భక్తి గాన విందుతో కార్తీక బ్రహ్మోత్సవాలు మరింత ఆధ్యాత్మిక శోభతో నిలిచాయి...

## సహకార రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం

ప్రజా భూమి ప్రతినిధి నగరి :




సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా అడుగులు వేయాలని పీఏసీఎస్ అధ్యక్షులు బాలాజి అన్నారు. సొసైటీ కార్యాలయం ఆవరణంలో 72వ అఖిలభారత సహకార వారోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించి సహకార జెండాను ఎగరవేశారు. పీఏసీఎస్ సీఈవో తులసి పిళ్ళై మాట్లాడుతూ ఆత్మనిర్భర సాధకాలు సహకార సంఘాలు అనే అంశంపై వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సిబ్బంది శేఖర్, గుణశేఖర్, తనికచలం, కార్తీక్, లేపాక్షి తిరుమల, వరప్రసాద్, నిర్మల, డైరెక్టర్లు, ఖాతాదారులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన 58వ గ్రంథాలయ వారోత్సవాలు

నారాయణవనం ప్రజాభూమి ప్రతినిధి



మండల కేంద్రమైన నారాయణవనంలోని గ్రంథాలయం లో గ్రంథాలయ అధికారి జీవన్ ఆధ్వర్యంలో గురువారం గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నవంబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరిగిన వ్యాసరచన చిత్రలేఖనం మరియు మ్యూజికల్ చైర్స్ పోటీలలో గెలుపొందిన గెలుపొందిన విద్యార్థులు విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు మనోహరి, ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శ్రీదేవి, రాజ్యలక్ష్మి, మునయ్య, నిర్మల, గ్రంథాలయాధికారి జీవన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం సాయంత్రం తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న రాష్ట్రపతికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం.రామనారాయణరెడ్డి, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్, ఏపీ దేవాదాయ శాఖ కార్యదర్శి హరి జవహర్ లాల్, జిల్లా కలెక్టర్ ఎస్.వేంకటేశ్వర్ , జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, జేఈవో వి.వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి.మురళీకృష్ణ, ఘన స్వాగతం పలికారు. అర్చకులు సంప్రదాయ బద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి ఆలయంలోని ధ్వజస్తంభానికి మొక్కుకుని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆశీర్వాద మండపంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, రాష్ట్రపతికి అమ్మవారి ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించి అమ్మవారి చిత్ర పటాలను అందజేశారు. అమ్మవారి దర్శనం అనంతరం తిరుమలకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, డిఐజీ సీమోషీ ఘోష్, టిటిడి బోర్డు సభ్యులు జి.భానుప్రకాశ్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, అర్చకులు బాబు స్వామి, తదితరులు పాల్గొన్నారు...

## మీజూరు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

### - ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేటరూరల్




రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం తీసుకుని వచ్చిన 17 మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్న కూటమి ప్రభుత్వంను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా వైసిపి నిర్వహిస్తుంది. అందులో భాగంగా సూళ్లూరుపేట లోని గణపతి నగర్ నందు మీజూరు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తెచ్చిన మెడికల్ కాలేజీలను ఉమ్మడి కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తుందని, ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేని స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని, కూటమి ప్రభుత్వం వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టడం తప్ప రాష్ట్ర అభివృద్ధి గాలికి వదిలేసారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అవినీతి తప్ప అభివృద్ధి జరగలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అవుతున్న కొత్త పింఛన్ ఒక్కటి కూడా ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని తెలిపారు. పై కార్యక్రమంలో ఎంపీపీ అనిల్ రెడ్డి, వైసిపి టౌన్ ప్రెసిడెంట్ కృపాకర్ రెడ్డి, అలవల సురేష్, వైస్ చైర్మన్ పోలూరు పద్మ మిల్టన్, సుబ్రహ్మణ్యం రెడ్డి, తుపాకుల ప్రసాద్, బందిలి మహేష్, విజయలక్ష్మి,జనార్ధన్ మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## తుపిలిపాలెం సముద్ర తీరంలో శివలింగానికి ఘనంగా ప్రత్యేక పూజలు

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలంలో తూపిలి పాలెం సముద్ర తీరంలో గురువారం అమావాస్య పర్వదినం సందర్భంగా సముద్ర తీరంలో ఏర్పాటు చేసిన శివలింగానికి ప్రధాన అర్చకులు సుధాకర్ స్వామి ప్రత్యేక పూజలు



నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులు సముద్ర స్నానాలు ఆచరించి సైతిక శివలింగాలను ఏర్పాటు చేసి పూజలు చేసి మహిళా భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. తీరంలో ఏర్పాటు చేసిన పార్థివ శివలింగానికి చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు. అనంతరం శివలింగాన్ని ఓం నమః శివాయ నామస్మరణతో గంగమ్మ ఒడిలో చేర్చారు. వాటంగారు.వెంకట రమణయ్య ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. సముద్రం తీరం వద్ద సీఐ హుస్సేన్ భాష ఆధ్వర్యంలో ఎస్సై నాగబాబు, మెరైన్ సీఐ.వెంకటేశ్వర్ రెడ్డి, సిబ్బంది తీర ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు చేపట్టారు...

## ఘనంగా ముగిసిన 58వ గ్రంథాలయ వారోత్సవాలు

నారాయణవనం ప్రజాభూమి ప్రతినిధి

మండల కేంద్రమైన నారాయణవనంలోని గ్రంథాలయం లో గ్రంథాలయ అధికారి జీవన్ ఆధ్వర్యంలో గురువారం గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నవంబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరిగిన వ్యాసరచన చిత్రలేఖనం మరియు మ్యూజికల్ చైర్స్ పోటీలలో గెలుపొందిన గెలుపొందిన విద్యార్థులు విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు మనోహరి, ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శ్రీదేవి, రాజ్యలక్ష్మి, మునయ్య, నిర్మల, గ్రంథాలయాధికారి జీవన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు నారాయణవనం తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా దర్బార్

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం
- బాలికల ఉన్నత పాఠశాలలో మినీ ఆడిటోరియం ను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

నారాయణవనం ప్రజాభూమి ప్రతినిధి



మండల కేంద్రమైన నారాయణవనం తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం 10 గంటలకు జరుగునున్న ప్రజా దర్బార్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తారు. సాయంత్రం మూడు గంటలకు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల లో నిర్మించిన మినీ ఆడిటోరియంలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి ఘన స్వాగతం పలికిన హెూం శాఖ మంత్రి అనిత



ప్రజాభూమి ప్రతినిధి –రేణిగుంట: రేణిగుంట విమానాశ్రయానికి సాయంత్రం 4 గం.లకు చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హెూం శాఖ మంత్రి అనిత గురు వారం సాయంత్రం ఘన స్వాగతం పలికారు. ఎం. హరి జవహర్ లాల్ ఎక్స్ ఆఫీసిఓ సెక్రెటరీ రెవెన్యూ (ఎండోమెంట్ ), తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, ఐజీ రాజకుమారి, ఎస్.పి సుబ్బారాయుడు, తిరుపతి పార్లమెంట్ సభ్యులు ఎం గురుమూర్తి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గౌ. భారత రాష్ట్రపతి కి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయం ఆరోగ్య దాయకం



ప్రజా భూమి ప్రతినిధి నగరి : సహజ ఎరువులను వినియోగించడం, ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ఆరోగ్యానికి, పర్యావరణానికి, నేలకు, రైతుకు లాభదాయకని ప్రకృతి వ్యవసాయం చిత్తూరు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వాసు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం వ్యవసాయంపై విహెచ్ఏ, విఏఏ, విఎస్ఎ, రైతు సేవాకేంద్రం అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడకం ఎక్కువై, వాటి అవశేషాలు మన ఆహారం ద్వారా శరీరంలోకి చేరుతున్నాయని, దానివలన పలురకాల వ్యాధులకు గురవుతున్నామని అన్నారు. కనుక ఎరువుల వినియోగం, ముఖ్యంగా యూరియా వినియోగం తగ్గించాలని అన్నారు. వరికి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, ఆకు కూరలు, ఆయిల్ పామ్ వంటి పంటలు సాగు చేయడం ద్వారా వరి వలన పొందే ఆదాయం కన్నా అధికంగా ఆదాయాన్ని పొందవచ్చునని తెలిపారు. శిక్షణ పొందిన వారు గ్రామాల్లో రైతులకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాఘవేంద్ర యాదవ్, టెక్నికల్ ఎంఏవో అజితా, ఆత్మ బీటీఎం దేవేంద్ర, ప్రకృతి వ్యవసాయం విభాగం ఎన్ఎఫ్ఏ నాంచారమ్మ నవీన్, ట్రైనర్లు చంద్రశేఖర్, రాజ, ప్రతాప్ తధితరులు పాల్గొన్నారు.

## హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్..!



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి: నవజాత శిశువుకు పౌష్టికాహారం అందేలా చూడాలని చంద్రగిరి రూరల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు. చంద్రగిరి రూరల్ హెల్త్ శిక్షణ కేంద్రంలో గురువారం నవజాత శిశు వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ యుగంధర్, డాక్టర్ సౌమ్య ప్రియ, డెంటల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రేవతి మాట్లాడుతూ జాతీయ నవజాత శిశువుల సంరక్షణ వారోత్సవాలను, ప్రతి సంవత్సరం నవంబర్ 15 నుండి 21 వరకు జరుపుకుంటున్నామని, నవజాత శిశువుల ఆరోగ్యం, సంరక్షణ ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించడం, అలాగే, శిశు మరణాలను తగ్గించడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రపంచంలో తొలిసారిగా నవజాత శిశువుల మరణాలను అరికట్టి సాధ్యమైనంతగా తగ్గించడానికి భారతదేశం 2014లో నవజాత శిశువుల కార్యాచరణ పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. జన్మించిన ప్రతి శిశువు జీవించి పెరిగి సమాజానికి ఉపయోగపడి దేశాభివృద్ధిలో పాల్గొనేలా చేసే లక్ష్యంతో, నవజాత శిశువులకు పౌష్టిక ఆహరం అందేలా చూడడానికి, ప్రభుత్వం పోషన్ అభియాన్ పథకం కింద అన్ని చర్యలను తీసుకుంటున్నదని, ఈ సందర్భంగా నవజాత వారోత్సవాలపై మరింత అవగాహన కల్పించి, ఆలోచనా సరళిలో మార్పు తీసుకుని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌస్ సర్జన్లు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ టాటాబాయి, హెల్త్ సుపరవైజర్లు ప్రమీల, నారాయణరాజు, హెల్త్ అసిస్టెంట్లు సుబ్బలక్ష్మి, గిరిజ, శశిరేఖ, గర్భవతులు, తల్లులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం



ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తిటౌన్

పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 69 వ వారం శ్రీమతి డొక్కా సీతమ్మ అన్న దాన కార్యక్రమం జనసేన నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, తేజ ,మనీ , ప్రదీప్ కుమార్, మహేష్, దేవరాజ్, ముని చంద్ర, రాజా, సాయి ,యాసిన్ భాష, గోపి, వీర మహిళ బత్తెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ కాంట్రాక్టర్ జలదంకి మధుసూదన్ రెడ్డి కన్నుమూత



ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేటరూరల్

నాయుడుపేట పట్టణానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు,ప్రముఖ కాంట్రాక్టర్ జలదంకి మధుసూదన్ రెడ్డి( 62) గురువారం సాయంత్రం కన్నుమూశారు.ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చెన్నైలోనే అపోలో ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటూ నేటి సాయంత్రం కన్నుమూశారు. ప్రముఖ కాంట్రాక్టర్ గా పేరు తెచ్చుకున్న జలదంకి మధుసూదన్ రెడ్డి పినాకిని అతిథిగృహం,కండలేరు జలాశయ అతిథి గృహాలను అన్ని హంగులతో నిర్మించి కాంట్రాక్టర్ గా మంచి పేరు తెచ్చుకున్నారు.నాయుడుపేట మండలంలో నిబద్ధత గల సీనియర్ రాజకీయ నాయకుడిగా ఆయనకు పేరుంది.శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు నాయుడుపేట పట్టణంలోని గాంధీ పార్కు వెనక గల మాతృశ్రీ అపార్ట్మెంట్ లోని వారి స్వగృహం నుండి అంతిమయాత్ర ప్రారంభమవుతుందని ఆయన కుటుంబ సభ్యులు తెలియజేశారు.

# ఆ ఏటిమ్ మిషన్ లో డబ్బులు డిపాజిట్ చేస్తున్నారా..?

- గోయిందా..గోయిందా..
- 50 వేలు నగదు డిపాజిట్ మిషన్ లో పెట్టగానే లాక్..
- హాస్పిటల్ లో ఎమర్జెన్సీ నిమిత్తం నగదు డిపాజిట్
- రెండు రోజుల్లో పరిష్కరించవలసిన సమస్యనుతాత్సారం
- బ్యాంకు పేరు మారిన మారని సిబ్బంది పనితీరు..
- అసహనం వ్యక్తం చేస్తున్న ఖాతాదారులు..
- మేమేమి చేయలేం అంటున్న బ్యాంక్ మేనేజర్..
- నాలుగు రోజుల గడుస్తున్న పట్టించుకోని వైనం..
- బ్యాంక్ చుట్టూ తిరుగుతున్న బాధితుడు..





ప్రజాభూమి ప్రతినిధి – పొదలకూరు

అత్యవసర సమయంలో కెనారా బ్యాంక్ ఏటిఎం మిషన్ ద్వారా నగదు డిపాజిట్ చేస్తున్నారా..ఆ.. ఇక అంతే సంగతులు అని పలు బాధితులు వాపోతున్నారు. రెండు ఐదు రోజుల క్రితం జరిగిన ఓ సంఘటనే దీనికి ఉదాహరణ. పొదలకూరు పట్టణానికి చెందిన ఓ వ్యక్తి అత్యవసర పరిస్థితులలో 50 వేల రూపాయల నగదును కెనరా బ్యాంక్ ఏటిఎం ద్వారా డిపాజిట్ చేసేందుకు వెళ్లాడు. వైద్యశాల అత్యవసర నిమిత్తం నగదును వేసేందుకు హడావుడిగా పరుగులు తీసుకుంటూ కెనరా బ్యాంక్ ఏటిఎం డిపాజిట్ మిషన్ వద్దకు వెళ్ళాడు. తమ అకౌంట్ కు చెందిన ఏటిఎంను మిషన్ లో పెట్టి డబ్బులు డిపాజిట్ ఆప్షన్ నొక్కాడు. రూ.50 వేల నగదును ఏటిఎంలో పెట్టాడు.ఇక అంతే దన్నులు పెట్టిన కొన్ని సెకన్లకే మిషన్ డోర్ వెంటనే లాక్ అయి పోయింది. ఆ వ్యక్తికి రెండు నిమిషాలు పాటు ఏమి అర్థం కాలేదు. ఎంత సేపు ప్రయత్నించిన ఫలితం లేకపోవడంతో వెంటనే సెక్యూరిటీ గార్డును పిలిచి విషయం చెప్పాడు. మేనేజర్ కు చెప్పాలండి నేనేమి చేయలేనని సమాధానం ఇవ్వడంతో వెంటనే మేనేజర్ వద్దకు వెళ్లి ఆ వ్యక్తి జరిగిన విషయం చెప్పాడు. మేనేజర్ రోజుకు ఒక్కసారి మాత్రమే ఏటిఎం మిషన్ లాక్ తీసే అవకాశం ఉంటుంది. ఈ రోజు వాటా అయిపోయింది. మీరు రేపు ఉదయం 11 గంటలకు రమ్మని సెలవిచ్చారు. ఇక చేసేదేమి లేక ఆ వ్యక్తి ఇంటికి వెళ్లిపోయాడు. తిరిగి మరుసటి రోజు బ్యాంక్ వద్దకు వెళ్లి మేనేజర్ ని డబ్బుల విషయం అడుగగా మేము ఏటిఎం మిషన్ ఓపెన్ చేశాము. మీ డబ్బులు అందులో బయటలేవు లోపల పడిపోయాయి. ఒక అర్జీ రాసి ఇవ్వండని సెలవిచ్చారు. ఆ అర్జీని మా పై సిబ్బందికి పంపించాలని రెండు రోజులు సమయం గడవవచ్చని తెలిపారు. దీంతో చేసేదేమి లేక అర్జీ రాసి బ్యాంక్ సిబ్బందికి అందజేశాడు. రెండు రోజుల్లో డబ్బులు పడతాయని బ్యాంక్ సిబ్బంది చెప్పడంతో ఎదురుచూశాడు. కానీ నాలుగు రోజులు గడిచిన నగదు అకౌంట్ పడలేదు. దీంతో బ్యాంక్ కు వెళ్లి మేనేజర్ ని అడుగగా మా చేతుల్లో ఏమి లేదు. మేమేమి చేయలేం అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. గట్టిగా ప్రశ్నిస్తే నగదేమో రూ.50 వేలు అద నంగా బ్యాంక్‌లో ఉందని కానీ పై నుండి ఆదే శాలు రావాలని చెబుతున్నారు. అత్యవసర పరిస్థితులతో నగదు ఆల్‌లైన్ అవసరమై డిపాజిట్ మిషన్ల వద్దకు వెళితే వాళ్ల టెక్నికల్ ప్రాబ్లమ్ వల్ల ప్రజలుఎంతో నష్టపోతున్నారు. ఇలా జరిగి నప్పుడు బ్యాంక్ సిబ్బంది చెప్పే నిర్లక్ష్య సమాధా నంతో ఖాతాదారులుఅసహనం వ్యక్తం చేస్తున్నారు.

**బ్యాంక్ మేనేజర్ వివరణ**

పొదలకూరు కెనరా బ్యాంక్ మేనేజర్ వివరణ ఇస్తూ..ఏటిఎంలో డిపాజిట్ నగదుకు ఏదైన జరిగితే మాకు ఎటువంటి సంబంధం లేదు. మేమేమి చేయలేము. బ్యాంక్ హెడ్ క్వాటర్ నుండే నగదును అకౌంట్ లో జమ చేస్తారు. ఏటిఎంలో ఏమి జరిగిన మాకు సంబంధం లేదని సెలవిచ్చారు...

## శ్రీకాళహస్తిలో కొత్త రుచుల నిలయం అరేబియన్ ఫ్యామిలీ రెస్టారెంట్

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్





తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలో అగ్రశ్రేణి ఆహార సదుపాయాలకు మరొక కొత్త చిరునామా జతకలిసింది. ఆర్ఆర్ సినిమా థియేటర్ ఎదురుగా నూతనంగా నిర్మించిన “అరేబియన్ ఫ్యామిలీ రెస్టారెంట్” గురువారం ఘనంగా ప్రారంభించారు. పట్టణ ప్రజలు, వ్యాపార వర్గాలు ఆసక్తిగా ఎదురుచూసిన ఈ ప్రారంభోత్సవానికి విశేష స్పందన లభించింది. ఈ రెస్టారెంట్ ప్రారంభానికి యజమాని ఫయాజ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి విచ్చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించారు. రిబ్బన్ కటింగ్ తో ప్రారంభమైన ఈ కార్యక్రమం స్నేహ పూర్వక వాతావరణంలో సాగింది. ఈ ప్రారంభోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ..పట్టణంలో నూతన ఉపాధి అవకాశాలు సృష్టించే ఇలాంటి వ్యాపారాలు అభివృద్ధి చెందాలని కోరారు. శ్రీకాళహస్తిలో కొత్తగా ప్రారంభమవుతున్న అరేబియన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రజలకు మంచి భోజన వసతి కల్పించనుంది. ఫయాజ్ చేసిన ఈ ప్రయత్నం అభినందనీయం. రెస్టారెంట్ మరింత అభివృద్ధి చెంది, పెద్ద స్థాయిలో ముందుకు వెళ్లాలి అని ఎమ్మెల్యే కోరుకున్నారు. ఫయాజ్‌ను వ్యక్తిగతంగా అభినందించిన ఎమ్మెల్యే, స్థానిక యువత వ్యాపార రంగంలో ముందుకు రావడం ఎంతో ఆనందకరమని అన్నారు.

**పట్టణంలోని ఫుడ్ లవర్స్‌కి నూతన గమ్యం :** అరేబియన్ వంటకాలకు ప్రత్యేక ప్రాధాన్యమిచ్చే ఈ రెస్టారెంట్‌లో కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఆనందంగా భోజనం చేసేందుకు అనువైన వాతావరణం కల్పించారు. విభిన్న రుచులు, శుభ్రమైన వాతావరణం, కుటుంబాలకు అనుకూలంగా రూపొందించిన ఇంటీరియర్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. అరేబియన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఓనర్ ఎమ్మెల్యే కి ఫయాజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మా ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఫయాజ్ కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజలకు మంచి సేవలందించేందుకు మా టీమ్‌తో కలిసి కృషి చేస్తాము. రెస్టారెంట్‌ను విశ్వసించి వచ్చే ప్రతి కస్టమర్‌కి ఉత్తమమైన వంటకాలు అందిస్తాము తెలిపారు...

## ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా బాలల హక్కుల వారోత్సవాలు





ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు

సార్వత్రిక బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవంలో భాగంగా 20-11-2025న జాతీయ బాలల దినోత్సవం ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పంగురులో ఘనంగా నిర్వహించబడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం – బాలల రక్షణ, భాగస్వామ్యం, మరియు సమాజంలో బాల హక్కుల పై అవగాహన పెంపొందించడం. నవంబర్ 14 నుండి నవంబర్ 20వ తేదీ వరకు వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాల్లో అవగాహన ర్యాలీలు, పాఠశాలల్లో సెన్సిటైజేషన్ సెషన్లు, బాల స్నేహ పూర్వక సమావేశాలు, పోస్టర్ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు బాల్య వివాహం, బాల కార్మికులు, అక్రమ రవాణా, విద్యా హక్కు, భద్రత వంటి అంశాల పై విస్తృత కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈ సందర్భంగా ప్రగతి సంస్థ ఏర్పేడు మండల కోర్డనెట్ శిరీష మాట్లాడుతూ..యు.ఎన్.సి.ఆర్.సి ఒప్పందం గురించి బాలల హక్కుల గురించి వివరించడం జరిగింది. బాల్యం అమూల్యమైనదని చిన్నప్పటి నుంచి ఉన్నతమైన ఆలోచనలతో ఉన్నతమైన లక్ష్యాలతో క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతో భవిష్యత్తును నిర్మించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, మాట్లాడుతూ.. పిల్లలు హక్కులతో పాటు తమ బాధ్యతలను కూడా గుర్తు పెట్టుకోవాలని చక్కగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు. అనంతరం వ్యాసరచన పోటీలలో విజేతలైన పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ సిబ్బంది మండల కోఆర్డినేటర్ శిరీష, కమ్యూనిటీ ఆర్గనైజర్ వెంకటేష్ ఐ.సి.డీ.ఎస్ సూపర్వైజర్ రత్నమ్మ, ఎం.ఎస్.కే గీత మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

## అట్టహాసంగా ముగిసిన 58వ గ్రంథాలయవారోత్సవ వేడుకలు..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారో త్సవాల వేడుకలు గ్రంథాలయ అధికారిని రెడ్డమ్మ ఆధ్వర్యంలో అట్టహాసంగా ముగిసాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా చంద్రగిరి పంచాయతీ ఇ.ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిడిఓ వెంకటరత్నం హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వక్తలూ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలకు రావడం అలవాటు చేసు కోవాలని, గ్రంథాలయాలలో ఉన్న వివిధ పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలని, ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికేట్లు, మెమొంటోలు, మెడల్స్, బుక్స్ బహుమతులను ప్రదానం చేసినారు. ఈ కార్య క్రమములో రాయల్ విక్టరి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, శ్రీపద్మావతి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు సమలత, విశాలాక్షి, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, పురప్రజలు, పాఠకులు, విద్యార్థులు, సిబ్బంది రమాదేవి పాల్గొన్నారు.

## గెజిటెడ్ నాన్ గెజిటెడ్ అధికా నాయుడుపేట అసోసియేషన్ నూతన కార్యవర్గం నియామకం



ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేటరూరల్

ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయుడుపేట తాలూకా యూనిట్ నూతన కార్యవర్గాన్ని తిరుపతి జిల్లా అడ్డ హాక్ కమిటీ చైర్మన్ పి సురేష్ బాబు ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో ఎలక్షన్ అధికారి ఎస్ వి శ్రావణ్ కుమార్, అబ్జర్వర్ లలిత్ కుమార్ లు నాయుడుపేట యూనిట్ నూతన కార్యవర్గాన్ని నియమించారు. నాయుడుపేట తాలూకా యూనిట్ నూతన అధ్యక్షులుగా కె. ఆనందకుమార్, సెక్రటరీగా వి వి శ్రావణ్ కుమార్, ట్రెజరర్ గా కౌశిక్, ఉమెన్ జాయింట్ సెక్రటరీ గా మేరీ సుకన్య, అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఆర్.కె మంజుల, ఇతర జాయింట్ సెక్రటరీలుగా సరిత,సంజీవయ్య బాలకోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ లు గా రాజేష్,సయ్యద్ బాబు, అనిల్ కుమార్ లు ఎన్నికైనట్లు నాయుడుపేట తాలూకా యూనిట్ అధ్యక్షులు కె.ఆనంద్ కుమార్ తెలియజేశారు.

## సొంత భవనం ఉన్నా... చెట్ల కిందే వైద్య సేవలు





నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి

గత వైకాపా ప్రభుత్వం గ్రామీణ నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తేవడం కోసం వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ పథకం అమలులోకి తెచ్చింది. నాగలాపురం మేజర్ పంచాయతీలో మూడు గ్రామ సచివాలయాలు ఉన్నాయి. అందులో మూడవ సచివాలయం పరిధిలోని వినోబా నగర్ గ్రామంలో అప్పటి ప్రభుత్వం సుమారు 18 లక్షలు నిధులు మంజూరు చేసి కాంట్రాక్టర్ ద్వారా పనులు కూడా పూర్తి చేయించింది. బిల్లుల్లో జాప్యమా లేక మరే కారణాలో తెలియదు గాని నూతన భవనం రెండేళ్లుగా ప్రారంభానికి నోచుకోలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన భవనం పరిసరాలు పిచ్చి మొక్కలతో నుండి అద్వానంగా ఉందనే పిచ్చి మొక్కలతో నుండి అద్వానంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. వైద్యశాల భవనం వద్ద కావలసిన మేరకు ఉపాధి హామీ పథకం ద్వారా కనీసం గ్రావెల్ మట్టిని తోలి చదును చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. భవనం ప్రారంభించినట్లయితే వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి గ్రామంలోని నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి వీలుందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చొరవ తీసుకుని గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వైద్యశాల వద్ద గ్రావెల్ మట్టిని తోలించడానికి చర్యలు తీసుకొని త్వరగా భవనం ప్రారంభించాలని, తద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు లభిస్తుందని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## తిరుమలకు చేరుకున్న భారత రాష్ట్రపతి



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

శ్రీవారి దర్శనార్థం భారత గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం సాయంత్రం తిరుమల చేరుకున్నారు.తిరుమలలోని శ్రీ పద్మావతి విశ్రాంతి గృహం వద్దకు చేరుకున్న ఆమెకు ఆంధ్రప్రదేశ్ హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత, టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, జానకీ దేవి, భానుప్రకాశ్ రెడ్డి, టీటీడీ అదనపు ఈవో చె. వెంకయ్య చౌదరి పుష్పగుచ్ఛాలు అందించి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు తదితర జిల్లా ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

# సూళ్లూరుపేటలో నర్రికాలవపై బరితెగింపు...

**• అధికారుల నిర్లక్ష్యంతో నర్రికాలవ విధ్వంసం • అక్రమార్కుల దౌర్జన్యం.. కాలువలో మురికి నీటి కలుపు**

**• 17 వేల ఎకరాల ఆయకట్టుకు ప్రమాదం • గుడి ముందే మురికి కాలువ.. భక్తుల ఆవేదన**

ప్రజాభూమి ప్రతినిధి – సూళ్లూరుపేట టౌన్ :

సూళ్లూరుపేట పట్టణ నడివీధిలో వినాయక స్వామి గుడి పక్కనే రెండు నెలలుగా నర్రికాలవను ధ్వంసం చేస్తూ జరుగుతున్న దౌర్జన్యాన్ని అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేయడం స్థానికుల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ఒక ప్రైవేటు వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా తన ప్రాంతంలోని మురికి కాలువను నేరుగా నర్రికాలవలోకి కలుపుతూ సాగిస్తున్న తీరు ప్రజలు చూసి విస్తుపోతున్నారు. ఇరిగేషన్ అధికారులు, మున్సిపాలిటీ, నియోజకవర్గ నాయకులు ఎవ్వరూ పట్టించుకోకపోవడం ప్రజల్లో అనేక అనుమానాలకు తావిస్తోంది. వివరాలకు వెళ్తే...





**రైతుల కోసం బ్రిటిష్ నిర్మించిన జీవనకాలువ నేడు అక్రమార్కుల బలి**

కాళంగి నది నుంచి దొరవారిసత్రం సూళ్లూరుపేట తడ ఉన్న చెరువులకు నీటి సరఫరా కోసం బ్రిటిష్ హయాంలో నిర్మించిన నర్రికాలవ ఆ కాలంలో వ్యవసాయదారులకు ప్రాణాధారం. ఎనిమిది నుంచి పది మీటర్ల వెడల్పుతో, ఇరువైపులా మూడు మీటర్ల బలమైన కట్టలతో నిర్మించిన ఈ కాలువను జీప్ ట్రాక్ అని కూడా పిలిచేవారు. అధికారులు జీబులు వేసుకుని ఈ కట్టపై పయనిస్తూ కాలువను పరిశీలించేవారు. అలాంటి చారిత్రాత్మక కాలువ నేడు స్వలాభం కోసం అధికారుల మౌన ఆశీర్వాదంతో అక్రమార్కుల చేతిలో విధ్వంసం కావడం ప్రజలు విచారంగా చూస్తున్నారు. 17 వేల ఎకరాల రైతాంగ భవిష్యత్తు అంధకారంలో ఈ కాలువ ద్వారా 17 వేల ఎకరాల ఆయకట్టు రైతులు సాగు చేస్తున్నారు. కానీ రెండు నెలలుగా నర్రికాలవ ధ్వంసం అవుతున్నా ఇరిగేషన్ అధికారులు కాలువకు సంబంధించిన ఏ చర్యలు తీసుకోకపోవడం రైతుల్లో తీవ్ర ఆవేదనకు దారితీసింది. జనాలు నేరుగా ప్రశ్నించగా ఇరిగేషన్ ఏ ఈ, డి ఈలు మాకు ఇప్పుడే తెలిసింది మేము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని చెప్పడం హాస్యాస్పదంగా మారింది..ఊరి నడిబొడ్డున నెలలుగా జరుగుతున్న విధ్వంసం మాకు తెలియదు' అంటూ తప్పించుకోవడంలో ఆంతర్యం ఏమిటి? ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**మున్సిపాలిటీ చేతులెత్తి పడింది :** ఈ ఘటనపై మున్సిపల్ అధికారులను వివరణ కోరగా మా కాలువను అతడు మూసేసినా మేము ఏమీ చేయలేం ఇది ప్రైవేటు స్థలం అంటూ ఎమ్మార్వో చెప్పారు. మేము జోక్యం చేసుకోలేం అని వారు చెప్పడం ప్రజల్లో మరింత అనుమానాలు రేకెత్తిస్తోంది. ఒక ప్రైవేటు వ్యక్తి నేరుగా నర్రికాలవలో మురికి నీరు కలిపేస్తుంటే మున్సిపాలిటీ: మాకు సంబంధం లేదు ఇరిగేషన్ మాకు తెలియదు అంటూ అటు ఇటు తిప్పడం ఆశ్చర్యకరం.

**ఫ్లెమింగో పక్షుల మరణం రైతుల పంటలు నాశనం**



అధికారులు కాసుల కోసం చేసే పనులకు మూగజీవులు బలి అవుతున్నారు. గతంలో ఇదే కలుషిత నీటితో చెరువులో తిన్న ఫ్లెమింగో పక్షులు 25–30 వరకు చనిపోయాయి. రైతులు ఈ నీటితో పంటలు సాగు చేసి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.

**–నాగేంద్రబాబు సూళ్లూరుపేట**



**గుడి ముందు మురికి నీరు ఆధ్యాత్మికతకు అవమానం**

ఆధ్యాత్మిక చింతన ఉన్న ప్రదేశాన్ని స్వలాభం కోసం ధ్వంసం చేయడం మంచిది కాదు. వినాయక స్వామి గుడి ముందు మురికి కాలువ నిర్మించడం భక్తుల మనోభావాలను అవమానపరచడమే

**– స్థానిక నివాసి బాలు**

# వైద్య విద్య ప్రవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

**• పిపిపి మోడల్ పై వైసిపి పోరు • వచ్చేది జగనన్న ప్రభుత్వమే**

**• కోటి సంతకాల సేకరణలో సత్యవేడు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మస్తానీ**

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:



వైద్య విద్యను ప్రవేటీకరించడానికే పిపిపి మోడల్ ను కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకురావడం జరిగినది అని సత్యవేడు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మస్తానీ తెలిపారు. గురువారం సత్యవేడు ప్రాంతాలలోని ప్రజల వద్దకు వెళ్లి వైద్య విద్య ప్రవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమమును సత్యవేడు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మస్తానీ ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా మస్తానీ మాట్లాడుతూ ప్రైవేటు పెట్టుబడుల కారణంగా సామాన్యుడికి వైద్యం దూరం అవుతుందని, ప్రభుత్వ కోట వైద్య సీట్లు తగ్గి పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. తాము ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ప్రతిపాదించి నిర్మాణాలు కూడా ప్రారంభించామని నేడు కూటమి ప్రభుత్వం ఆ జీవోలను మార్చేసి ప్రైవేటు యాజమాన్యాల ఆధ్వర్యంలో నడిచే ట్రస్టులకు కట్టబెట్టాలని చూస్తుందన్నారు. పిపిపి మోడల్ సామాన్యుల వైద్య సేవలు ఎంబిబిఎస్ చదువుకునే విద్యార్థులపై గణనీయ ప్రభావం చూపనుందన్నారు. రానున్నది జగనన్న ప్రభుత్వమే కావున ప్రజలందరికి రానున్న కాలంలో మంచిరోజులు వస్తాయన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం వల్ల ఉచిత చికిత్సలు అందించడం ద్వారా ఆరోగ్య సేవలు అందుబాటులోకి వస్తాయి. కానీ పిపిపిలో ప్రైవేటు భాగస్వాములు పాల్గొడంతో ఉచిత చికిత్సలు అందడం కష్టం అవుతుంది. పేదలకు, మధ్య తరగతి ప్రజలకు ఉచిత చికిత్సలు అందక ఇబ్బందులు పడవలసి వస్తుంది. అలాగే ఈ ప్రభావం వారి కుటుంబ ఆర్థిక వ్యవస్థపై పడి జీవితాలు నాశనం అవుతాయన్నారు.

# మార్కెట్ కమిటీ సభ్యురాలుగా కంద్రిగ.జయకుమారి నియామకం

ప్రజాభూమి ప్రతినిధి – రేణిగుంట



భారతీయ జనతా పార్టీ రేణిగుంట మండల ఉపాధ్యక్షులు కంద్రిగ యతీంద్ర రెడ్డి సతీమణి కంద్రిగ జయ కుమారిని శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యురాలుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగినది. ఈ సందర్భంగా కంద్రిగ.జయకుమారి" మాట్లాడుతూ..నన్ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, భారతీయ జనతా పార్టీ అధినేతలు రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, ప్రత్యేకించి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు శ్రీకాళహస్తి అసెంబ్లీ ఇంచార్జీ కోలా ఆనంద్ లకు కంద్రిగ.జయకుమారి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన సభ్యురాలుగా నియమించబడిన కంద్రిగ.జయకుమారికీ జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ.బాలాజీ, ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు పూజారి.ప్రేమ్ కుమార్ రెడ్డి, వన్నెరెడ్ల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టరు జీ.పాలెం తేజోవతి, మండల సీనియర్ నేతలు జీ.పాలెం కృష్ణారెడ్డి, జాన్ మధుకర్, శ్యాంచంద్ గెహ్లాట్, అన్నపూర్ణమ్మ, రాజా రాయల్, మునివేలు, రమణారెడ్డి, కుద్రకాల్వ వేణు, మేకల.గురవయ్య, భీమవరం.నరేష్, వెంకటముని రెడ్డి, భాస్కర్, ఆనంద్, వేణు, హరీష్, అశోక్, మణి, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు...

# నేదురుమల్లి హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా కోట మండలం కొత్తపాలెం గ్రామంలో వైసీపీ యువ నాయకులు నేదురు మల్లి. హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నాడు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ.మురళీధర్ ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో నేదురుమల్లి.హరీష్ రెడ్డి మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 17 మెడికల్ కాలేజీలను అందులో ఏ 7 మెడికల్ కాలేజీలను పూర్తి చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేదలకు లక్షల్లో ఖర్చుయేటువంటి మెడికల్ విద్య వైద్యాన్ని కేవలం సంవత్సరానికి 15000 రూపాయలుచొప్పున ఐదు సంవత్సరాలుగాను 75 వేల రూపాయలతో మెడికల్ విద్యను పూర్తి చేస్తుండగా ఈ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటినుంచి పి4 పద్ధతి ద్వారా మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసి పేదలకు అన్యాయం చేస్తుందని అన్నారు. కోట మండల పార్టీ అధ్యక్షులు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కోటి సంతకాల సేకరణ కొత్తపాలెం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి పేదప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించివారి మద్దతు ద్వారా సంతకాలు సేకరించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో రమేష్, కిరణ్ హరీష్, పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు...

# గోవిందపల్లి హై స్కూల్ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం

**కోట మండలం టీడీపీ ఎస్సి సెల్ అధ్యక్షులు తిరుమూరు మురళి**




ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం, కొత్తపట్నం పంచాయతీ, గోవిందపల్లి గ్రామంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ చైర్మన్ ఎలక్షన్ సాఫీ జరిగింది. ఈ ఎలక్షన్లో చైర్మన్ గా ఇన్నమాల.వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ గా స్వాతి, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గతంలో వివాదాస్పదంగా మారిన ఈ ఎన్నిక ఎమ్మెల్యే పాశిం.సునీల్ కుమార్ చొరవతో గురువారం ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా కోట మండల ఎస్సీఎల్ అధ్యక్షులు తిరుమూరు.మురళి మాట్లాడుతూ..చైర్మన్, వైస్ చైర్మన్ ఇన్నమాల.వెంకటేశ్వర్లుకి స్వాతికి శుభాకాంక్షలు తెలిపారు. స్కూల్ ఎన్నికలు ఏకగ్రీవం చేయడానికి సజావుగా సాగడానికి సహకరించిన ప్రజా నాయకులు, గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం.సునీల్ కుమార్ కి, దువ్వూరు రామలింగారెడ్డికి, ముత్యాలమ్మ గుడి ఛైర్మెన్ చిల్లకూరు.దశరదరామి రెడ్డికి, ఉప్పల.బాలకృష్ణకి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో ఈ ఎన్నిక ప్రశాంతంగా జరిగిందన్నారు. హైస్కూల్ అభివృద్ధికి ఎమ్మెల్యే పాశిం.సునీల్ కుమార్ పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. చైర్మన్, వైస్ చైర్మన్ హైస్కూల్ అభివృద్ధికి నిబద్ధతతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమం ఎటువంటి లోటు పాట్లు లేకుండా చేయడానికి సహకరించిన ఎంఈఓకి, స్కూల్ హెచ్ఎంకి, స్కూల్ బృందానికి, పోలీస్ యంత్రాంగానికి, అదేవిధంగా కొత్తపట్నం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుపతి పార్లమెంట్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి ఇనమాల అనొక్ కి, పాలెం పెద్దలు, కాపులుకు, సిద్ధవరం పంచాయతీ పెద్దలు ఇంగిలాల.రామయ్యకి, ఆయకట్టు చైర్మన్ కుమారి శ్రీకృష్ణకి, జరుగుమల్లి కోటేశ్వరరావుకి, బీసీ నాయకులు చెన్నపట్నం.సీనయ్య కి, కోట మండల యువత అధ్యక్షులు చల్ల.సురేష్కి, కోట మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కావలి.చిరంజీవికి, నెల్లిపూడి.వెంకటకృష్ణయ్యకి రుణపడి ఉంటామన్నారు...

# నాగలాపురంలో నేడు ప్రజా దర్బార్

నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి



నాగలాపురం మండల కేంద్రంలోని వర్తక సంఘ కళ్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 9:30 గంటల నుండి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సత్య వేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా కోఆర్డినేటర్ కు నేరులో సమర్పించాలని కోరారు. వీలైనంతవరకు కొన్ని సమస్యలు అప్పటికప్పుడే పరిష్కారమవుతుందని తెలిపారు. మండలంలోని కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనే కార్యక్రమం విజయవంతం చేయాలని శ్రీనివాస్ యాదవ్ కోరారు.

# రాష్ట్ర స్థాయి అండర్ - 14కు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఎంపిక

**కబడీ జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బత్తులవలం**

**విద్యార్థి యస్.అఖిల ఎంపిక**



ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

చిత్తూరు జిల్లా కబడీ జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బత్తులవలం విద్యార్థి యస్.అఖిల ఎంపిక అయ్యారు. మచిలీపట్నంలో జరుగు రాష్ట్ర పోటీల్లో ఎంపికైన యస్.అఖిలను, వ్యాయామ దర్శకులు బి.కుమార్ ను ప్రధానోపాధ్యాయులు ఏ.ఎం టి.జయసుధ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు...

# కమిషనర్ యన్.మౌర్యను మర్యాద పూర్వకంగా కలిసిన కార్యనిర్వాహణ అధికారి

ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గుడిమల్లం శ్రీపరశు రామేశ్వర స్వామి దేవస్థానం సంబంధించి సూచిక బోర్డులను తిరుపతి పట్టణం నందు ఉంచుకొనుటకు నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్యని కలిసి గుడిమల్లం టెంపుల్ కార్యనిర్వాహణాధికారి వినతిపత్రం సమర్పించినారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే అనుమతి ఉత్తరాలు ఇవ్వగలరని తెలియజేసినారు. ఈ సందర్భంగా కమిషనర్ కి స్వామి వారి ప్రసాదాలు అందజేశారు...

# టిడిపి నేత వర్ల రామయ్యను కలిసిన ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు బల్లి ఉదయ్

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు



తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం ఆరూరు గ్రామానికి చెందిన యువనాయకులు, టీడీపీ చిట్టమూరు మండలం ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు బల్లి ఉదయ్ , పార్టీ సీనియర్ నేత, పొలిటికల్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు.పార్టీ విధానాలు, ప్రజా సేవా కార్యక్రమాలు, మరియు గ్రామస్థాయి బలోపేతంపై సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సందర్భంగా బల్లి ఉదయ్ , పార్టీ సంస్థాగత స్ఫూర్తిని గ్రామస్థాయికి చేర్చే దిశగా యువత కృషి తప్పనిసరి అని పేర్కొన్నారు. "గ్రామం నుండి గడపదాకా టీడీపీ సమాధానం వినిపించాలి" అని ఆయన అభిప్రాయపడ్డారు.వర్ల రామయ్య యువ నేతల ఉత్సాహాన్ని అభినందిస్తూ, పార్టీ పునర్నిర్మాణంలో కొత్త తరం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఆయన బల్లి ఉదయ్ వంటి నిబద్ధతగల నాయకులను ముందుకు తీసుకురావడమే భవిష్యత్తు రాజకీయాలకు బలం చేకూరుస్తుందని అన్నారు.ఈ భేటీ అనంతరం ఆరూరు యువనాయకులు బల్లి ఉదయ్ పట్ల పార్టీ వర్గాలలో ప్రశంసా జల్లు కురిసింది. స్థానిక నేతలు, కార్యకర్తలు, మరియు అభిమానులు సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ "ఆరూరు ప్రతినిధి పార్టీకి గర్వకారణం" అని పోస్టుల ద్వారా హర్షం వ్యక్తం చేశారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ గా రంగినేని చెంచయ్య నాయుడు నియామకం

ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు




తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా రంగినేని.చెంచయ్య నాయుడుని రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగినది. ఈ సందర్భంగా రంగినేని చెంచయ్య నాయుడు మాట్లాడుతూ..నన్ను శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల.పవన్ కల్యాణ్, భారతీయ జనతా పార్టీ అధినేతలు రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్.మాధవ్, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, మరియు ఏర్పేడు మండల టీడీపి అధ్యక్షులు పేరం.నాగరాజు నాయుడుకు టీడీపి కార్యకర్తలుకు కృతజ్ఞతలు తెలిపారు...

# అత్యంత వైభవంగా ముగిసిన కార్తీకమాసం

**మాసం రోజులు విశేష పూజలు అందుకున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి**

**స్వామివారికి నిత్యసేవలు అందించిన ఆలయ ధర్మకర్త నేదురుమల్లి.ప్రసేన్ కుమార్ రెడ్డి, మైథిలి, దంపతులు**

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతిజిల్లా కోట మండలం కొత్తపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త నేదురుమల్లి.ప్రసేన్ కుమార్ రెడ్డి మైథిలిల ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా నెల రోజుల పాటు స్వామి వారికి నిత్యము విశేష పూజలు, ప్రత్యేక అలంకరణలు, భక్తుల కీర్తనలతో భజన కార్యక్రమాలతో స్వామి వారు విశేషసేవలు అందుకున్నారు. కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా గత నెల 22వ తేదీన ప్రారంభమైన ప్రత్యేక కైంకర్యాలు గురువారం నాడు కార్తీక అమావాస్య మరియు కార్తీకమాసం ముగింపు సందర్భంగా ఆలయ అర్చకులు సీతారామయ్య దంపతులు, రాజశేఖర్ దంపతులు, పి.వి.యస్.నారాయణ రావు దంపతులుచే ఏకరుద్ర పారాయణం, అభిషేకాలు, ఆలయంలో ఉసిరికకు విశేషపూజలు, జరిపించారు. సత్య సాయిబాబా 100వ జన్మదిన సందర్భంగా ఆలయంలో సాయి భక్తులచే భజన కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమానికి విశేషంగా భక్తులు విచ్చేసి స్వామివారికి కీర్తనలు ఆలపించారు. గోవిందనామ స్మరణలతో మంగళ హారతులతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. 500 మంది భక్తులు విశేషంగా విచ్చేసి వనభోజనాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పేదలుకు వృద్ధులకు దుప్పట్లు అందజేశారు...



# ప్రజాభూమి

జనరల్

శుక్రవారం, నవంబరు 21, 2025



“అన్న”మమోఘం పరబ్రహ్మస్వరూపం..

# పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లు..

## జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
అన్నం పరబ్రహ్మస్వరూపమని సృష్టిలో సర్వ ప్రాణులకు ఆహారం ఎంతో ముఖ్యమని పేద వాడి ఆకలి తీర్చేందుకు ఏర్పాటు చేసిన గౌరవ ముఖ్యమంత్రి సంకల్పానికి అనుగుణంగా అన్నార్తులకు ఆత్మీయత పంచే అన్న క్యాంటీన్లలో నిర్వహణ పరంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ల నిర్వహణ పరిశీలనలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పటమట హైస్కూల్ రోడ్డులోని అన్న క్యాంటీను సందర్శించి నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా అన్న క్యాంటీన్లో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ 5 రూపాయలు చెల్లించి క్యూ లైన్లో అల్పాహారం తీసుకున్నారు. ఉదయం అల్పాహారం కోసం వచ్చిన వారితో కలిసి అల్పాహారం స్వీకరిస్తూ క్యాంటీన్లో అందించే ఆహార పదార్థాల నాణ్యత ఎలా ఉంది? రుచి సుచి లు ఎలా ఉన్నాయని అని అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాల పట్టిక, టోకెన్ కౌంటర్, డైనింగ్ ఏరియాతో పాటు సరఫరా చేస్తున్న తాగునీటిని పరిశీలించారు.అనంతరం అన్న క్యాంటీన్ నిర్వాహకులతో మాట్లాడుతూ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసిన సకల్పాన్ని దృష్టిలో పెట్టుకోవాలని క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, అపరిశుభ్రత అనేది మచ్చుకైనా కనిపించకూడదని సిబ్బందికి స్పష్టం చేశారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

ఆకలితో ఉన్నవారికి పట్టెడ న్నం పెట్టడంలో ఉన్న ఆనందం మరెక్కడా లభించదని, ఇలాంటి మంచి కార్యక్రమంలో పనిచేసే భాగ్యం కలగడం అదృష్టంగా భావించి నిబద్ధతతో సేవలందించాలని సూచించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యాంటీన్ ను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అన్న క్యాంటీన్ నిర్వహణలో ప్రజా అభిప్రాయం సేకరించేందుకు క్యూఆర్ కోడ్ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజా అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకుని మరింత సమర్థవంతంగా అన్న క్యాంటీన్లను నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.పరిశీలనలో నగర పాలక సంస్థ సిటి ప్లానర్ కె. సంజయ్, జోనల్ కమీషనర్ షమ్మి, హెల్త్ ఆఫీసర్ డా. గోపాల్ నాయక్, సిఇ సత్య కుమారి, ఎసిపి మోహన్ బాబు తదితరులు ఉన్నారు.

## భారీ యంత్రాల తయారీ యూనిట్‌కు ప్రభుత్వం ఆమోదం



డోజ్కో కంపెనీ ప్రతినిధులు స్పీకర్ అయ్యన్నపాత్రుడి తో భేటీ

ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి :
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ ఎర్త్‌మూవింగ్ పరికరాలు మరియు వాటి విడిభాగాల తయారీ యూనిట్‌ను స్థాపించడానికి ప్రముఖ సంస్థ డోజ్కో (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను అనకాపల్లి జిల్లాలోని మాకవరపాలెం వద్ద సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో నెలకొల్పడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సుమారు ₹1234 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు కానున్న ఈ కంపెనీ కార్యకలాపాలు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో, డోజ్కో కంపెనీ ప్రతినిధులు గురువారం నాడు స్పీకర్ అయ్యన్నపాత్రుడు క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. కంపెనీ తరపున జీఎం (జనరల్ మేనేజర్) ఫైనాన్స్ చంద్రశేఖర్ మరియు ఏజీఎం (అసిస్టెంట్ జనరల్ మేనేజర్) రామారావు ఈ భేటీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి, ముఖ్యంగా అనకాపల్లి జిల్లా మాకవరపాలెం పరిశ్రమలకు హబ్‌గా మారనున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. పరిశ్రమలు ఈ ప్రాంతానికి రావడం వలన యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పన జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ఉన్నారు.

## అన్ని రంగాల్లో విజేతలుగా నిలవాలి- కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె
విద్యార్థులు తమ ప్రతిభతో అన్ని రంగాల్లో విజేతలుగా నిలవాలని స్థానిక శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి వెల్లడించారు. వేంపల్లె శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు నందిని, గౌరిదేవి, తనుశ్రీ, పూర్ణిమ, సుచిత్ర, చరణ్ లు విజేతలుగా నిలిచి ప్రశంస పత్రాలు, బహుమతులు పొందారని కరస్పాండెంట్ తెలిపారు. అనంతరం ఆ విద్యార్థులను ప్రోత్సాహం అందించి, ఘన సన్మానం చేశారు. ఈ విజయాలు సాధించడం గర్వకారణం అని, మరెన్నో విజయాలు సొంతం చేసుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలను సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నిద్ర లేకుండా చేస్తున్న దొంగలు

50 వేలు విలువచేసే డ్రిప్పు పరికరాలు చోరీ

ప్రజాభూమి,పులివెందుల
దొంగలు పులివెందులలో అన్నదాత కడుపు కొడుతున్నారు. పులివెందుల రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న భూములే టార్గెట్. మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం, వెలమవారిపల్లె గ్రామాలలో కేబుల్ చోరీ చేసిన దొంగలు రైతులను కునుకు లేకుండా చేస్తున్నారు. తాజాగా బుధవారం రాత్రి మెడికల్ కళాశాల సమీపంలో ఒక రైతు తోట గడిలో ఉన్న 50వేల రూపాయలు విలువ చేసే కొత్త డ్రి ప్పు పైపులు, మోటర్, పురుగుల మందు పిచికారి చేసే స్ప్రేయర్ ను ఎత్తుకెళ్లారు.
ఉదయమే తోటకు వెళ్లి చూడగా చోరీ జరిగిన విషయం తెలుసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు రైతు తెలిపారు. దొంగలపై నిఘాపుంచి దొంగతనాలను అరికట్టాలని రైతులు పోలీసులను వేడుకుంటున్నారు.

## గ్రామీణ మహిళలకు నైపుణ్య శిక్షణా కార్యక్రమం



ప్రజాభూమి, పులివెందుల
డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొందురులోని గ్రామీణ మహిళలకు వివిధవృత్తుల కు సంబంధించిన నైపుణ్యత సాధించడం ఎలా అనే అంశంపై తొందూరులోని డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ వ్యవసాయ క్షేత్రంలో గురువారం సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ చైర్మన్, ఇండిపెండెంట్ సైంటిస్ట్ రామిశెట్టి శివశంకర్ మాట్లాడుతూ గ్రామీణ మహిళలు వివిధ అంశాలలో నైపుణ్యత సాధికార త సాధించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామాల లో ఆవు పేడతో ఎన్నో రకాల వస్తువులు తయారు చేసి వాటిని విక్రయం చడం వల్ల గ్రామీణ మహిళకు ఆర్థిక స్వయం సమృద్ధి తో పాటు వారు సామాజిక గా ఎదగడానికి ఉపయోగపడుతుంది అన్నారు. ఆవు పేడతో దీపాలు, దేవుడి బొమ్మలు,రాఖీలు, పిడకలు, ఇటుకలు, యాంటీ రేడియేషన్ చిప్స్, ఎయిర్ ప్యూరిఫై చిప్స్,దూపం అంతేకాకుండా ఘన జీవా మృతం, వంట చెరకు గా ఉప యోగించ వచ్చు అని తెలియజేశారు.ఇవన్నీ పర్యావరణ అనుకూల మైన,ప్రకృతి స్నేహ పూర్వక మైనవి,అంతే కాకుం డా దీని వలన సాంప్రదాయ గ్రామీణ చేతివనుల నైపుణ్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ మహిళలు స్వయం సహాయక సంఘం మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల పట్ల సేవాగుణంతో పనిచేయాలి

- ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ రహంతుల్లా



ప్రజాభూమి,వేంపల్లె:
సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రజల పట్ల సేవాగుణం కలిగి పని చేయాలని ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా కోరారు. గురువారం ఆ పార్టీ సభ్యులతో కలిసి ఆధార్ కార్డు డెమో నోటీస్ బోర్డుపై అతికించారు. ప్రజలు కూడా సంబంధిత సేవలపై గల రుసుం లను మాత్రమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్ సభ్యులు పీరుబాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్న బిటెక్ రవి



ప్రజాభూమి, పులివెందుల టౌన్
ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, పులివెందుల టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) అన్నారు. పులివెందు ల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో గురువారం ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా విని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారు లతో చరవాణిలో మాట్లాడే సమస్యను పరిష్కరిం ప జేయాలని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చాక రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. త్వరలోనే నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయ న్నారు. అనంతరం అక్కడ వచ్చిన వారి అర్జీలను స్వీకరించి వారి సమస్యలను పరిష్కరింపజేసేం దుకు కృషి చేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఎన్,ఎం,ఎంఎస్ కు పోటీపడే విద్యార్థులకు అద్భుత అవకాశం

వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్ఎంఎంఎస్ (జాతీయ ప్రతిభా ఉపకార వేతనా లు)నమూనా పరీక్ష

ప్రజాభూమి,పులివెందుల
వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్ఎంఎంఎస్ నమూనా పరీక్షలను నిర్వహి స్తున్నట్లు అసోసియేషన్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిద్య, విలువలు, విశ్వసనీయతలే పునాదిగా ఆవిర్భవించిన వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యా యుల సమస్యలకు సకాలంలో స్పందిస్తూ,వాటి సత్వర పరిష్కారానికై చొరవ చూపుతూ,అనతి కాలంలోనే అందరి ఆదరాభిమానాలను చూరగొన్న విషయం అందరికీ తెలిసిందేనని వార న్నారు. ఉపాధ్యాయుల ప్రయోజనాలను కాపాడడంలో రాజీలేని పోరాటం సాగిస్తున్న అసోసియేషన్ ఉపాధ్యాయుల ట్రాన్స్ఫర్స్, ఐటీ రిటర్న్స్ ,వంటి సందర్భాలలో ఉపాధ్యాయులకు సదా అందుబా టులో ఉంటూ సలహాలు, సూచనలు, సాంకేతిక సహకారం అందిస్తున్న సంగతి ప్రతి ఒక్కరికి తెలియనిది కాదన్నారు. చదువులో చురుగ్గా ఉండి, ఆర్థికంగా వెనుకబడిన విద్యా ర్థులను ప్రోత్సహిస్తూ విద్యార్థి నేస్తంగానూ వెలుగొందు తోంది వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి జాతీయ ఉపకార వేతనాల పరీక్ష ఎన్ఎంఎంఎస్ రాసే 8వ తరగతి విద్యార్థుల కు నమూనా పరీక్ష నిర్వహించడం ద్వారా అద్భుత అవకాశాన్ని కల్పిస్తోంది అన్నారు. ఎన్ఎంఎంఎస్ ఆశావహులకు ఎంతగానో ఉపకరించే ఈ నియోజ కవర్గస్థాయి పరీక్ష వివరాలు వారు వెల్లడించారు. పరీక్ష తేదీ30- 11 - 2025, ఆదివారంసమయం: ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు,ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్), అహోబిలాపురం, పులివెందులలో జరుగుతాయ న్నారు.ఒక్కో పాఠశాల నుంచి ఎంత మంది విద్యార్థులైనా పాల్గొనవచ్చు అని వారు తెలిపారు. అందరికీ మధ్యాహ్నం భోజనం సౌకర్యం, భోజనం అనం తరం ఫలితాలు ప్రకటించి,బహుమతులు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ప్రథమ బహు మతి:5000, రూపాయలు,ద్వితీయ బహుమతి. 3000 రూపాయలు, తృతీయ బహు మతి. 2000 రూపాయలు, ఒక్కొక్కరికి 500 రూపాయలు చొప్పున 10 మందికి కంటెలి జెన్సీ బహుమతులు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలోని పాఠశా లల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది విద్యార్థులను ఈ పరీక్షకు సన్నద్ధం చేసి ఎక్కువ మంది విద్యార్థులను తీసుకురావలసిం దిగా విజ్ఞప్తి చేశారు.మరిన్ని వివరాలకుఫోన్ నెంబర్లు కు 98855 60568,8639345661,8978011171,9014998879,8074158249 సంప్రదించాలన్నారు.

## స్వదేశీ వస్తువుల పై ప్రజలకు అవగాహన

- బిజెపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్



ప్రజాభూమి, వేంపల్లె
వేంపల్లి రాజీవ్ కాలనీలో స్వదేశీ వస్తువుల ప్రాముఖ్యత పై బిజెపి వాణిజ్య విభాగం కడప జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్ ప్రజలకు అవగా హన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, ప్రజలకు స్వదేశీ వస్త్రాలు ఉపయోగించడం దేశ ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలియజేశారు. ప్రతి కుటుంబం స్వదేశీ వస్తువుల వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగిశెట్టి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి బాబా బోధించిన జీవితం, విలువలు.. మంచితనం వైపు మానవాళిని నడిపిస్తాయి

శాంతి ఉన్నచోట పరిష్కారాలు సహజంగానే అనుసరిస్తాయి

ప్రశాంతి నిలయంలో నిర్వహించిన 11వ ప్రపంచ సదస్సులో భారత రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ జైరాం గడ్కరీ



ప్రజాభూమి, ప్రత్యేక ప్రతినిధి, అనంతపురము/ప్రశాంతి నిలయం
భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధించిన జీవితం, విలువలు.. మానవాళిని మంచితనం వైపు నడిపించే దిక్సూచీలని, ప్రతి ఒక్కరినీ గొప్ప పని చేయడానికి ప్రేరేపిస్తాయని భారత రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ జైరాం గడ్కరీ అన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జరిగిన 11వ ప్రపంచ సదస్సులో భాగంగా గురువారం ఆయన ప్రశాంతి నిలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి బాబా మహా సమాధి వద్ద ప్రణమిల్లి నమస్కారం చేశారు. అనంతరం ప్రశాంతి నిలయంలోనిసాయి కుల్వంత్ హాల్‌లో జరిగిన సభలో ప్రసంగిస్తూ, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధ నల నుంచి ప్రేరణ పొందిన హృదయ పూర్వక ఆలోచనలను ఆయ న పంచుకున్నారు.



ప్రశాంతి నిలయంలో భక్తి, విలువలను చూసిన తర్వాత తాను ఎవరికీ మార్గనిర్దేశం చేయడానికి రాలేదని, మరింత మంచి పని చేయడానికి ప్రేరణ పొందానని ఆయన సవినయంగా పేర్కొన్నారు. సరళత్వాన్ని నొక్కి చెబుతూ, తాను ఇంజనీర్, లేదా సాంకేతిక నిపుణుడిని కాదని, మంచి విద్య, గొప్ప సహవాసం, నీతిమంతుడైన జీవన పరివర్తన శక్తిని - మంచి మానవుడిని రూపొందించే లక్షణాలను విశ్వసించిన వ్యక్తినని ఆయన అన్నారు. జీవితంలో శాంతి యొక్క ప్రాముఖ్యతను గడ్కరీ ప్రస్తావిస్తూ.. శాంతి ఉన్నచోట పరిష్కారాలు సహజంగానే అనుసరిస్తాయన్నారు. దేవుడు ఇప్పటికే అవసరమైన దానికంటే ఎక్కువ ఇచ్చాడని, వర్తమానంలో జీవించడం ఆనందాన్ని తెస్తుందని, భవిష్యత్తు గురించి చింతించడం ఆందోళనను తెస్తుందని ఆయన అన్నారు. ఒక ప్రముఖ వ్యక్తి చెప్పిన మాటలను గుర్తుచేసుకుంటూ.. “ఆకలితో ఉన్న వ్యక్తికి ఆధ్యాత్మికతను నేర్పించవద్దు.. ముందుగా సేవ చేయుము..” ఆయన అన్నారు. మంచి ఆలోచ నలు దేనినైనా మార్చగలవని, అలాగే, పేదరికాన్ని నిర్మూలించడానికి సాంకేతికత, ఆవిష్కరణల ద్వారా జ్ఞానాన్ని సంపదగా మార్చడంలో ఉన్న ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.

## నాడు రాజారెడ్డి రాజ్యాంగ పాలన..నేడు భారత రాజ్యాంగ పాలన

-పలకరించడానికి వెళితే దాడి చేసినట్లు ప్రచారం

-విలేకరుల సమావేశంలో టిడిపి మహిళా నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
గత వైసిపి ప్రభుత్వంలో మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాజారెడ్డి రాజ్యాంగంతో రాష్ట్రాన్ని పరిపాలించారని, కూటమి ప్రభుత్వం సిఎం నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం తోనే రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్. టి రామాంజినమ్మ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ క్యాంప్ కార్యాలయం వద్ద టిడిపి మహిళలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వైసిపిపై మండి పడ్డారు. గత వైసిపి ప్రభుత్వంలో హిందూపురం నియోజకవర్గం అభివృద్ధి ఏమాత్రం జరగలేదన్నారు. కబ్జాలు, ఇసుక, మట్టి దందా, లిక్కర్ దందాలు చేసి వైసిపి నాయకులు జేబులు నింపుకున్నారని ఆరోపించారు. అదే కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో నియోజక వర్గం అభివృద్ధి దిశలో ముందుకెళుతుందన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు లేనిపోని అబండాలు వేస్తున్నారని విమర్శించారు. బాలకృష్ణ ఓ వైపు సినీరంగంలో మరో వైపు రాజకీయ రంగంలో ఉంటూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ఎక్కడ ఉన్నా హిందూపురం అభివృద్ధి పైనే దృష్టి సారిస్తున్నారని చెప్పారు. ఈ విషయం వైసిపి నాయకులు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. బాలకృష్ణతో పాటు అయన భార్య వసుంధరకు సైతం హిందూపురంలోనే ఓటర్ లిస్ట్ ఉందని, ఆయన పక్కా లోకల్, నాన్ లోకల్ కాదన్న విషయాన్ని వైసిపి గుర్తు పెట్టుకోవాలన్నారు. వైసిపి ఇచార్జ్ దీపిక నాన్ లోకల్ అని ఎద్దేవా చేయడం సరికాదన్నారు. బాలకృష్ణపై అసభ్య పదజాలాలతో దూషించడంతో పార్టీ నాయకులు వైసిపి కార్యాలయానికి అడగడానికి వెళ్లారని, ఎవరూ దాడి చేయలేదన్నారు. అయితే వైసిపి నాయకులు టిడిపి నాయకులు వైసిపి కార్యాలయంపై దాడి చేసినట్లు ప్రచారాలు చేస్తున్నారని, అదంతా అవాస్తవమని టిడిపి మహిళలు ఖండించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వడ్డర్ల కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, కౌన్సిలర్లు భారతీ, నాగేంద్రమ్మ తదితరుల పాల్గొన్నారు.

## సిఎం మాటల్లో వాస్తవం లేదు..పచ్చి అబద్ధాలు

- కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి

ప్రజాభూమి, వేముల
సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయ ని ఏపి సిఎం చంద్రబాబు మాటల్లో వాస్తవం లేద ని, పచ్చి అబద్ధాలని కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. జిల్లా పర్య టన సందర్భంగా సిఎం చంద్రబాబు చేసిన వ్యా ఖ్యలు హాస్యాస్పదమన్నారు. ప్రధానమైన మూ డు హామీలు ఇంతవరకు అమలుకు నోచుకోలేదన్నారు. ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఆర్థిక సహాయం, అలాగే ఆడబిడ్డ నిధి కింద 19-59 ఏళ్ల మధ్య ఉన్న ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500 ల ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి 17 నెలలైన అమలు చేయలేదన్నారు. వీరిని నమ్మించి మోసం చేశారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకు పెన్షన్ ఇస్తామని సూపర్ సిక్స్ హామీల్లో చెప్పారని, ఇంతవరకు అతిగతి లేదన్నారు. అయితే సిఎం చంద్రబాబు సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని, ప్రతి హామీని అమలు చేశామని చెప్పడం విడ్డూ రం కాక మరేమిటి అని ప్రశ్నించారు.



అంతే కాకుం డా రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, ఈ పరి స్థితుల్లో తనకు సహక రిస్తే రైతులు మీసం మెలివేసేలా చేస్తానని సిఎం చంద్రబాబు చెప్పడం విడ్డూరమన్నారు. రైతు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సున్నావడ్డీ, పావలావడ్డీ పథకాన్ని నీరుగార్చారన్నారు. ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయని, యూరియా కొరత తీవ్రంగా ఉందని వాపోయారు. సబ్సిడీ విత్తనాలు సకాలంలో అందడం లేదని, వ్యవసాయం దండగ అనే పరిస్థితి నెలకొందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం పంచ పాండవులు మంచం కోళ్లలా తయారైందన్నారు. ఆ పథకంతో ఆర్థిక పరిస్థితి పూర్తిగా మారిపోయిందని చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. ఇప్పటికైనా రైతులు, ప్రజలకు, వివిధ వర్గాలకు న్యాయం చేయాలని తులసిరెడ్డి ప్రభుత్వాన్ని సూచించారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

# రాష్ట్ర విద్యాసంవత్సరంలో భాగంగా మండల అకాడమీ పోరం విజిట్లు



**ప్రజాభూమి ప్రతినిధి-కుక్కునూరు**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా మండల అకాడమిక్ ఫోరమ్స్ ఏర్పాటు చేయబడ్డాయని దీనిలో భాగంగా కుకునూరు మండలంలోని మండల అకాడమిక్ ఫోరంస్ ను ఏర్పాటు చేయడం జరిగిందని కుకునూరు మండల విద్యాశాఖ అధికారి ఎం కృష్ణ ప్రసాద్ తెలియజేశారు ఈ ఫోరం లో మండల విద్యాశాఖ అధికారులు వన్ మరియు టు నాలుగు కాంప్లెక్స్ క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు హై స్కూల్ సబ్జెక్టు వైస్ ఎక్స్పర్ట్ టీచర్లు ఏడుగురు ప్రైమరీ ఎక్స్పర్ట్ టీచర్లు ఐదుగురు వీరందరూ వారానికి రెండుసార్లు మండలం ప్రాతిపదికగా స్కూల్ విజిట్లు చేస్తారని తెలిపారు ఎం ఈ ఓ వన్ మరియు ఇద్దరు కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు హై స్కూల్ ఎక్స్పర్ట్ టీచర్ కలిసి హై స్కూల్ విసిట్ చేస్తారని మరొక ఎంఈఓ 2 క్లస్టర్ హెడ్మాస్టర్ లో ఐదుగురు ప్రైమరీ ఎక్స్పర్ట్ టీచర్లు మోడల్ ప్రాథమిక పాఠశాల విజిట్ చేస్తారని విజిట్ ముందు రోజు సంబంధిత హెడ్మాస్టర్లకు ఎంఈఓ సమాచారం అందిస్తారని తెలిపారు ఆరోజు ఏ ఉపాధ్యాయుడు సెలవు పెట్టరాదని అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు విజిట్ లో పరిశీలించే విషయాలను కూడా ఈ విధంగా పేర్కొన్నారు విద్యార్థులు ఉపాధ్యాయుల హాజరు సిలబస్ స్థితి టెస్ట్ బుక్స్ వర్క్ బుక్స్ నోట్ బుక్స్ కరెక్షన్లు నో బ్యాగ్ డే లో చేసే కృత్యాలు అభ్యసన ఫలితాలు ఎంతవరకు చేరుకున్నాయి అసెస్మెంట్ బుక్స్ ఆన్లైన్ ఎంట్రీ స్కూల్ ఎన్రోల్మెంట్ పెంపు పై చర్యలు జనరేషన్ విద్యార్థుల గైరహాజర్ కారణాలు హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు పరిశీలన మధ్యాహ్న భోజనం తనిఖీ పాఠశాల సంబంధిత రికార్డులు విద్యార్థుల యూనిఫామ్ బెల్ట్ షూ ప్రతి తరగతి విద్యార్థుల సబ్జెక్టు స్థాయి విసిటింగ్ రిజిస్టర్లో నమోదు ఎఫ్ ఏ వన్ మార్కుల ఎంట్రీ విద్యాప్రదేశ్ ఒకటి రెండు తరగతులు మరియు ఎఫ్ ఎల్ ఎన్ మూడు నాలుగు ఐదు తరగతులు ఈ అంశాలపై పర్యవేక్షణ ఉంటుందని ఎంఈఓ తెలిపారు ఈ నెలలో మండల అకాడమిక్ ఫోరం ఇజిట్లు పూర్తయ్యాక డైట్ లెక్చరర్లు డైట్ స్టూడెంట్స్ ఎస్సీఈఆర్టీ రాష్ట్ర సిబ్బంది మళ్లీ పాఠశాలను విసిట్ చేసి ఫోరం రిపోర్టుతో పోల్చి రాష్ట్రానికి సమగ్ర రిపోర్ట్ పంపిస్తారని ఎంఈఓ ఎం కృష్ణ ప్రసాద్ తెలిపారు.

## అంగన్వాడీలో పుస్తకాల పంపిణీ



**ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు**

ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పోతునూరు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు నోట్ పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు, ఎరిజర్లు పంపిణీ చేశారు. లైన్స్ క్లబ్ జిల్లా ప్రతినిధి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బివి రమణమూర్తి చిన్నారులకు అందజేశారు. అంగన్వాడి సిబ్బంది లైన్స్ క్లబ్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోడ్డు ఇరుపక్కల ఉన్న హెూర్డింగ్ తొలగింపు



**ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు**

16వ నెంబర్ జాతీయ రహదారిపై రోడ్డుకు ఇరువైపులా ఉన్న వివిధ ప్రకటనలకు సంబంధించిన హెూర్డింగ్లను అధికారులు తొలగిస్తున్నారు. వివరాలు ప్రకారం పెదపాడు మండలం కలపర్రు గ్రామం వద్ద రోడ్డు పక్కన ఆర్ అండ్ బి స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఉన్న హెూర్డింగ్లను అధికారులు తొలగిస్తున్నారు. ముందుగా హెూర్డింగ్ యజమానులకు నోటీసులు అందించినట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో ప్రకటన దారులు దగ్గరనుంచి ఎటువంటి స్పందన లేని క్రమంలో యంత్రాల సహాయంతో తొలగింపు కార్యక్రమం చేపట్టారు. మొన్నటిదాకా వివిధ ప్రకటనలతో రోడ్డు పక్కన ఒకదానికొకటి పోటీ పడే విధంగా మన హెూర్డింగులు పూర్తిగా తొలగిపోయాయి.రోడ్డుపై ఏ గాలి వానికి వచ్చినప్పుడు మీద పడతాయోన్న భయంతో నన్ను ప్రజలకు కొంత ఊరట లభించింది. దీంతోపాటుగా రోడ్డుకి టోల్గేట్ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాలు పైన కూడా దృష్టి సారించి ప్రమాదాలు నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## పేదవానికి సహాయ పడి ఆదుకుందాం

**-డాక్టర్ చప్పిడి**



**ప్రజాభూమి ప్రతినిధి -రామచంద్రపురం**

పేదవారికి సహాయపడాలని ముఖ్యంగా దివ్యాంగుల లాంటి వారిని మనకు తోచినంతలో వారికి సహాయ పడి ఆదుకోవాలని హెల్త్ అవేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు .కాకినాడ రూరల్ పరకాలువ గ్రామంలో ఆదరణ సరిగా లేని వాసంశెట్టి వెంకటలక్ష్మి దివ్యాంగురాలికి ఒక నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు పాతిక కేజీలు బియ్యంతో పాటు పప్పులు ,నూక ,ఆయిల్ తదితర కిరణ సామాగ్రి అందించడం అందజేశారు . హెల్త్ అవేర్ సభ్యులు కిరణ్ కుమార్ , బాల త్రిపుర సుందరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా,ఎంపీటీసీ ఎల్లబోయిన రామకృష్ణ వీరి గురించి తెలియజెయడంతో వెంటనే స్పందించి తిరుపతికి చెందిన హెల్త్ వేర్ సభ్యురాలు సంధ్యారాణి నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరిగిందన్నారు . కార్యక్రమంలో కౌశిక్ బాల, త్రిపుర సుందరి ,కిరణ్ , మల్లుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**తహసిల్దార్ పి.వి.చలపతిరావు.**



**ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**

ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తహసిల్దార్ పీవీ చలపతిరావు అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో గురువారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా అక్షరాస్యత దినోత్సవం అనంతరం వారోత్సవాల ముగింపు సభ నిర్వహించారు. గ్రంథాలయాధికారి మడివి భీమరాజు గ్రంథాలయ వారోత్సవాల నిర్వహణ నివేదికను అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్వో చలపతిరావు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ కనీస అక్షరాస్యతను కలిగి ఉండాలని అన్నారు. నిరక్షరాస్యులైన వయోజనులను విద్యావంతులుగా తీర్చదిద్దడానికి గ్రంథాలయాలు అక్షర కేంద్రాలుగా కూడా పనిచేయాలని సూచించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లు ఇంటర్నెట్ వాడకం తగ్గించుకుని, పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించుకోవాలని హితవు పలికారు. విద్యా రోహిణి హై స్కూల్ ప్రిన్సిపాల్ కొండేపాటి రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్నత అవకాశాలను దక్కించుకోవాలంటే విద్యార్థులు మెరుగైన ప్రతిభను సొంతం చేసుకోవాలని అన్నారు. గతంలో విజయాలను సాధించిన వారి మార్గాలను అనుసరిస్తూ, వారి స్ఫూర్తితో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా పోటీల పరిధిని మరిన్ని పాఠశాలలకు విస్తరించాలని సూచించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముదునూరి రవి వర్మ మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, మెమొంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు కరాటం సోంబాబు, కార్యదర్శి మంది రెడ్డి రవీంద్ర కుమార్, కోశాధికారి నున్న ప్రేమ్ కుమార్, సంయుక్త కార్యదర్శి ప్రగడ సూరి ప్రభాకర్, కమ్యూనిటీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కరిమికొండ శివాజీ, జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు గణేష్, తదితరులు హాజరయ్యారు.

# టేక్ వుడ్‌తో అందమైన కలాకృతులు

## ఆకర్షణీయంగా తయారైన రెండెడ్ల బండ్లు



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

టేకు వుడ్ తో కూడా అందమైన కళాకృతులు తయారు చేయొచ్చు అని నిరూపించారు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం దగ్గులూరు కు చెందిన వారు. ఈ గ్రామంలో వాసా కోటయ్య టేకు కర్రతో తయారుచేసిన రెండెడ్ల బళ్ళు, అలాగే ఫైబర్ తో తయారు చేసిన ఎడ్లు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. ఈ ఎడ్లను చూస్తే అచ్చం నిజం ఎద్దులు మాదిరిగా కనిపిస్తున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఫైబర్ తో తయారు చేసిన పెద్ద ఎద్దులు జత కలసి రూ. 1,20,000 ధరకు విక్రయిస్తామని తెలిపారు. టీపాయ్ మీద పెట్టుకోవడానికి రూ. 25000- ఎద్దుల బండి అలాగే కప్ బోర్డ్‌లో, పెట్టుకునేందుకు ఎద్దులతో కలిసిన బండి ఒకటి రూ. 4000, కొంచెం పెద్ద సైజులో రూ. 6000/ చొప్పున టేకు వుడ్‌తో తయారు చేసినవి విక్రయి స్తామని ఈ సందర్భంగా వాసా కోటయ్య తెలిపారు.

# సారా తయారీ కేంద్రాలపై పోలీసుల దాడి 1500 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



**ప్రజాభూమి ప్రతినిధి-కుకునూరు**

పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరావు ఆదేశాల మేరకు కుకునూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం రమేష్ బాబు ఆధ్వర్యంలో కుక్కునూరు ఎస్ఐ రాజారెడ్డి మరియు సిబ్బందికి రాబడిన సమాచారంపై వేలేరు శివారు పాములేరు వాగు దగ్గర అక్రమ సారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి 1500 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసి పాత్రలను స్వాధీనం చేసుకున్నట్లు కుక్కునూరు ఎస్సై రాజారెడ్డి తెలిపారు నాటు సారా ను తయారు చేసే వారి యొక్క వివరాల గురించి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సంబంధిత వ్యక్తులపై కుకునూరు పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు ప్రజల యొక్క ఆరోగ్యానికి హాని చేసేటటువంటి అక్రమసార తయారీని అరికట్టడానికి పోలీసులు తీసుకుంటున్న చర్యలకు ప్రజల సహకరించాలని భవిష్యత్తులో కూడా ఇటువంటి దాడులు కొనసాగుతాయని తెలియజేశారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజల యొక్క ఆరోగ్యానికి హానికరమైనటువంటి నాటు సారా తయారుచేసిన లేదా అమ్మకాలు చేసినటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని నాటు సారా అమ్మకాలు గానీ తయారీకి సంబంధించినటువంటి సమాచారం పోలీసు వారికి లేదా డయల్ 112 కు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు

## మాజీ ఎంపీ చింతా అనురాధను కలిసిన రాష్ట్ర కార్యదర్శి వెంకన్నాయుడు



**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంటరీ) గా నియమితులైన వంటెద్దు వెంకన్న నాయుడు అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింత అనూరాధ ని మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా నాయుడుకి అనురాధ శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట వైఎస్ఆర్సిపి అమలాపురం పట్టణ యూత్ అధ్యక్షులు కల్వకొలను ఉమా, చీకట్ల చిన్న, గొల్లపల్లి బాబి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన ప్రతి విద్యార్థి గ్రంథాలయంలో పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**ఏలేశ్వరం లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం**

**ఈలేసునగర్ పంచాయతీ వైస్ చైర్మన్ శిడగం త్రివేణి**

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం**



ఏలేశ్వరం లోని శాఖ గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం గురువారం గ్రంథాలయ పాలకుడు కవికొండల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలేశ్వరం నగర పంచాయతీ వైస్ చైర్పర్సన్ శిడగం త్రివేణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శిడగం త్రివేణి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతి విద్యార్థి గ్రంథాలయం లో పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంపొందించు కోవాలన్నారు. అనంతరం ఈ జాతీయ వారోత్సవాల్లో నిర్వహించిన వ్యాచ రచన తదితర పోటీలను విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రగాఢ ప్రయాగమూర్తి వాసా పుల్లయ్య మజ్జి నాగేశ్వరరావు శిడగం సత్యనారాయణ నరేష్,పి. కళ్యాణ్ ఎం.రజిని ఎ.శ్యామల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమృత హెూటల్ వద్ద అక్రమ గ్యాస్ సబ్సిడీ సిలిండర్లు పట్టివేత



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

రీజినల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి వారికి వాణిజ్య అవసరాలకు సబ్సిడి గ్యాస్ సిలిండర్లు వాడుచున్నట్లుగా వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఏలూరు పట్టణం, శాంతినగర్ మెయిన్ రోడ్ నందు నిర్వహించుచున్న అమృత హెూటల్ నందు తనికీ చేయగా 9 గృహ అవసరాల గ్యాస్ (సబ్సిడి గ్యాస్) సిలిండర్లు గుర్తించి మేనేజర్ అయిన బంకపల్లి దుర్గా ప్రసాద్ ను ప్రశ్నించగా, అతను వ్యాపార నిమిత్తం వాణిజ్య గ్యాస్ సిలిండర్లు బదులుగా గృహ అవసరాల గ్యాస్ (సబ్సిడి గ్యాస్) సిలిండర్లు వాడుచున్నట్లు తెలియచేసారు. ఈ తనిఖీలో రు.24,415/-లు విలువ కలిగిన 9 గృహ అవసరాల గ్యాస్ (సబ్సిడి గ్యాస్) సిలిండర్లు సీజ్ చేసి బంకపల్లి దుర్గా ప్రసాద్ పై నిత్యవసరవస్తువుల చట్టం 1955 ప్రకారం కేసు నమోదు చేయడమైనది. ఈ తనికీ నందు విజిలెన్సు ఎస్ ఐ నాగరాజు,రెవిన్యూ, పౌర సరఫరాల శాఖల అధికారులు పాల్గొనారు.

## ఏలూరు జిల్లా జాప్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం



**ప్రజాభూమిప్రతినిధి- ఏలూరు జిల్లా**

జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ( జాప్ ) ఏలూరు జిల్లా కమిటీ ని సభ్యులందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ కె.నరసింహారావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నారాయణ, డి మధుబాబు , జనరల్ సెక్రటరీగా డి సాయి మనోజ్, జాయింట్ సెక్రటరీలుగా కానుమోలు సుబ్రహ్మణ్యం, ఎల్ ఎల్ ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు, ట్రెజరర్ గా సోమేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి రాఘవయ్య , ఎంపిక కాగా మరో నలుగురు ఎగ్జిక్యూటివ్ నెంబర్లుగా నియమితులయ్యారు. ఎంపికైన కార్యవర్గమంతా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంఘపటిష్టతకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, క్షేత్రస్థాయిలో విలేకరులు పడే ఇబ్బందులు తొలగించడానికి కృషి చేస్తామని, తెలిపారు. అనంతరం సభ్యుల హర్షాతి రేఖాల మధ్య కేకు కట్ చేసి ఒకరికి ఒకరు అభినందనలు తెలియజేశారు. తమ ఎన్నికకు ఆమోదం తెలిపిన, సహకరించిన జాప్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ కి, రాష్ట్ర అధ్యక్షులు రవితేజకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోలవరం హైస్కూల్లో బాలికలకు కరాటే లో శిక్షణ.



**ప్రజా భూమి ప్రతినిధి - పోలవరం**

మండలంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న బాలికలకు కరాటేలో శిక్షణ ఇస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్. సత్యనారాయణ తెలిపారు. 8 నుండి 10 తరగతి వరకు తరగతి బాలికలకు సాయంత్రం ఒక గంట ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ట్రైనర్ టీ. తమ్మన్నదొర ఆధ్వర్యంలో నవంబర్ 1 నుండి డిసెంబర్ 31 వరకు ఈ కరాటే శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బాలికల ఆత్మరక్షణకు, ఆత్మవిశ్వాసానికి ఈ కరాటే శిక్షణ ఎంతగానో ఉపయోగపడతాయని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్ టీ. తమన్న దొర, ఉపాధ్యాయులు భవాని తదితరులు ఉన్నారు.

## బాలల హక్కుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి.

**-సిడిపిఓ ఎం. ఉమ.**



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా లంకలకోడేరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఐ సి డి స్ ప్రాజెక్టు పాలకొల్లు సీడీపీఓ ఎం ఉమ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. సీడీపీఓ మాట్లాడుతూ జీవించే హక్కు. రక్షణ హక్కు. అభివృద్ధి హక్కు. భాగస్వామ్య హక్కు. బాల్యవివాహాల చట్టం. పిల్లల యొక్క హక్కులు, పిల్లల కోసం రూపొందించిన చట్టాల గురించి వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో లంకలకోడేరు జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ ఎం కే రాజశేఖర్. జనార్ధన్ మరియు హై స్కూల్ సిబ్బంది. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుధ. మంగ. సత్య వేణి. మమత. పి హెచ్ ఎన్ పి ఎలిజిబెత్. హెల్త్ సూపర్వైజర్ ఎస్. కె. అమలేశ్వర రావు మహిళా పోలీసులు, అంగన్వాడి కార్యకర్తలు హెల్త్ అసిస్టెంట్లు. ఆశా కార్యకర్తలు. పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్ 14

శుక్రవారం 21, నవంబర్ 2025


## సత్తిబాబుకి అండగా పిఠాపురం జర్నలిస్టు అసోసియేషన్ యూనియన్



ప్రజాభూమి ప్రతినిధి–పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం, యండపల్లి మండలం జోన్నలగరవులో నివాసం ఉంటున్న జర్నలిస్ట్ సత్తిబాబు అనారోగ్యంతో బాధపడుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సత్తిబాబుకి అండగా పిఠాపురం జర్నలిస్టు అసోసియేషన్ యూనియన్ నిలబడింది ఈసందర్భంగా అధ్యక్షుడు రాయుడు శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్ట్ అయిన సోదరుడు దడాల సత్తిబాబు ఆరోగ్యం బాలేనందువల్ల ఫీస్టులా సర్జరీ చేయవలసి వచ్చిందని. అందుచేతన సోదరులందరూ కలిసి పిఠాపురం జర్నలిస్టు అసోసియేషన్ యూనియన్ తరపున రూ.5000/ రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగిందని మరియు సహాకరించిన సోదరులందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో అధ్యక్షలు రాయుడు శ్రీనుబాబు ,సెక్రటరీ చిన్ని, వైస్.ప్రెసిడెంట్ బి.సురేష్, టి.కామేశ్వరరావు, వై.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యల పరిష్కారం కొరకు తహసిల్దార్‌కు వినతిపత్రం



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యల పరిష్కారం కొరకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు గురువారం స్తానిక తహసిల్దార్ వై సరస్వతి కి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా విఆర్ఏ లు మాట్లాడుతూ 2018లో నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.6,500 నుండి 10,500 లకు వేతనం పెంచారనీ, డి ఏ రూ 300 రూపాయలు ఇచ్చారని, గత ప్రభుత్వం డిఏ ని కూడా ఉపసంహరించి రికవరీ చేశారనీ అన్నారు. ముఖ్యంగా విఆర్ఏ ల సమస్యలు ఉన్నాయని, గ్రామ రెవెన్యూ సహాయకులకు తక్షణమే పేస్కేలు అమలు చేయాలినీ, అర్హత ఉన్న వీఆర్ఎలకు వీఆర్వో గా ప్రమోషన్లు ఇవ్వాలనీ, ఏళ్ల తరబడి నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఎలుగా నియమించాడాలనీ, అటెండర్ మరియు నైట్ వాచ్మెన్ ప్రమోషన్ కోటాను 20% నుండి 70% నికి పెంచాలనీ, అక్రమ డ్యూటీలను రద్దు చేయాలనీ తదితర సమస్యల పరిష్కరదిశగా కృషిచేయాలని తహసిల్దార్ నీ వారు కోరారు. ఈకార్యక్రమంలో మాచర్ల ప్రసాద్, సీతారాములు, గడ్డం రవిబాబు, బుడుగుల పొట్టియ్య, పోసిబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ చర్చకు సిద్ధమేనా?

### వైసీపీకి కార్మిక శాఖ మంత్రి సుభాష్ సవాల్

ప్రజాభూమి ప్రతినిధి –రామచంద్రపురం

వైసీపి ప్రభుత్వ పాలనలో శెట్టి బలిజలకు జరిగిన అన్యాయంపై బహిరంగ చర్చకు రావాలని ఆ పార్టీ నాయకులకు కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సవాల్ విసిరారు. శెట్టి బలిజల ఆత్మగౌరవాన్ని వైసీపీ అగ్రనేతల కాళ్ళ దగ్గర తాకట్టు పెట్టి మోకరిల్లిన మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల్ నేడు ఆ సామాజిక వర్గంపై మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు. శెట్టి బలిజలను గౌడ కులంలో చేరుస్తూ వైసీపీ ప్రభుత్వం విడుదల చేసిన జీవోను చంద్రబాబు నాయుడు పాలనలోనే జారీ చేశారంటూ మాజీ మంత్రి చేసిన ఆరోపణలను వాసంశెట్టి సుభాష్ తీవ్రంగా ఖండించారు. మసిపూసి మారేడు కాయ చేయాలని మాజీమంత్రి ప్రయత్నించిన శెట్టి బలిజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.ఎవరి పాలనలో జీవోలు జారీ చేశారనేది తేదీలతో సహా ఉంటుందనే విషయం తెలియని అజ్ఞాని చెల్లుబోయిన వేణు గోపాల్ అంటూ మంత్రి ధ్వజమెత్తారు. మాజీ మంత్రి చేసిన వ్యాఖ్యలు చూస్తే గురివింద పూస సామెత గుర్తు చేస్తోందంటూ ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనలో శెట్టి బలిజలకు తీరని ద్రోహం జరుగుతున్న నోరు మెదపని చెల్లు బోయినకు పదవి పోయిన తర్వాత శెట్టి బలిజలంటే ఎక్కడలేని ప్రేమ పుట్టుకు వచ్చిందని ఆయన విమర్శించారు. శెట్టి బలిజల ద్రోహిగా ముద్ర పడిన చెల్లు బోయిన ఆ బురదను తొలగించుకునేందుకు



తన పైన ముఖ్య మంత్రి చంద్రబాబు పైన అపవాదులు వేస్తున్నారని వాసంశెట్టి సుభాష్ మండి పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే శెట్టి బలిజ సామాజిక వర్గానికి ప్రాధాన్యత పెరగడాన్ని జాతి ద్రోహి చెల్లుబోయిన సహించలేక అవాకులు చవాకులు మాట్లాడు తున్నారన్నారు.

జగన్ వల్ల తాను లబ్ధి పొందానని మాజీ మంత్రి చెప్పడానికి సిగ్గు ఉండాలన్నారు. రాజకీయంగా ఎదగకుండా జగన్ అణగదొక్కితే చంద్రబాబు ,లోకేష్ లు తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించి రాజకీయంగా ఉన్నతి స్థితి కల్పించారన్నారు. తాను ఏ పార్టీలో ఉన్నా శెట్టి బలిజల ఆత్మ గౌరవం కోసమే పోరాటం చేస్తూనే ఉంటాను తప్ప చెల్లుబోయినవేణు మాదిరిగా బోడి మల్లయ్యను కాబోనని వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. శెట్టి బలిజలకు సంబంధించి జారీ అయిన జీవోలపై బహిరంగ చర్చ కు ఏక్షణంలో నైనా సిద్ధమంటూ అందుకు మాజీ మంత్రి కూడ సిద్ధంగా ఉండాలని ఆయన సవాల్ చేశారు.

కార్తీక వన సమారాధనతో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన శెట్టి బలిజలందరూ ఐక్యం కావడాన్ని చూసి ఓర్వలేక కడుపు మంటతో మాజీ మంత్రి అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా మాజీ మంత్రి శెట్టి బలిజ జాతికి బహిరంగ క్షమాపణ చెప్పి తమ తప్పిదాలను అంగీకరిస్తే మంచిదని వాసంశెట్టి సుభాష్ సలహా ఇచ్చారు.

## అమరవీరుల స్ఫూర్తితో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

ఈనెల 24న చింతూరు వద్ద అమరవీరుల స్ఫూర్తితో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని సి.పి.ఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం రాజులు, సి.పి.ఎం పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం రేఖపల్లి సెంటర్ వద్ద జిల్లా కమిటీ సభ్యులు సున్నం రాజులు పార్టీ జెండాను ఎగురవేసి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సి పి ఎం బృందం శ్రీరామగిరి, చొక్కానపల్లి, మొద్దుల గూడెం, జీడిగుప్ప, గ్రామాల్లో నాయకులు జెండాలను ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మన మన్యంలో ఎక్కడ చూసి



నా ఆదివాసీ ప్రజలపై అంతులేని దోపిడీ, వెట్టి చాకిరీ, తునికాకు మొదలుకొని అనేక అటవీ ఉత్పత్తులను సేకరిస్తే కాంట్రాక్టర్లు దోపిడీ చేసే వారనీ, సంతల్లో ఇక చెప్పనక్కర్లేదు. స్కూల్స్, హాస్పిటల్స్, అంగన్వాడీ సెంటర్లు, త్రాగునీరు, రోడ్లు, కరెంటు లాంటి సదుపాయాలు ఎక్కడా ఉండేవి కావు. సాగులో ఉన్న భూములకు పట్టాలు కూడా ఉండేవి కావు, మన ఎర్రజెండాతో ఆనాటి మన పెద్దలైన అమరవీరులు వచ్చారు, అన్ని దోపిడీ రూపాలపై సమ్మెలు, తిరుగుబాటు చేయించారు, మహిళలను మోసం చేస్తూ, లైంగిక దోపిడీలకు పాల్పడే వారిపై ప్రజాసంఘాలు ప్రజలను చైతన్యం చేశాయి అని అన్నారు. ఈనెల 24వ తేదీన చింతూరులో జరిగే అమరవీరుల సంస్మరణ సభను సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు, రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని, ఎంపీటీసీ పూనేమ్. ప్రదీప్ కుమార్, పంకు.సత్తిబాబు, పోడియం శ్రీరామ్మూర్తి, తోడం రాజు, కొండారెడ్డి, సీరపు.తాతబాబు, కమ్మ చిచ్చు సత్యనారాయణ, గొంది ధారయ్య, గుండు పూడి లక్ష్మణరావు, ఖాదర్, ఆత్మకూర్ కాంతారావు, నేరిపోయిన రాజు, వీర్ల.నాగేశ్వరరావు, నాలారపు.ప్రకాష్ రావు, జంగం.మాధవరావు, ప్రజానాట్యమండలి నాయకులు సుబ్బారావు, జంగం.మోహన్ రావు, దారోగి బాబురావు. కల్లి.గణేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ పలు పోలీస్ స్టేషనలలో వార్షిక తనిఖీ

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

వార్షిక తనిఖీలలో భాగంగా, ఐజీ ద్రాక్షరామం పోలీస్ స్టేషన్, రామచంద్రపురం డిఎస్పీ కార్యాలయాన్ని, మండపేట రూరల్ సర్కిల్ ఆఫీస్ లను సందర్శించి, ఆఫీస్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పలు అంశాలపై సమీక్ష నిర్వహించి, సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా కేసుల దర్యాప్తు సబ్ డివిజన్‌లో నమోదైన కేసుల ఫైళ్లను పరిశీలించి, పెండింగ్ కేసుల స్థితిగతులు మరియు దర్యాప్తు పురోగతి గురించి ఆరా తీశారు. దర్యాప్తును వేగవంతం చేసి, నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి చేపట్టాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డ్రంకెన్ డ్రైవ్ మరియు ఒపెన్ డ్రింకింగ్‌లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, కఠినంగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. దొంగిలించబడిన ప్రాపర్టీ కేసులను త్వరితగతిన ఛేదించి, రికవరీల



శాతాన్ని పెంచాలని సూచించారు.

ప్రజలకు భద్రతపై భరోసా కల్పించేందుకు ‘విజిబుల్ పోలీసింగ్’ (గస్తీ)పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. పోలీసు స్టేషన్ ను ఆశ్రయించిన బాధితుల సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ప్రజలతో మర్యాదగా మెలగాలని సిబ్బందికి సూచించారు. సైబర్ నేరాలపై మరియు మహిళల చట్టాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమా లు నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ మరియు ఆఫీస్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో ఐజీతో పాటు డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా , రామచంద్రపురం డిఎస్పీ రఘువీరు , రామచంద్రపురం సర్కిల్ సీఐ వెంకటనారాయణ , మండపేట రూరల్ సి. ఐ పి. దొరరాజు , ఎస్బిసిఐ వి. పుల్లారావు , మండపేట టౌన్ సీఐ సురేష్ మరియు మండపేట రూరల్ సీఐ దొర రాజు మరియు ద్రాక్షరామం పోలీస్ స్టేషన్ ఎస్ ఐ లక్ష్మణ్ మరియు రామచంద్రపురం ఎస్ ఐ నాగేశ్వరావు మరియు మండపేట టౌన్ ఎస్ ఐ రాము రాయవరం ఎస్ ఐ సురేష్ బాబు మరియు అంగర ఎస్ ఐ హరీష్ కుమార్ మరియు మండపేట రూరల్ ఎస్ ఐ కిషోర్ మరియు పామర్రు ఎస్ ఐ జానీ బాషా మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భీమేశ్వరస్వామి సన్నిధిలో ఐజి అశోక్ కుమార్.

### –ఆలయ మర్యాదలతో స్వాగతం.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి వారి సన్నిధిలో ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ శ్రీ భీమేశ్వర స్వామి,మాణిక్యంబా అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఆయనకు ఆలయ సహాయ కమిషనర్ , కార్యనిర్వాహణాధికారిని అల్లు వెంకట దుర్గా భవాని స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో సత్కరించి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఈకార్యక్రమంలో వెంకన్న బాబు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకముల ద్వారానే వ్యక్తి వికాసం సాధ్యం..

### జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. నాగార్జున

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

పుస్తక పఠనం ద్వారానే వ్యక్తి వికాసం సాధ్యమని తద్వారా సమాజ వికాసం జరుగునని సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి నాగార్జున అన్నారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ వివేకానంద పార్క్ లో గల గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవముల ముగింపు గురువారం నాడు గ్రంథాలయ అధికారి లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి నాగార్జున విచ్చేసి విద్యార్థులు ఉద్దేశించి గ్రంథాలయాలు విజ్ఞాన గనులని వాటిని విద్యార్థులు వినియోగించుకొని విజ్ఞానవంతులు కావాలని అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా కాకినాడ గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్కార భారతి జిల్లా ప్రధాన కార్యదర్శి గునుపూడి సావిత్రి ప్రసాద్ డ్రాయింగ్ ఉపాధ్యాయులు పి వీరబాబు టీ జయరాం వై సత్యనారాయణమూర్తి గ్రంథాలయ పాఠకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

### పోతునూరు గ్రామ సర్పంచ్ బోదుల స్వరూప్

ప్రజాభూమి ప్రతినిధి–దెందులూరు

ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పోతునూరు గ్రామ సర్పంచ్ బోదుల స్వరూప్ అన్నారు. 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 7వ రోజు గురువారం ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం అనంతరం వారోత్సవాల ముగింపు మరియు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ను పోతునూరు శాఖా గ్రంథాలయంలో గ్రామ సర్పంచ్ బోదుల స్వరూప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జడ్పీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జయ శంకర్ విచ్చేసి వారి యొక్క అమూల్యమైన సందేసాన్నీ అందించారు. గ్రంథాలయం గ్రామంలో ఉన్న ఆలయాల్లో ఒకటి అని మీరు



ప్రతి రోజూ గ్రంథాలయానికి వచ్చి ఇక్కడ విజ్ఞానాన్ని పెంచుకోవాలి అని వివరించారు. సర్పంచ్ స్వరూప్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన వీచికలు అని, విద్యార్థిని ,విద్యార్థులు చదువుతో పాటు విజ్ఞానాన్ని కూడా సంపాదించుకోవాలని అన్నారు. గ్రామ సచివాలయ మహిళా పోలీస్ అయిన శ్రీమతి టి.ఎల్. వి కామేశ్వరి వారి యొక్క అమూల్యమైన సందేశాన్ని తెలిపారు. అలాగే జి విశ్వేశ్వర రావు ఎన్ఎస్ అధ్యాపకులు మాట్లాడుతూ గ్రంథాలయాలను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటి కోశాధికారి డి, సందీప్ మరియు పాఠ కులు కె,రాహుల్,డి, సురేష్ గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం గ్రంథాలయ అధికారి జి రాంబాబు వందన సమర్పణ చేశారు.

## పశువుల దానా పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి–కాట్రేనికోన

పాడి రైతులకు గురువారం పశువుల దాన పంపిణీ చేశారు. కందికుప్ప పిఎసిఎస్ ఛైర్మన్ నూకల వి వి ఎస్ ఎన్ వి ప్రసాద్ ( మూర్తి) ఆధ్వర్యం లో ఈ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా బి. నాగేశ్వరరావు ముఖ్య అతిథి గా విచ్చేసి ఈ పశువుల దాణ వల్ల పశువులకు పాల ఉత్పత్తి పెరుగుతుంది అనిచెప్పారు. ఈ కార్యక్రమంలో గేద్దనపల్లి పిఎసిఎస్ చైర్ పర్సన్ వనచర్ల నాగేశ్వరరావు, కందికుప్ప పశు వైద్య అధికారి పి. సుధీర్ గేద్దనపల్లి పశు వైద్య అధికారి ఎం. వెంకట రమణ, పల్లం ఏ హెచ్ ఏ డి సాయి కుమార్, కే. వెంకటరమణ, పీ ఏ సి ఎస్ సీఈఓ యర్రంశెట్టి రామచంద్రరావు , సంఘ సిబ్బంది , మల్లాడి కృష్ణ మూర్తి, యర్రంశెట్టి గంగాధరన్, గొల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పుష్కరాల నాటికి సిటీ, రూరల్ రూపు రేఖలు మారుస్తాం

### –ప్రత్యేక ప్రణాళికతో డ్రైనేజీ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామన్న ఎమ్మెల్యే గోరంట్ల...

ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం

రాబోయే పుష్కరాల నాటికి సిటీ రూరల్ రూపు రేఖలు మారుస్తామని, అనేక నూతన విధానాలతో ముందుకు వెళతామని రూరల్ శాసనసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు గోరంట్ల వారి కార్యాలయం నందు మున్సిపల్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాస్టర్ ప్లాన్ కు సంబంధించిన అనేక



విషయాలపై చర్చిం చారు. వీటిలో భాగంగా నూతనంగా 5 ఎం.ఎల్.టి ప్లాంట్లు నిర్మించాలని, మెయిన్ రైల్వే స్టేషన్ రోడ్డు మరియు ఈస్ట్ రైల్వే స్టేషన్ రోడ్లను విస్తరణ చేయాలని, ప్రధాన డ్రైనేజీ నిర్మించాల్సిన అవసరం ఉందని, హుకుంపేట మెయిన్ డ్రైనేజీని చివరి వరకు నిర్మించాలని, క్వారీ సెంటర్ నుండి మల్లయ్య పేట వరకు రోడ్డును విస్తరణ చేసి సిసి రోడ్డు నిర్మించాలని, ఎస్విజి మార్కెట్ నుండి 100 ఫీట్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ చేసి డ్రైనేజీ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, వార్డులన్నిటిని జీరో వర్క్ వార్డులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ శేషగిరిరావు, రిట, మున్సిపల్ ఈ.ఈ.లు మాధవి, ఆలీ, డి.ఈ.లు సత్యనారాయణ, లోవరాజు, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం అభివృద్ధికి మరిన్ని నిధులు ఇవ్వండి.

### మున్సిపల్ శాఖ మంత్రి నారాయణని కోరిన ఎమ్మెల్యే ఆనందరావు



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

అమలాపురం మున్సిపాలిటీలో డ్రైన్లు, రోడ్లు అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ ని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కోరారు. విజయవాడ మంత్రి క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆయన కలిసి అమలాపురం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను పరిశీలించేందుకు రావాలని మంత్రి ని ఎమ్మెల్యే ఆనందరావు ఆహ్వానించారు. డిసెంబర్ నెలలో తప్పనిసరిగా అమలాపురం వస్తానని నారాయణ హామీ ఇచ్చారు. అమలాపురం పట్టణంలో నిర్మించిన ఈదరపల్లి వంతెనకు అప్రోచ్ రోడ్డు పనులు కుడా ప్రారంభమవుతాయని జనవరి ఒకటో తేదీన రోడ్డు ప్రారంభిస్తామని మంత్రి కి వివరించారు. అమలాపురం పట్టణ అభివృద్ధిలో మీ సహకారం కావాలంటూ మంత్రి ని ఎమ్మెల్యే ఆనందరావు కోరారు.

## పచ్చదనం పరిశుభ్రత పై శిక్షణ కార్యక్రమం..



ప్రజాభూమి ప్రతినిధి - పోలవరం

మండలంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో గురువారం పరిశుభ్రమైన, పచ్చదనం కలిగిన గ్రామాలను తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికకు సంబంధించి విలేజ్ క్లీన్ అండ్ గ్రీన్ ఆర్జిఎస్ఏ 2025 -26 సంవత్సరాల సంబంధించిన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక స్వపరిపాలన సంస్థలను బలోపేతం చేయడం, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలుగా గ్రామాలు అభివృద్ధి చేసేందుకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఎంపీడీవో అన్నారు. పంచాయతీలను ఆర్థిక వృద్ధి కేంద్రాలుగా మార్చడం దీని లక్ష్యం అని అవసరాలకు అనుగుణంగా వార్షిక కార్యాచరణ ప్రణాళికలను తయారు చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్ గా కోటా ప్రసాద్ సెక్షన్ అందిస్తూ అవగాహన కల్పించారు. అనంతరం పోలవరంలో డిజిటల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ రామారావు మృతి చెందడం బాధాకరమని రామారావు మృతికి సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్

## నేడు ప్రపంచ మత్స్య దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి-నరసాపురం

నవంబర్ 21న ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ నేతృత్వంలో నరసాపురం జనసేన పార్టీ కార్యాలయం సమీపంలో వరల్డ్ ఫోరమ్ ఆఫ్ ఫిష్ హార్వెస్టర్స్ అండ్ ఫిష్ వర్కర్స్ ఆధ్వర్యంలో భారీ సభ నిర్వహించబడనుంది. ఈ సభలో మత్స్యకారుల శ్రేయస్సు, మత్స్య సంపద అభివృద్ధి వంటి ముఖ్యమైన అంశాలపై చర్చ జరగనుంది. కార్యక్రమానికి కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖామాత్యులు భూపతిరాజు శ్రీనివాస వర్మ, విద్యుత్ శాఖామాత్యులు పశ్చిమ గోదావరి జిల్లా ఇంచార్జ్ గొట్టిపాటి రవికుమార్, నీటి పారుదల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కందుల దుర్గేష్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ పాల్గొన నున్నారు

## ఏపీలో మళ్ళీ వానలు

-వాతావరణ కేంద్రం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

22నవంబర్ 2025న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది మరియు ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి, 24 నవంబర్ 2025న దక్షిణ బంగాళాఖాతం మధ్య భాగాలలో వాయుగుండంగా బలపడి, పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ, తదుపరి 48 గంటల్లో నైరుతి బంగాళాఖాతంలో తుఫానుగా మారి, ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదిలే అవకాశం ఉంది. దీని ప్రభావంతో, 2025 నవంబర్ , 26-29 మధ్య కాలంలో తీరప్రాంత ఆంధ్రప్రదేశ్ మరియు రాయలసీమలో మోస్తరు వర్షాలతో పాటు 26 నవంబర్ 2025న ఒకటి లేదా రెండు చోట్ల భారీ వర్షాలు, 27 నుండి 28 నవంబర్ 2025 వరకు ఒకటి లేదా రెండు చోట్ల భారీ నుండి అతి భారీ వర్షాలు, 29 నవంబర్ 2025న ఒకటి లేదా రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 30 నవంబర్ 2025 కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తదనుగుణంగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవచ్చు. కోతకు సిద్ధంగా ఉన్న పంటలను వెంటనే కోసి, నూర్పవచ్చునని వాతావరణం శాఖ పేర్కొంది

## సత్రంపాడు ఆదిత్య డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు




ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు

ఆదిత్య డిగ్రీ కళాశాల సత్రంపాడు లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిసినట్లు ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వంగా వెంకటేశ్వరరావు తెలిపారు . ఈ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ముందుగా డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వంగా వెంకటేశ్వర రావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 1968 నవంబర్ 14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రతి ఏటా నిర్వహిస్తున్నారని, ఇటువంటి వారోత్సవాల వల్ల విద్యార్థులలో పఠనా శక్తి పెంపొందడంతో పాటు, వ్యక్తి సర్వతోముఖాభివృద్ధికి గ్రంథాలయాలు పాటు పడతాయని తెలియజేశారు. ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని, ప్రతి రోజూ న్యూస్ పేపర్ తప్పక చదవాలని, ఇంగ్లీషు భాష పై పట్టు సాధించాలని, కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెంపొందించుకుని ,క్యాంపస్ ఇంటర్వ్యూలలో విజయం సాధించాలని తెలిపారు. కళాశాల లైబ్రేరియన్ పుప్పాల వీరభద్రరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు పఠనాశక్తిని పెంపొందిస్తాయని, గ్రంథాలయాలు సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకునేందుకు ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం ,చిత్రలేఖనం, క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. విజేతలను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ .శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ యన్. సుగుణ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి. ఎల్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి. వి.వి. ఫణికుమార్ ,తెలుగు అధ్యాపకురాలు పి. సౌభాగ్య లక్ష్మి మరియు అధ్యాపక ,అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వశక్తి తో ఎదగాలనుకునే వారికి చేయూతనందించేదుకు శక్తివంచనా లేకుండా పాటు పడతాం

### ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

స్వశక్తితో ఎదగాలనుకునే వారికి చేయూతనందించేందుకు శక్తివంచన లేకుండా పాటుపడుతున్నామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. వివిధ సేవామార్గాల్లో అవసరార్థులకు సాయమందిస్తున్నామని స్పష్టం చేశారు. ఏలూరులో తన సొంత నిధులతో పాటూ దాతల సహకారంతో సమకూర్చిన తోపుడు బండ్లు, ట్రైసైకిల్, కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన స్ఫూర్తివంతంగా నిర్వహించారు. సేవాకార్యక్రమాలను తనదైన శైలిలో ముందుకు తీసుకెళ్తున్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మరోసారి తనలోని దాతృత్వాన్ని చాటుకున్నారు. నిత్యం ఆయన ప్రజావినతులు స్వీకరించే క్రమంలో తమ స్వయం ఉపాధికి సాయం అందించాలని పలువురు కోరగా వారి వినతిని కేవలం వినతిరూపంలో ఇచ్చిన కాగితానికో, తాను చేసిన వాగ్దానానికో పరిమితం చేయకుండా వాస్తవ రూపంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తూ వస్తున్నారు. ఆదర్శవంతంగా నిలుస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మరోసారి నిర్వహించిన సేవాకార్యక్రమంలో ఎంపిక చేసిన అర్హులకు 7 తోపుడు బండ్లు, ఒక కుట్టు మిషన్, ఒక ట్రైసైకిల్‌ను ఎమ్మెల్యే బడేటి చంటి పంపిణీ చేశారు. ఈ క్రమంలో పలువురు లబ్దిదారులు ఆయన చేస్తున్న సాయానికి సంతోషంతో కంటతడి పెట్టిన ఉద్వేగభరిత దృశ్యాలు అక్కడ కనిపించాయి. వారికి వెన్నుతట్టి ప్రోత్సహించిన ఎమ్మెల్యే చంటి తమ కాళ్ళమీద తాము నిలబడాలనుకునే వారికి తాను ఎప్పుడూ సాయం చేసే విషయంలో ముందుంటానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ స్వయం ఉపాధితో తమ కుటుంబాలను తీర్చిదిద్దాలనుకునే వారికి అన్నివిధాలా అండగా ఉంటానని పునరుద్ఘాటించారు. ఒకపక్క ప్రభుత్వం ద్వారా సాయం అందిస్తూనే, మరోపక్క దాతల సహకారంతో చేయూతనందించేందుకు కృషిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. అలాగే పలువరి నుండి వినతులు స్వీకరించారు. అలాగే వివిధ సంఘాల నాయకులు ఎమ్మెల్యే చంటికి ఆహ్వాన పత్రికలను అందించారు. కార్యక్రమంలో ఏలూరు నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, నాయకులు బెల్లపుకొండ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా చదరంగ పోటీలు



ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా 16 తేదీన జంగారెడ్డిగుండెంలో జరిగిన చదరంగ పోటీలలో జూనియర్స్ విభాగంలో మొదటి మూడు స్థానాలు మొదటి స్థానం ప్రద్యుమ్న రెండవ స్థానం హరిణి మూడవ స్థానం శివనాగ్ గెలుపొందారని విజేతలు అందరూ శ్రీ హంస చెస్ అకాడమీ విద్యార్థులు కావడం చాలా సంతోషకరంగా ఉందని విజేతలను అభినందిస్తూ అకాడమీ కోచ్ కన్నా సూర్య నాగేశ్వరరావు కొనియాడారు చదరంగం నేర్చుకోవడం వల్ల పిల్లలలో మేధో శక్తి పెంపొందించడం కాకుండా భవిష్యత్తులో వారికి అన్ని రంగాల్లోనూ ఉపయోగపడు తుందని పిల్లలకు స్కూల్ వయసు నుండే చదరంగం నేర్పించడం చాలా మంచిదని చెప్పియున్నారు విజేతలు ఇదేవిధంగా జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి జాతీయస్థాయి పోటీలలో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో శ్రీ హంస చెస్ అకాడమీ కోచ్ కన్నా సూర్య నాగేశ్వరరావు మరియు అకాడమీ చైర్మన్ సురేఖ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఎంపీ పురందేశ్వరిపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- దేశంలోను, రాష్ట్రంలోను కనుమరుగైన కాంగ్రెస్
- గల్లీస్థాయి సిల్లీ కాంగ్రెస్ నాయకుల నిరాధార విమర్శలు హాస్యాస్పదం
- ఎపీ అంటే రాజమండ్రికి పరిమితంకాదని తెలుసుకోండి
- జిల్లాకు ఏది అవసరమో ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి తెలుసు
- ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమన్వయంతో అభివృద్ధి జరుగుతోంది
- రూ.270 కోట్లతో రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధికి చర్యలు
- ఎంపీ చొరవతోనే రాజమండ్రి నుంచి ఢిల్లీ,ముంబై,తిరుపతికి విమానం సర్వీసులు
- ఎమ్మెల్సీ సోము వీర్రాజును దుర్భాషలాడిన మార్గాని భరత్ కారుడ్రైవరుపై పోలీసులకు ఫిర్యాదు
- మీడియాతో జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర




ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం

దేశంలోను, రాష్ట్రంలోను కనుమరుగై ఉనికి కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిపై నిరాధార,అసత్య ఆరోపణలు,విమర్శలు చేయడం తగదని జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర హితవు పలికారు. ఎంపీ అంటే ఒక్క రాజమండ్రికే పరిమితం కాదని దేశానికి రాష్ట్రానికి సంబంధించిన బాధ్యతలు ఉంటాయని అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ పురందేశ్వరి కామన్వెల్త్ ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొని దేశ ప్రతిష్టను,రాజమండ్రి ప్రతిష్టను ప్రపంచ దేశాలకు చాటారని,ఆపరేషన్ సిందూర్ విషయంలో మన దేశ విధానాన్ని యూరప్ దేశాలకు సమర్థవంతంగా తెలియచేయగలిగారని అన్నారు.కాని గల్లీస్థాయి సిల్లీ కాంగ్రెస్ నాయకులు కూడా ఎంపీ పురందేశ్వరిపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని మండిపడ్డారు.ఎంపీగా ఎన్నికైన తర్వాత దగ్గుబాటి పురందేశ్వరి జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు,మంత్రి కందుల దుర్గేష్ తో కలిసి సమన్వయంతో పనిచేస్తూ నిధులు తెస్తున్నారని ఆయన వివరించారు. రూ.270 కోట్లతో రాజమండ్రి రైల్వే స్టేషన్ 4,5,6 ప్లాట్ ఫారాల అభివృద్ధికి చర్యలు చేపట్టారని,తూర్పు స్టేషన్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని,కుంభమేళకు దీటుగా గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారని పిక్కి నాగేంద్ర చెప్పారు. జాతీయ రహదారుల అభివృద్ధికి,కొవ్వూరు-నల్లజర్ల,దేవరపల్లి -ఖమ్మం గ్రీన్ చానల్ కు కృషి చేశారని,రాజమండ్రి నుంచి ఢిల్లీ ముంబై తిరుపతికి విమానం సర్వీసులు ప్రారంభమయ్యేలా చొరవ చూపారని ఆయన చెప్పారు. రాజమండ్రి మెడికల్ కాలేజీ,ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సహకారం అందిస్తున్నారని ఆయన వివరించారు.జిల్లాకు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని,ఆయన చెప్పారు.పని పూర్తి చేసి చెప్పడం బీజేపీ నాయకులకు , ప్రజాప్రతినిధులకు అలవాటని అన్నారు.మాజీ ఎంపీ మార్గాని భరత్ కారు డ్రైవరు ఎమ్మెల్సీ సోము వీర్రాజుపై దుర్భాషలాడడం తగదని అతనిపై చర్యలు తీసుకోవాలని పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశామని పిక్కి నాగేంద్ర చెప్పారు. ఈవీఎం గోదాములను ఎంపీ పురందేశ్వరి మేనేజ్ చేస్తున్నారని ఆరోపించడం అవగాహన రాహిత్యమని,ఓటు చోర్ ప్రచారంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధి ఇలాగే దెబ్బతిన్నారని పిక్కి నాగేంద్ర గుర్తు చేశారు.ఇకపై బీజేపీ నాయకులపై తప్పుడు ప్రచారం,అసత్య ఆరోపణలు చేస్తే సహించేదిలేదని ఆయన హెచ్చరించారు. విలేకరుల షమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్య దర్శి బొమ్ముల దత్తు, యెనుముల రంగ బాబు,వీరా వీరాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణరాజు,ఎస్ సూర్య కిరణ్,ఏనాపు యేసు,కందికొండ రమేష్, తగరం సురేష్,బండిప్రసాద్, రవిశంకర్, రత్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 58వ గ్రంథాలయ వారోత్సవాలు

### విజ్ఞాన కేంద్రాలుగా గ్రంథాలయాలు చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి పిలుపు




ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం

58వ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గురువారం జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్సీపీ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలు కేవలం పుస్తకాల కేంద్రాలు మాత్రమే కాదని అవి విజ్ఞానానికి జ్ఞాన సముపార్జనకు ముఖ్యమైన కేంద్రాలుగా ఉన్నాయని నొక్కి చెప్పారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి గ్రంథాలయాల్లోని ముఖ్యమైన విషయాలు తెలుసుకొని క్రమం తప్పకుండా గ్రంథాలయాలకు వచ్చి తమ విజ్ఞానాన్ని జ్ఞానాన్ని పెంచుకోవాలి అని ఆమె పిలుపునిచ్చారు. అంతేకాకుండా విద్యార్థులు తమ వ్యక్తిగత ప్రవర్తన మరియు ఉన్నత విజయాల ద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు అదేవిధంగా జీవితంలో సరైన మార్గాన్ని విద్యను అందించిన గురువులకు చదువు చెప్పిన వారికి సరైన గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతో పాటు పలువురు ప్రముఖులు గ్రంథాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత



ప్రజాభూమిప్రతినిధి-దెందులూరు

ప్రజారోగ్య పరిరక్షనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. గురువారం దెందులూరు మండలం చల్ల చింతలపూడి కొత్త కమ్మ వారి గూడెం గారపాటి రాణి కి చింతమనేని ప్రభాకర్ చేతుల మీదుగా సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పేషెంట్ విక్రమ్ కిషోర్ , బిజెపి మండల అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీప్రసన్న, కమ్మ శివరామకృష్ణ , కృష్ణ ప్రసాద్ , ఘంటసాల వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ధర్మారావు ఫౌండేషన్ సాయం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

యలమంచిలి మండలం కట్టు పాలెం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాద సంఘటనలో కమడీ ధర్మరాజు, సోమలమ్మా దంపతులకు చెందిన ఇల్లు దగ్ధం కాగా నిరాశ్రులయ్యారు. బాధిత కుటుంబానికి మంత్రి రామానాయుడు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు, వంట సామాగ్రి ను ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో పీతల శ్రీనివాస్,దీప్తి అప్పారావు,చిట్టురు ఆంజనేయులు, అరిమిల్లి రామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వట్లూరు గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్టీ కమిషన్ నెంబర్



ప్రజాభూమి ప్రతినిధి- పెదపాడు

పెదపాడు మండలం వట్లూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ను ఎస్టీ కమిషనర్ నెంబర్ కాకి లక్ష్మ ఆకస్మిత తనిఖీలు నిర్వహించారు. పర్యటనలో అన్ని రికార్డులను పూర్తిగా పరిశీలించి, విద్యార్థులతో సంభాషించి వారికి అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ వంటశాలను, భోజనశాలను పరిశీలించి, అందుబాటులో ఉన్న సరుకులను సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. బియ్యం, కూరగాయలు, పాలు మరియు ఇతర వస్తువుల నాణ్యత గురించి విచారించారు. అదేవిధంగా, విద్యార్థుల ఆరోగ్య వివరాలను పరిశీలించి, మా సంస్థలో బాలికలకు అందిస్తున్న సంరక్షణ మరియు సౌకర్యాలను గమనించినట్లు తెలిపారు. పాఠశాల మొత్తం వాతావరణాన్ని, విద్యార్థుల మంచి ఆరోగ్యం మరియు క్రమశిక్షణను అభినందించారు. విద్యార్థులను ప్రశంసించి, రాబోయే పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు శ్రమించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దాసరి మేరి ఝాన్సీ రాణి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఖచ్చితమైన నిబంధనలు పాటించాలి





### - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి, అనంతపురము

బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఖచ్చితమైన నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కాలుష్య నియంత్రణ చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్ లు, క్లినిక్లు, డయాగ్నస్టిక్ సెంటర్లు తదితరాలు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీ సిబి) జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆసుపత్రులు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోగులు, సిబ్బంది, ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా వైద్య వ్యర్థాలను సక్రమంగా వేరుచేసి, శాస్త్రీయ పద్ధతిలో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆసుపత్రులలో కాలం చెల్లిన మందులను సక్రమంగా ధ్వంసం చేయడం (డెస్ట్రాయ్) తప్పనిసరి అని స్పష్టం చేశారు. అటువంటి మందులను సాధారణ చెత్తతో కలిపి పారబోసినట్లయితే పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పు కలుగుతుందని హెచ్చరించారు. అలాగే ఆసుపత్రుల చెత్తను సరైన విధంగా వేరు చేయడం (సెగ్రిగేషన్) అత్యవసరమన్నారు. రెడ్, యెల్లో, బ్లూ, వైట్ రంగుల బయో కోడింగ్ బ్యాగులు ఉపయోగించి ఇంజెక్షన్ సూదులు, పత్తి, గ్లోవ్స్, శరీర వ్యర్థాలు వంటి బయోమెడికల్ వ్యర్థాలను వేర్వేరు సంచుల్లో వేరు చేయాలని సూచించారు. ఇది వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు కీలకమన్నారు. అదేవిధంగా, ప్రతి ఆసుపత్రి, క్లినిక్, ల్యాబ్ తమ వద్ద ఉత్పత్తి అయ్యే బయోమెడికల్ వ్యర్థాల వివరాలను "బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ యాప్"లో ప్రతిరోజూ డేటా ఎంట్రీ చేయడం తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. డేటా ఎంట్రీ చేయని సంస్థలపై కాలుష్య నియంత్రణ మండలి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ "జీవ వైద్య వ్యర్థ పదార్థాల నుంచి పర్యావరణాన్ని కాపాడుకుం దాం" అనే గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కిషోర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్.బి.విష్ణు మూర్తి, ప్రజారోగ్య శాఖ ఈఈ బి.ఆదినారాయణ, డీసీహెచ్ఎస్ డాక్టర్ జి. డేవిడ్ సిల్వన్ రాజు, ఐఎంఏ డాక్టర్ మురళి కృష్ణ, ఏపీఎన్ఏ డాక్టర్ విజయ్ కుమార్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.ఎల్. సుబ్రహ్మణ్యం, మున్సిపల్ సిబిఎంవిటీఎఫ్ అశోక్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జగన్.. జైలుకెళ్లడం ఖాయం



### పెయిడ్ ఆర్టిస్టులతో కోర్టులను మభ్యపెట్ట లేరు..

### మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

ప్రజాభూమి, ధర్మవరం

అక్రమాస్తుల కేసుల్లో వైకాపా అధ్యక్షుడు జగన్ జైలుకు వెళ్లడం ఖాయమని భాజపా జాతీయ కార్యదర్శి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆరేళ్ల అనంతరం తప్పని పరిస్థితుల్లో విచారణ నిమిత్తం కోర్టుకు వెళ్తూ కూడా నిసిగ్గుగా బలప్రదర్శనకు దిగడం జగన్ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. తాను కోర్టుకు హాజరైతే సమస్యలు ఎదురవుతాయని కోర్టులను నమ్మబలికే ప్రయత్నంలో భాగంగానే హైదరాబాదులో గురువారం నానా హంగామా సృష్టించారని ఓ ప్రకటనలో మంత్రి సత్యకుమార్ ధ్వజమెత్తారు. ముందస్తు పకడ్బందీ ప్రణాళికతో ప్రజాబలం ఉందని చెప్పుకోవడానికి పెయిడ్ ఆర్టిస్టులతో ర్యాలీ నిర్వహించి హైదరాబాద్ వాసులను నానా ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. విచారణలో భాగంగా కోర్టులకు హాజరయ్యే వారు వినయంగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. కానీ జగన్ రెడ్డిలో ఎటువంటి పశ్చాతాపం కనిపించడంలేని తెలిపారు. సీఎంగా తండ్రి ఉండడాన్ని అడ్డం పెట్టుకుని వేల కోట్ల రూపాయలతో అక్రమ ఆస్తులు అర్జించిన జగన్ కోర్టు కేసుల నుంచి తప్పించుకుని ఎంతోకాలం బయట తిరగలేరని పేర్కొన్నారు.

## ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లో నిర్మాణాలపై ఫోకస్

**ఏపీఐఐసీ అధికారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి సమీక్ష**

**చిన్న తరహా పరిశ్రమల వారికి అన్ని సౌకర్యాలు ఉండాలి**

**ఎక్కువ మందికి ఉపాధినిచ్చే విధంగా దృష్టి సారించాలన్న ఎమ్మెల్యే**



ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

ఇటీవల అనంతపురం నగరంలో శంకుస్థాపన జరిగిన ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లో నిర్మాణాలపై స్థానిక అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దృష్టి పెట్టారు. నగరంలోని సిరికల్చర్ కార్యాలయ ఆవరణంలో ఈ నెలలో ఫ్లాంటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. మొత్తం 4 ఎకరాల విస్తీర్ణంలో రూ.16 కోట్లతో ఇక్కడ పార్క్ ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ నేపథ్యంలో ఇక్కడ భవనాల నిర్మాణాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఆర్.అండ్.బి. అతిథి గృహంలో ఏపీఐఐసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అక్కడ ఎలాంటి భవనాలు నిర్మిస్తున్నారన్న దానిపై ఆరా తీశారు. చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి అన్ని సౌకర్యాలు ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. అలాగే ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకుని నిర్మాణాలు చేపట్టాలన్నారు. వీలైనంత ఎక్కువ మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేలా చూడాలన్నారు. దీంతో పాటు పలు అంశాలపై అధికారులకు ఎమ్మెల్యే సూచనలు చేశారు. ఈ సమీక్షలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నాగ కుమార్, టెక్నికల్ ఆఫీసర్ దేవకాంతమ్మ, అధికారులు విశ్వ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## "పురం" అభివృద్ధికి మరో రూ.15 కోట్లు విడుదల




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపాలిటీ అభివృద్ధికి శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ మరో 15 కోట్లు విడుదల చేయించినట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ, ఇప్పటికే హిందూపురం మున్సిపల్ పరిధిలో అన్ని వార్డుల్లోనూ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎమ్మెల్యే ప్రత్యేకంగా రూ 92.50 కోట్లు మంజూరు చేయించగా అందుకు సంబంధించి ఇటీవల ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. తాజాగా మరో రూ.15 కోట్లను పట్టణాభివృద్ధి కోసం ఎమ్మెల్యే విడుదల చేయించినట్లు చెప్పారు. ఆ నిధులకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం పరిపాలన అనుమతులు జారీ చేసినట్లు చెప్పారు. అందులో భాగంగా ఆ నిధులతో గాంధీ సర్కిల్ నుండి బాలాజీ సర్కిల్ వరకు 40 అడుగుల రహదారి, డివైడర్స్ మధ్యలో విద్యుత్ స్తంబాలు లైటింగ్, బాలాజీ సర్కిల్ నుండి ధర్మపురం బైపాస్ 40 అడుగుల రోడ్డు, డివైడర్స్ మధ్యలో విద్యుత్ స్తంబాలు లైటింగ్, రైల్వే రోడ్డు లో డివైడర్స్, విద్యుత్ స్తంబాలు లైటింగ్, డి.ఎల్. రోడ్డు విస్తరణకు కృషి చేస్తామన్నారు. పట్టణాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయడం పట్ల మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



## వైయస్.జగన్ హైదరాబాద్ పర్యటనలో వెల్లువలా జనం

**- వైయస్.జగన్ కు వచ్చిన ప్రజాదరణతో కూటమి నేతల్లో కడుపుమంట**

**వైయస్సార్సీపీ జనరల్ సెక్రటరీ జూపూడి ప్రభాకర రావు**

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

హైదరాబాద్ పర్యటనలో వైయస్.జగన్ కు వచ్చిన ప్రజాదరణతో కూటమి నేతల్లో కడుపుమంట మొదలైందని... వెల్లువలా తరలివచ్చిన జనాలను చూసి ఓర్వలేకే టీడీపీ, ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తున్నాయని వైయస్సార్సీపీ జనరల్ సెక్రటరీ జూపూడి ప్రభాకరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడుతూ... లండన్ పర్యటన తర్వాత హాజరు కావాలని కోర్టు నిబంధన మేరకు వైయస్.జగన్ ఇవాళ కోర్టుకు హాజరయ్యారని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రిగా తన పర్యటన వివరాలు ముందుగానే వెల్లడిస్తే.. దానిపైనా కూటమి నేతలు, ఎల్లో మీడియా విషపు రాతలతో చేస్తున్న దుష్ప్రచారంపై ఆయన మండిపడ్డారు. న్యాయస్థానాల మీద వైయస్.జగన్ కు అపారమైన గౌరవం ఉందని.. అందులో భాగంగానే ఇవాళ కోర్టుకు హాజరయ్యారన్న జూపూడి ప్రభాకరరావు... వెల్లువలా తరలివచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన బాబు పతనం ఖాయమని ఆయన తేల్చి చెప్పారు.కోర్టులంటే వైయస్.జగన్ కు అత్యంత గౌరవం ఉంది. ఆ గౌరవంతోనే ముందుగా చెప్పిన ప్రకారం లండన్ పర్యటన తర్వాత ఇవాళ కోర్టుకు హాజరయ్యారు. కానీ కూటమి ప్రభుత్వం, దాని అనుకూల ఎల్లో మీడియా మాత్రం పూర్తిగా వక్రీకరిస్తూ... వైయస్. జగన్ పర్యటన వివరాలపై వక్రభాష్యం చెబుతోంది. ఈ రకమైన వ్యాఖ్యలు, వార్తలు కోర్టులకు, న్యాయవ్యవస్థను వ్యతిరేకించినట్లే. వ్యవస్థలను మేనేజ్ చేయడం మీ కలవాటైన విద్య. సీఎం చంద్రబాబు మీద కూడా అనేక కేసులు ఉన్నాయి. వాటి మీద ఎందుకు మాట్లాడ్డం లేదు? వాటి గురించి మాట్లాడకుండా కేవలం కుట్రపూర్వకంగా టీడీపీ, కాంగ్రెస్ కలిసి కుట్రతో వైయస్.జగన్ మీద పెట్టిన కేసుల గురించి మాట్లాడుతున్న మీ ధోరణిని ప్రజలు గమనిస్తున్నారు. వైయస్.జగన్ కు హైదరాబాద్ లో లభించిన ప్రజాదరణ పై ఇప్పటికే ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా ప్రభుత్వ పెద్దలు ఆరా తీస్తుంటే... కూటమి పార్టీల నేతలు కూడా వైయస్.జగన్ జనాదరణపై ఆశ్చర్యపోతున్న పరిస్థితి. ప్రజల్లో వచ్చిన మార్పుకు ఇది సంకేతం... కూటమి పార్టీ ప్రజాదరణ కోల్పోయిందని జూపూడి స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు కూటమి కుట్రలను భగ్నం చేస్తూ.. వైయస్.జగన్ వెంట నడవడానికి సిద్ధంగా ఉన్నారని జూపూడి ప్రభాకర రావు తేల్చి చెప్పారు.

## ఈ నెల 24 నుంచి రైతన్నా...మీకోసం

### 10 వేలమందితో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

వ్యవసాయ రంగంలో పెనుమార్పుల ద్వారా సాగును లాభసాటి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో ఈ నెల 24 నుంచి కార్యక్రమాలు చేపట్టనుంది. 24వ తేదీ నుంచి 29వ ప్రతీ రైతు ఇంటికి ప్రజాప్రతినిధులు, అధికారులు వెళ్లనున్నారు. డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్ షాపులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొననున్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో పాటు రైతు సేవా కేంద్రాల సిబ్బంది సహా 10 వేలమందితో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నదాతల సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించే అంశంపై టెలీకాన్ఫరెన్స్‌లో ఆయా శాఖలకు దిశానిర్ధేశం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి మీకోసం రైతన్నా పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించనుంది. ఈ సందర్భంగా టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ....'17 నెలలుగా రైతుల్ని, వ్యవసాయాన్ని ముందుకు ముందుకెళ్తున్నాం. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కింద దాదాపు 46.50 లక్షల మందికి పైగా రైతులకు రెండు విడతలుగా రూ.14 వేలు జమ చేశాం. రెండు విడతల్లో కలిపి రూ.6,310 కోట్లు రైతులకు చెల్లించాం. బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పొలం పిలుస్తోంది కార్యక్రమం కూడా చేపడుతున్నాం. ఇలాంటి వాటితో పాటు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను ప్రకటించాం. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్ధతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టాం. ఈ పంచసూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలి. రైతులతో పాటు పాడి రైతులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతలకూ అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలి. దీంతో పాటు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించాలి. ప్రతి రైతు సేవా కేంద్రాల్లో యాక్షన్ ప్లాన్ చేయాలి. ప్రకృతి సేద్యం... అగ్రిటెక్ విధానాలతో కలిగే లాభాలు వివరించాలిరైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలి. శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుంది. ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నాం. దీని వల్ల భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇప్పటికే ఆయా ఉత్పత్తులకు సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ చేస్తున్నాం. రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రమోట్ చేయాలి. కడపలో ప్రకృతి సాగును కూడా పరిశీలించాను... ఆ సాగు రైతులు చాలా సంతృప్తిగా ఉన్నాయి. ప్రైవేట్ ఎరువుల షాపుల కంటే గ్రోమోర్ కేంద్రాల్లోని ఎరువుల ధర తక్కువగా ఉంది. రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తే ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. రైతుల ఏ పంటలు సాగు చేశారు... వారికి ఎటువంటి సాయం కావాలనేది నేరుగా తెలుసుకోవాలి. సాగులో పురుగుమందుల వినియోగం వల్ల జరిగే నష్టాలను రైతులకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలి. దీంతో పాటు తక్కువ వినియోగం వల్ల కలిగే లాభాలను, సేంద్రీయ సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్ ఏ స్థాయిలో ఉందనేది వివరించాలి. పూర్తి వాటర్ మేనేజ్మెంట్ ద్వారా రిజర్వాయర్లను నింపగలిగాం. అలాగే సమర్థ నీటి నిర్వహణ, భూసార పరీక్షలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు వంటి విషయాలను రైతులకు చెప్పాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పార్టీ సభ్యత్వం కుటుంబానికి అండ

### -ప్రమాద బీమా చెక్కు పంపిణీలో చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి టిడిపి పార్టీ అండగా ఉంటుందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని దండురోడ్డులో నివాసం ఉంటున్న అదిలక్ష్మమ్మ ఇటీవల ప్రమాదంలో అకస్మికంగా మృతి చెందింది. ఈమెకు టిడిపి పార్టీ సభ్యత్వం ఉండడంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యలయంలో తెలియజేశారు. వెంటనే స్థానిక నాయకులు పార్టీ ప్రధాన కార్యాలయానికి వివరాలను పంపారు. బీమా కంపెనీ రూ. 5లక్షలు మంజూరు చేయడంతో పాటు చెక్కును పార్టీ కార్యాలయానికి పంపారు. గురువారం చెక్కును బాధిత కుటుంబానికి పార్టీ నాయకులతో కలిసి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టిడిపి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమంతో పాటు పార్టీలో సభ్యత్వం ఉన్న అందరికి అండగా నిలిచిందనడానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్ రాఘవేంద్ర, రోడ్డు రవాణా అభివృద్ధి డైరెక్టర్ చంద్రమోహన్ యాదవ్, ఐటీడీపీ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, టిడిపి నాయకులు మూర్తి, నాగేంద్ర మృతురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కారు తగలబెట్టిన కేసులో నిందితుడి అరెస్ట్

### విలేకరుల సమావేశంలో సత్యనారాయణపురం సిఐ లక్ష్మీనారాయణ వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ

డాక్టర్ పొన్నూరు గౌతమ్ రెడ్డి ఇంటి లో గ్రౌండ్ ఫ్లోర్ నందు పార్క్ చేసిన ఏపీ40 జేబీ 1234 అనే నంబరు కలిగిన మహేంద్ర 9ఇ ఎలక్ట్రిక్ కారును గుర్తు తెలియని వ్యక్తి వచ్చి పెట్రోల్ పోసి నిప్పు అంటించారని ఇచ్చిన ఫిర్యాదు పై సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్321/2025 గా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.సదరు ఘటనపై నగర పోలీసు కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు,ఆదేశాల మేరకు, పశ్చిమ జోన్ ఇన్ ఛార్జ్ డి.సి.పి. శ్గుణ్ణం.రామ కృష్ణ,సూచనలతో నార్త్ ఏ.సి.పి. .కె.స్రవంతి రాయ్,పర్యవేక్షణ లో సత్యనారాయణ పురం సీఐ ఎస్.వి.వి లక్ష్మి నారాయణ, వారి సిబ్బందితో కలిసి పలు బృందాలుగా ఏర్పడి ఘటన జరిగిన ప్రాంతం, చుట్టుపక్కల ప్రాంతాలలోని సి.సి.కెమెరాలను పరిశీలించి అనుమానితుని గుర్తించి, అతని కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో సీఐ కి రాబడిన పక్కా సమాచారం మేరకు సత్యనారాయణ పురం ఎస్.ఐ. సౌజన్య, వారి సిబ్బందితో కలిసి సత్యనారాయణపురం మట్టిరోడ్డు వద్ద అనుమానిత వ్యక్తిని అదుపులోనికి తీసుకుని విచారించి అరెస్టు చేశారు. నిందితుని వివరాలు: హైద్రాబాద్, బండ్లగూడ, హైదర్ షా కోట కు చెందిన హరికోటి.లెనిన్ బాబు , (52 సం) ( 2005 కు ముందు విజయవాడ పెజ్జోనిపేట ఏరియాలో నివాసం ఉండేవాడు)వివరాల్లోకి వెళితే...... ముద్దాయి అయిన హరికోటి.లెనిన్ బాబు, 2005 విజయవాడ నుండి హైదరాబాదులో తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటూ, పెయింటింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తునాడు , 2005 కు ముందు విజయవాడలో నివాసం ఉండేవాడు, గతంలో ఇతనిపై సత్యనారాయణపురం , కృష్ణలంక, మాచవరం, సూర్యరావుపేట, గవర్నర్ పేట, పి ఎం పాలెం మొదలగు పోలీసు స్టేషన్ లలో వివిధ దొంగతనాలు చేసిన 15 కేసులు ఇతని మీద క్రైమ్ సస్పెక్ట్ షీట్ కూడా కలదు. ఈ క్రమంలో సుమారు రెండు నెలల క్రితం యూట్యూబ్ చూస్తున్న సమయంలో గౌతం రెడ్డి, ఒక టి.వి. చానెల్ లో ముఖాముఖి ప్రోగ్రాంలో వంగవీటి.రంగా విమర్శించినారు. సదరు విమర్శను చూసి స్వాతహాగా రంగా అభిమాని అయిన ముద్దాయి గౌతంరెడ్డి,కి ఏదైనా ఆస్తి నష్టం కలిగించాలనే ఉద్దేశంతో ది:12/10/2025 వ తేదీన సికింద్రాబాద్ నుండి విజయవాడ కు వచ్చి గౌతమ్ రెడ్డి, ఇంటికి వెళ్ళి చుట్టుపక్కల వారి ద్వారా గౌతమ్ రెడ్డి ఇంట్లో లేరని కారు ఉందని తెలుసుకొని, సమీపంలో గల పెట్రోల్ బంక్ లో పెట్రోల్ కొనుక్కోని కార్ వద్దకు వెళ్లి కారు వెనుకనుండి పెట్రోల్ పోసి తగలబెట్టి అక్కడ నుండి వెళ్లిపోయినాడు. వీడియో గురించి విచారించగా సెప్టెంబర్ 2017 లో ఒక టివి షో అని గుర్తించడం జరిగింది. ఆ షోలో గౌతం రెడ్డి, రాధా రంగా గార్లను కించపరుస్తూ మాట్లాడటం సహించలేక ఈ పని చేశాడని సత్యనారాయణపురం సీఐ లక్ష్మీనారాయణ పత్రికా ప్రకటన ద్వారా జారీ చేశారు.

ఉభయగోదావరి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో

# 58 వ జాతీయ గ్రంథాలయ ఘనంగా ముగింపు వారోత్సవాలు

## డివిజనల్ పంచాయతీ అధికారి టి. అన్నామణి



ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గత వారం రోజులుగా నిర్వహించుచున్న 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధులుగా డివిజనల్ పంచాయతీ అధికారి టీ. అన్నమణి , సానా సతీష్ బాబు ఫౌండేషన్ అధ్యక్షులు తలాటం హరీష్ (హరీష్ స్పోర్ట్స్) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి (ఫెఫ్ ఏ .సి ) ఆర్ సి హెచ్ వెంకట్రావు రిటైర్డ్ ఉపాధ్యాయులు బి. సూర్య నారాయణ ప్రముఖ చిత్రకారులు ఉపాధ్యాయులు ఎం. చిన్న బాబు డిఆర్డిఏ శిక్షణ నిపుణులు ఎం సత్య బాల రామ శేషాద్రి పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా హరీష్ స్పోర్ట్స్ అధినేత తలాటం హరీష్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంపొందించే విజ్ఞాన గనులని పుస్తకపఠనం ఎంతో ప్రాధాన్యత కలదని ప్రతి రోజు ఒక గంట సమయం పుస్తక పఠనానికి విద్యార్థులు కేటాయిస్తే తమ మేధో సంపత్తిని పెంపొందించుకొవచ్చునని సానా సతీష్ బాబు ఫౌండేషన్ తరపున గ్రంథాలయాలకు అనేక సేవలు అందించడం జరిగిందని ముందు ముందు కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాలు మా సంస్థ ద్వారా జరుపుతామని తెలియజేయడం జరిగినది.సంస్థ కార్యదర్శి (ఎఫ్ .ఏ .సి ) ఆర్ సి హెచ్ వెంకట్రావు మాట్లాడుతూ గత వారం రోజులుగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో పాల్గొని విద్యార్థులు తమ ప్రతిభను చాటారన్నారు. జాతీయ నాయకుల పై, స్వాతంత్ర్య ఉద్యమం పై విద్యార్థుల్లోని ఉన్న సృజనాత్మకత ఎంతో గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయ వారోత్సవాల్లో వివిధ అంశాలపై నిర్వహించిన పోటీల్లో 600 మందికి పైగా విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను చాటారని జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయాధికారి ఇన్ చార్జ్ కె. కిషోర్ పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొన్న వారిలో 54 మందికి బహుమతులు అందచేస్తున్నామన్నారు. పోటీల్లో పాల్గొనడమే ప్రతి ఒక్క విద్యార్థి గెలుపుగా పేర్కొంటూ పిల్లల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎం శ్రావ్య గ్రంథాలయ సిబ్బంది ఏ వి ఎస్ నాగేంద్ర కుమార్ ఎన్ వి .ఎస్ ఫణీంద్ర కుమార్ టీ .వీరరాజు, జి . దుర్గా ప్రసాద్, వి అరుణ కార్యాలయ సిబ్బంది ఎస్ రాజు టీ సాయి వెంకట్రావు అధిక సంఖ్యలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ ఆర్ కాలనీ వద్ద రైల్వే అండర్ పాస్ ఏర్పాటు చెయ్యండి

### ఎంపీ గురుమూర్తి కి వినతి ఇచ్చిన కాలని వాసులు



ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట

నాయుడుపేట పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీ వద్ద రైల్వే అండర్ పాస్ ఏర్పాటు చేయాలని ఆ కాలనీవాసులు ఎంపీ గురుమూర్తి ను కలిసి వినతి పత్రం అందజేశారు. నాయుడుపేట పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీ, విన్నమాల గిరిజన కాలనీ వద్ద రైల్వే గేటు మరమ్మత్తుల పనులతో రైల్వే అధికారులు స్థానిక దళిత ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని కలెక్టర్ కు వివరించారు. తమ ప్రాంతంలో రైల్వే గేటు మూసివేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలియజేశారు. తమ సమస్యను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. సానుకూలంగా కలెక్టర్ స్పందించి వెంటనే డివిజనల్ రైల్వే మేనేజర్ కి ఫోన్ చేసి ఈ సమస్యని త్వరగా పరిష్కరించాలని తెలియజేశారు.

## ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

### - కమిషనర్ రాహుల్ మీనా



ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు సహకరించాలని కమిషనర్ రాహుల్ మీనా కోరారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్ నందు బ్యాంకర్లు మరియు మెప్మా సిబ్బందితో గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అమలులో బ్యాంకర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. పథకాల లక్ష్యసాధనకు బ్యాంకర్లు తమవంతు సహకారం అందించాలన్నారు. ముఖ్యంగా పీఎం స్వనిధి పథకం కింద వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారస్తులకు రుణాలను అందించేందుకు బ్యాంకర్లు శ్రద్ధ చూపాలన్నారు. నగర పరిధిలో రూ.15 వేలు, రూ. 25 వేలు, రూ. 50 వేలు రుణాల కోసం పెట్టుకున్న 2,058 పీఎం స్వనిధి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని.. వీటిని వారంలోగా పరిష్కరించి రుణాలు అందజేయాలని ఆయా బ్యాంకర్లకు సూచించారు. నగరపాలక సంస్థ టిడ్కో గృహాలు కేటాయించిన లబ్దిదారులకు బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపి రుణాల మంజూరు వేగవంతం చేయాలని కోరారు. కొంత మంది లబ్దిదారులకు సాంకేతిక కారణాలతో రుణాల మంజూరు నిలిపివేశారని, అటువంటి వారికి కూడా పునః పరిశీలన చేసి రుణాలు ఇవ్వాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆశయం మేరకు ప్రతి ఇంటికి ఒక మహిళా పారిశ్రామికవేత్త ఆవిర్భవించేలా చేయాలని కమిషనర్ అన్నారు. మహిళల అభివృద్ధికి అవసరమైన యూనిట్ల స్థాపనకు బ్యాంకుల నుంచి అందిస్తున్న రుణాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ డీవీ ప్రసాద్, మెప్మా జిల్లా ప్రాజెక్ట్ డైరక్టర్ టి.కనకరాజు, సీఎంఎం రామలక్ష్మి, అన్ని శాఖల బ్యాంకు మేనేజర్లు, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమంత వాహనంపై పట్టాభిరాముని అలంకారంలో శ్రీ పద్మావతి అమ్మవారు



ప్రజాభూమిప్రతినిధి - తిరుచానూరు

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన గురువారం రాత్రి హనుమంత వాహనంపై శ్రీ పట్టాభి రాముని అలంకారంలో శ్రీ పద్మావతి అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. హనుమంతుడు శ్రీరామచంద్రునికి అనన్యభక్తుడు. త్రేతా యుగంలో శ్రీవారు శ్రీరాముడిగా అవతరించారు. ఆదిలక్ష్మి సీతగా మిథిలానగరంలో అవతరించి, స్వామిని వివాహమాడింది. భూదేవి అంశ అయిన వేదవతి కలియుగంలో పద్మావతిగా అవతరించింది. తన జాడను శ్రీవారికి తెలిపిన మహాభక్తుడైన ఆంజనేయుని కోరికను తీర్చడానికా అన్నట్టు అలమేలుమంగ బ్రహ్మోత్సవాలలో హనుమంతున్ని వాహనంగా చేసుకుంది. వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జెఈఓ వి. వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, అర్చకులు బాబుస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కళా సంపదను కాపాడుకుందాం..!

- కవులు, రచయితలు, కళాకారులను ప్రోత్సహించేలా వినూత్న కార్యక్రమాలు
- ఈ నెల 22, 23 తేదీల్లో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

ఆధునిక జీవనశైలిలో మసకబారుతున్న కళలు, సాంస్కృతిక కళా సంపదను పరిరక్షించుకుంటూ వాటిని భావితరాలకు అమూల్యమైన వారసత్వ సంపదగా అందించేందుకు కవులు, రచయితలు, కళాకారులను ప్రోత్సహించేలా జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కొహేన్స్ సంస్థ సహకారంతో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో కలెక్టర్ లక్ష్మీశ గురువారం కలెక్టరేట్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కవులు, రచయితలు, కళాకారులు, కార్టూనిస్టులను ప్రోత్సహించేందుకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కథలు, కవితలు, కార్టూన్ల విభాగంలో పోటీలు కూడా నిర్వహించడం జరిగిందని.. 500కు పైగా ఎంట్రీలు వచ్చాయని, ఉత్తమ రచనలకు నగదు బహుమతులు ప్రదానం చేయనున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల యువతకు సరైన దిశానిర్దేశం లభిస్తుందని, సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్లేందుకు చేయూత, నూతనోత్సాహం లభిస్తుందన్నారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి జిల్లాలో వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని.. ఇందులో భాగంగా మరో ముందడుగుగా సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రసిద్ధ సాహితీవేత్తల ప్రసంగాలు, సాహితీ సేవామూర్తులకు సత్కారాలు, కథ, కవిత, కార్టూన్ల పోటీ విజేతలక నగదు బహుమతుల ప్రదానం తదితరాలు ఉంటాయన్నారు. ప్రతిఒక్కరూ భాగస్వాములై ఉత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.సమావేశంలో మల్లెతీగ మాసపత్రిక ఎడిటర్ కలిమిశ్రీ, సీనియర్ జర్నలిస్టు, కాలమిస్టు యేమినేని వెంకటరమణ, సాహితీవేత్త గోళ్ల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## పటమట హై స్కూల్ రోడ్ లో ఆక్రమణల తొలగింపు



ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థ కే. సంజయ్ రత్నకుమార్ అదేశాల మేరకు నగర పరిధిలో గల పటమట లోని హై స్కూల్ రోడ్లో ఉన్న ఆక్రమణలను గురువారం తొలగించారు విజయవాడ నగరపాలక సంస్థ ప్రణాళిక సిబ్బంది.ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్ మాట్లాడుతూ పటమట హై స్కూల్ రోడ్లో 80 అడుగుల రోడ్డు ఉందని, ఇరువైపులా 20 అడుగుల వరకు ఆక్రమణలు ఉన్నాయని, వాటిని అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు తమ సిబ్బందితో తొలగించి 80 అడుగుల రోడ్డు పునరుద్ధరించారని తెలిపారు. దాదాపు పది ఆక్రమణలు, అనధికార పార్కింగ్ తొలగించినట్లు వివరించారు.నగర పరిధిలో అనధికారకంగా నిర్మాణాలు చేసిన, ఆక్రమించిన పట్టణ ప్రణాళిక సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎప్పటికప్పుడు తొలగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సామ్రాజ్యం, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ కమల్, సిబ్బంది పాల్గొన్నారు.

## పిఠాపురం భాష్యం పాఠశాలలో ఘనంగా దీపోత్సవం




ప్రజాభూమి ప్రతినిధి-పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం పట్టణం కార్తీక మాసం ముగింపుని పురస్కరించుకొని భాష్యం పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులచే ఘనంగా దీపోత్సవాన్ని నిర్వహించమని పాఠశాల ప్రిన్సిపల్ పోలిపర్తి వేణు మరియు ప్రైమరీ హెచ్ఎం.అరుణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపం యొక్క ప్రాముఖ్యత మరియు భారతీయ ధర్మం యొక్క విశిష్టతను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని ఈ దీపోత్సవం నిర్వహించినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం భక్తులకు అన్న దానం



ప్రజా భూమి ప్రతినిధి - పోలవరం

పోలవరం మండలంలో స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద పోలవరం మండల డిప్యూటీ తాసిల్దార్ కంభంపాటి శ్రీనివాస్ తన తల్లిదండ్రులు దివంగత కంభంపాటి వీర రాఘవులు, కుసుమ కుమారి జ్ఞాపకార్థం సాయిబాబా భక్తులకు అన్న దానం కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రుల ఆత్మ శాంతించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కంభంపాటి శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు దత్తాత్రేయ సాయిబాబా వారి కరుణా కటాక్ష దివ్య ఆశీస్సులు కలగజేయాలని ఈ సందర్భంగా భక్తులు ఆశీర్వదించారు.

## నాయి బ్రాహ్మణులకు బాజా- భజంత్రీ ఉద్యోగవకాశం

### -రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు

ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించి రాష్ట్రంలో వివిధ దేవాలయాల్లో కాళీగా వున్న నాయి బ్రాహ్మణ వృత్తి ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం ప్రకటన విడుదల చేయడం అభినందనీయమని రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ దేవాలయాల్లో ఆలయ ఉత్సవాలు పండుగల కు సంబంధించి సన్నాయి మేళం, భాజా భజంత్రీలు వంటి పోస్టుల భర్తీకి సంఘ పరంగా తాము అనేక పర్యాయాలు ప్రభుత్వానికి వినతులు పంపడం జరిగిందన్నారు. నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం.. ఉద్యోగాల భర్తీకి నిర్ణయం తీసుకోవడం ఆనంద దాయకమన్నారు.నాయి బ్రాహ్మణులో బాజా బజంత్రీ, సన్నాయి వంటి వృత్తి కళాకారులు ఈ సాంప్రదాయ పోస్టులకు అర్హులన్నారు. వాటితో పాటు ఇతర ధార్మిక సిబ్బంది నియామకానికి అర్హులైననాయి బ్రాహ్మణ నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టులు దేవదాయశాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ 6 దేవాలయాలలో ఉంటాయని, నియామకానికై అర్హులైన అభ్యర్థులు త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉద్యోగాల ఎంపిక విధానం వ్రాత/మౌఖిక పరీక్షలు ఆయా విభాగములలో నిపుణులైన వారిచే పారదర్శకంగా జరుగుతాయన్నారు. సంబంధిత పోస్టుల వివరాలు మరియు వాటికి కావలసిన అర్హతలు, వయో పరిమితి, పరీక్ష రుసుము, తదితర వివరముల కొరకు ఆన్లైన్లో www.apendts.religiousrecruitment.in వెబ్ సైట్ లో ది.21.12.2025 తేదిలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలన్నారు. పోస్ట్ ద్వారా గాని స్వయంగా గాని సమర్పించే దరఖాస్తులు స్వీకరించబడవని దేవదాయ శాఖ కమిషనర్ కె రామచంద్ర మోహన్ స్పష్టం చేశారని తెలిపారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు దళారులను నమ్మొద్దని, అభ్యర్థులు గతంలో వారి పరిధిలోని దేవాలయాల్లో సేవలు అందించి ఉంటే అనుభవ ధ్రువీకరణ పత్రం ఇంటర్వ్యూ సమయంలో చూపించవచ్చని బిజెపి రాజమహేంద్రవరం రూరల్ అసెంబ్లీ కో కన్వీనర్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు సూచించారు.

# 24న కోటలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

- నెల్లూరు వాసన్ కంటి వైద్య శాల ఆధ్వర్యంలో..
- కోట సాయి సంస్థాన్ మందిరం ఆవరణలో..

ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట పట్టణంలోని శ్రీసాయి సంస్థాన్ బాబా మందిరం ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర నవంబర్ 24వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నామని ఎం.వి. రావు. ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు.లీలా.మోహన్ కృష్ణ తెలిపారు. నెల్లూరు పట్టణానికి చెందిన దేశ వ్యాప్తంగా పలు బ్రాంచ్లు నెలకొల్పిన వాసన్ ఐ.కేర్ కంటి వైద్యశాలకు చెందిన నేత్ర వైద్య నిపుణులచే ఈ కంటి వైద్య శిబిరంతెలిపారు. కంటి సమస్యలతో బాధపడేవారు. ఈ శిబిరంలో పాల్గొని వారి కంటి సమస్యలు తెలియజేసి నేత్ర వైద్య నిపుణులచే కంప్యూటర్ పరీక్షలు చేయించుకుని అనంతరం వారి నేతృత్వంలో ఉచితంగా మందులు, కంటి చుక్కల మ%శీ%దు యివ్వనున్నామని తెలిపారు. కంటిలో శుక్లాలు ఉండి కనుచూపు కానరాని వారికి కంటి పరీక్షలు అనంతరం అదే రోజు కంటి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తున్నాము. ఈ శిబిరానికి హాజరయ్యే వారు కంటి సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరు వారి ఆధార్ కార్డు జిరాక్స్ తో హాజరవుతూ తల స్నానం చేసి విధిగా హాజరు కావాలని లీలామోహన్ కృష్ణ కోరారు. కంటి పరీక్షలు అనంతరం నవంబర్ 24వ తేదీ సోమవారం మధ్యాహ్నం కంటి శుక్లాలు ఆపరేషన్




అవసరమైన వారిని అందరినీ ప్రత్యేక వాహనంలో నెల్లూరుకు తీసుకువెళ్లి వారికి కంటి ఆపరేషన్లు చేసిన అనంతరం తిరిగి కోట పట్టణంకు చేర్పించి వారికి నెలకు సరిపడా ఉచితంగా మందులు కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ లీలా మోహన్ కృష్ణ తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కంటి ఆపరేషన్లకు వర్షాకాలం, శీతాకాలం లాంటి ఇబ్బందులు ఎలాంటి లేవని పరిపూర్ణమైన లెన్స్ ఉపయోగించి ప్రతి ఒక్కరికి మేలైన కంటి ఆపరేషన్లు నిర్వహించి వారికి మెరుగైన వసతులు కల్పిస్తామని లీలా మోహన్ కృష్ణ తెలిపారు. ఈ అవకాశాన్ని గూడూరు డివిజన్ తో పాటు..కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు, మండలాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు సెల్ నెం9440096224 సంప్రదించాలాన్నారు...